బ్రహ్మశ్రీ చక్రవధానుల మాణిక్యశర్మగారిచే
రచియింపఁబడిన నాటకములు.

సంపూర్ణ భారతము.

(పార్సీమట్టులతో ముద్రింపబడిన నాటకము.)

పాండవధార్తరాష్ట్రుల ధనుర్విద్యాభ్యాసము, లాక్షా
హనము-బక, హిడింబాసురవధ-ద్రౌపదీ స్వయంవరము-సుభ
రిణయము, పాంచాలీపరాభవము, కృష్ణరాయబారము, పద
హము, మొదలగు నన్నివిషయములును సంగ్రహముగ జేర్చ
యఁబడినది. వెల రు 1—4—0

లవకుశ నాటకము.

భవభూతి యుత్తరరామచరిత్రము—ఉత్తరరామాయ
సీతావనవాసము- మొదలగు గ్రంథరాజములలోని కథాసారా
తో వ్రాయఁబడినది. శ్రీరాముఁడు కొలువుండఁగా వాల్మీకి క
లచే రామాయణగానము చేయించుట. చనువిరావలెను. కౌసల
మాలు జానకిం దలంచికొని దుఃఖించుట. పెక్కుమార్పులు చే
త్తగా వ్రాయఁబడినది. వెల రు 0—12

సంగీత శ్రీకృష్ణలీల.

శ్రీకృష్ణజననము-కంసవధ-ఉలూఖలబంధనము-కాళింగమర్ద
పూతనాసంహారము-శకటాసురభంజనము--హాయమణిగ్రీవుల
మోచనము-గోపికావస్త్రాపహరణము- విశ్వరూపసందర్శనము-
నోద్ధరణము-ధేనుకాసురవధ-మొదలగు పెక్కువిషయములతో
యఁబడిన చక్కని నాటకము. వెల 1—0

సంగీత కనకతార.

గ్లేజు కాగితములపై ముద్రింపఁబడినది. వెల రు 1—0

ప్రొప్రయిటరు, గోదావరీ బుక్కుడిపో, రాజమండ్రి.

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము

౧

ఇది

వామన్మూర్తి బుచ్చిరాజుగారిచేత

రచియింపబడి

కే. యల్. యన్ సోమయాజులుగారిచే

ప్రచురింపబడినది.

రెండవ కూర్పు 2000 ప్రతులు.

రాజమహేంద్రవరము

నిడమర్తి వెంకటకృష్ణమూర్తి అండ్ బ్రదరువారిచే

శ్రీకృష్ణా ముద్రాక్షరశాలలో

ముద్రింపబడినది.

1923.

రిజిష్టర్డు కాపీరైటు] [అంచెకూలి గాక 1 రూపాయి.

464

467

ఈనాటకమున వచ్చు పాత్రముల పేర్లు.

పురుషులు.

జయంతుఁడు—పాంచాలనాథుఁడు; కథానాయకుఁడు.

సుబుద్ధి—పాంచాలనాథుని మంత్రి.

విక్రమసింహుఁడు—సింధుప్రభుఁడు.

ధనపాలుఁడు—శ్రీనగరపుర వైశ్యుఁడు.

894.8137 BUC

ఇద్దరు కొమరులు—కాశ్మీర రాట్పుత్రులు.

సుధర్ముఁడు—నేపాళ భూపాలుని ప్రెగ్గడ

సుబ్బావధాని } పాంచాలపుర
వెంకావధాని } బాడబులు

జోగి—జయంతజగన్మోహినీల పాణిగ్రహణ సంధానకర్త

బల్లిగాఁడు—జగన్మోహినిని చిక్కులబెట్టిన చోరుఁడు

స్వామిగాఁడు—ధనపాలుని సేవకుఁడు.

స్త్రీలు.

జగన్మోహిని—సింధురాజు కొమరిత; కథానాయకి.

చిత్రరేఖ } పాంచాలపుర యువతులు.
మంజువాణి } జగన్మోహిని చెలికత్తియలు.

గుణవతి—నేపాళపాలకుని పుత్రి.

ఇంకను సందర్భానుసారముగ నిద్దరు ముగ్గురు
సేవకులు వత్తురు. అయిన నీనాటకమాడ పన్నిద్దరు చాలు

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

నాందీ—ప్రస్తావన.

శ్రీ సౌందర్యముగాంచి విన్నసురులా ♦ సింపజ్జగన్మోహన
స్త్రీ సద్వేషముదాల్చి వారివనటం ♦ జిక్కించి శిక్షించివే
గాసింజెందెడి నేమనోహరునియి ♦ క్కట్లం దోలంగించి బల్
వాసింగాంచిన నేపరిన్నినుసదా ♦ భావంబులో నెన్నెదన్.

[నాంద్యనంతరమున సూత్రధారుఁడంజలి ఘటించి]

ఉ॥ చిన్నతనంబునందుఁదమ ♦ చిన్నికుమారులొనర్చుదోషముల్
మన్ననజేసివారిఁగను ♦ మంచితనంబునఁ బ్రోచునట్టియో
సన్నుతులార! నేఁడు మము ♦ సైతమునట్టులె ప్రోవుఁడంచు నే
విన్నసమాచరించితివి ♦ వేకులుమీరలు తెల్పనేటికిన్॥

కాలహరణమునకు సభాసదు లోర్వఁజాలనటు లుండిరి. జాలమేల? కార్యానువర్తనమునకు విదుషియగు నాప్రేయసి నిటు రప్పించెద. నృత్యగాన కళానిధీ! నటీ! నీవొక్కసారిటు లేతెంతువా?

నటి:—[లోపల] ప్రియా! ఇదె వచ్చుచుంటి [ప్రవేశించి] ఆర్యపుత్రా! (అని చెక్కిటఁ జెయిచేర్చి నివ్వెరపాటునఁ గొంతసేపాగి) ఇది యేమి?

సూత్ర:—ఏమట్లనెదవు?

కమాసురాగము—రూపకతాళము.

నటి:—చాలుచాలు నాథ నన్ను♦సభకుఁ బిలువన

సూత్ర:—అహూ! ఇది యానిదీర్ఘాలోచన ?

చాలుచాలు మనమునన్♦సందియమొందగ వ

నటి:—బళి! బళి!

మేలమాడుటకు నన్బిలచి♦మిన్నకుండు మనెదవే

సూత్ర:—మేలమాడుటకునుగాదు♦మెలత నిన్నిటకుఁ

నటి:—ఏల నన్నిటకుఁ బిలచితివిప్డైన

సూత్ర:—తాళుతాళు దెల్పెదనో చాన

నటి:—జాలమేల తెల్పుఁడు వేగమె

సూత్ర—బాలబేల తెల్పెద నిదిగో

(అని మందస్మితమున నూరకుండు

నటి:—(భర్త మొగముఁ బరికించి) బాగుబాగు :

వా నా కెఱిఁగింపక

మేలుమేలు తెలసెఁదొలుత నెనాళ♦మేలమాడుటకుఁ

(అని ముఖవికాసము తఱుగఁ బో భోవును.)

సూత్ర:—చెలీ! త్వరపడకుము. (అని దండనొడిసి

నటి:—ఊఁ చాలును మీసరసము నన్ను విడువుఁ

(అని దండను విదల్చుకొనఁబో

సూత్ర:—ప్రియసఖి! ఇంత తొందరపాటేల ?

మేలినాటకము నాడఁదలఁచి♦మెలత నిన్నిటకుఁ

నటి:—(చిరునగవున) ఈవాక్యము తొలుత నే వచిఁ

సూత్ర:—ప్రమదామణీ! మీయాండువారి యోగ్య

చూతమని యత్నొనరించితి.

నటి:—అవునవును ప్రత్యక్షప్రమాణమై కనంబడు మీపురుషులతాళిని యెదుటవా స్త్రీజాతికిమ నెఱుంగనెంచితిరి కాఁబోలు?

సూత్ర:—నటీ! నీవింతకు నెఱజాణవు గదా? నీవచించిన తెఱంగున నీసభ్యులోర్ద్పవహింపమియే నీసహాయమపేక్షించితి.

నటి:—ఓర్పుగల్గిగ మగవారికి మా మగనాలి తోడేల?

సూత్ర—మాటలకేమిలే కర్తవ్యమాలోచింపుము.

నటి:—కర్తవ్యమేమి?

సూత్ర:—అప్పుడే మఱచితివా? కాదు కాదు. నాచే మఱల చెప్పింపఁదలఁచితివి కాఁబోలు. అయినఁ దప్పేమి మఱల తెల్పెద వీనులొగ్గి వినుము. నేఁడీరి మనంబు లానందాంబుధి నోలలాడ లలిత మృదుమధురవచోదాయకంబగు నాటకమేదేనిఁ బ్రదర్శింపవలయు. అట్టి సంతోషాకరంబగు నవీన నాటకము స్ఫురణకుఁ దెచ్చుటయే కర్తవ్యము.

నటి:—నాథా! నీపలుకు లాశ్చర్యజనకములగుచు నుండె.

జంఝూటిరాగము—రూపకతాళము.

వేరె నాటకములకై యహా ♦ వెదకు చుంటివా
అరయుము నీకేగోచరి ♦ నహాను ప్రియసఖా 1
పచ్చపట్టునణఁగఁ ద్రొక్కు ♦ పచ్చికయనెడి
పచ్చచీర గట్టికినుల ♦ పంపుపుగాఁగన్ 2
భ్రమరాళియనెడి నిలకురుల ♦ భారముతోడన్
గమలంబులనెడి కన్నులతోఁ ♦ గనకనాసతోన్ 3
శుకపికశారిక రవముల ♦ సొంపుపల్కులతో

వికసితసుమతావి మేను ♦ బ్రిదులు తావితో 4
పలువన్నెలతోఁ జిన్నెలతో ♦ బాలప్రాయముతోఁ
బొలుపారు జయంతురామఁ ♦ బోలుసొంపుతో 5
జగానను్న జారచోరులఁ ♦ జాలవేచుచుఁ
జగన్మోహిని నా భువి విలసిల ♦ సమ్ముదమ్మునన్ 6

సూత్ర:—వహ్వా! తరుణీ! బాగుగ జ్ఞప్తితెచ్చితివి. నీకుశాగ్రబుద్ధి నెంతయు మెచ్చవచ్చుఁగదా?

నటి:—ఆర్యా! నేనేమి తలఁపునకుఁ దెచ్చితి.

సూత్ర:—జగానను్న జారచోరులఁ♦జాలవేచుచున్
జగన్మోహిని నా భువి విలసిల♦సమ్ముదమ్మునన్

అని నుడివితివే దానినే మనమీరేయి ప్రదర్శింతము.

నటి:—ఏమీ? జగన్మోహినీ నాటకము నాఁబడు నొకటి రచియింపఁబడెనా? నాథా! ఆకవి నామధేయ మేమి?

సూత్ర:—కాంతామణీ! ఈకవియొక్క యోటితేటిన పండితుఁడు కాఁడిదియే ప్రథమప్రయత్నము. అయినఁ దెల్పెదనాలింపుము.

సీ॥ గంగాధరుని కటా ♦ క్షములుపై బ్రసరింప
గిరిపుత్రిదయయును ♦ బరఁగు కతన
రెచ్చుఖలుల పాలి ♦ రిపుఁడు హరికృపనాం
గ్లకుసిరియొసఁగెడి ♦ లక్ష్మికరుణ
బ్రహ్మప్రసాదము ♦ ప్రాప్తిచేమరియు బ్ర
హ్మసతిజనని బర ♦ మ సుచరిత్రి
యాదిమాంబకును శౌ ♦ ర్య యుతుఁడౌనాగనా
ఖ్యునకునుద్భవ ♦ మొందినట్టి

ఆ॥ వె॥ కూర్మిబిడ్డ జనకు ♦ గోత్రోద్భవుఁడు మఱి
తుచ్ఛులయెడనుదన ♦ యిచ్ఛనింత
కొదువలేకయుంచి ♦ గుణులనొనర్చువాఁ
డు గురులఁగనిమ్రొక్కె ♦ డి గుణగణుఁడు
కుతుకమానసమున ♦ సతతమాశ్రితులఁగా
పాడు గంగిరెడ్డి ♦ వంశవిధుఁడు

నటి:—మనోహరా! గంగిరెడ్డి బ్రహ్మయాఖ్యుఁడా?

సూత్ర:—అవు నాతఁడే యాతని నెఱుంగనివారెవ్వరు
మహీంద్రనువృతొఱఁగిన ♦ మానధనుండుకీ
ర్తివరుఁడనఘుఁడు

నటి:—కట్టా! అది యెప్పుడు.

సూత్ర:—హూణశకము 1909 వ సంవత్సరము మేయి నెల ఒకటవతేదికి సమమైన సౌమ్యసంవత్సర వైశాఖ శుద్ధ ఏకాదశీ స్థిర వారమున

మర ♦ ల వసుధ జల
బుద్బుదజననములు ♦ పొందకుంటకునుల
చ్చిమగనికి ఘనునకుఁ ♦ జిన్నయునకు
రామునకుఁ గృతినిడి ♦ సామర్థి బుచ్చిరా
జు రచియించె రమణి ♦ సురుచిరముగ

నటి:—ఏమి? ఆతని దౌహిత్రుఁడా యీకృతికర్త?

సూత్ర:—ఔను.

ఉ॥ తాతను నెమ్మనంబున సతంబునుదాస్మరియించుచుంటకుఁ
నీతిఁగొలంగి సజ్జనుల ...

వ్రాఁతలనేర్పినట్టి *వ॥సు॥ రాయని శిష్యుఁడు బుచ్చిరాజె యీ
నీతులుగల్గు పొత్తమవి ♦ నీతులు నీతులు నేర్వ వ్రాసెఁజూ॥

నటి:——పాపము పుట్టిననాఁటనుండి పోషించి పెద్దఁజేసి విద్యా సుబుద్ధులు కఱపిన మాతామహులకిట్లైనఁ గృతజ్ఞత నెరవేర్ప నెంచెఁగాఁబోలు నీబుమతఁడు.

సూత్ర:——అట్లనే చూఁడు మంత్రిశేఖరుఁడగు సుబుద్ధియుఁ దనను సంరక్షించి గద్దెపై నిడినందునకు జయంతమహారాజెట్టి గౌరవము గనంబరచుచు నున్నవాఁడో వినను,

తే॥ గీ॥ ఎన్నియున్నను మోదము ♦ నున్నతరము
కందుమారుఁ బోలునవవ ♦ యసున్నకంటె
నెన్నఁదరమె యేరికైన ♦

అది యెటు చేకురునందువేమో యేదియూనుటను నెఱుంగక చింతిలిన నాకు నాటకము నొకటిఁ దెలిపి నీవామోద మొదఁగూర్పవా? అట్లనే
నిన్నుఁ బోలి
వలచివలపించు చెలి యుండ ♦ వలయుఁగాక

నటి:——అట్టి చెలి లేమ కావున నీరాజున కెల్లప్పుడుఁ జింతయే కాఁబోలు?

సూత్ర:——అయ్యో మఱచితి విచారమేల? నేఁడు పేరోలగంబున రత్నసువర్ణఖచిత సింహాసనంబున జనానందంబుగఁ గొలువుతీరి యుండును. ప్రసంగవశమున నటుఁ బోవనున్నకాలము మఱచితి. నీవిఁక లోనికరుగుము నేనేగెద.

నటి:——చిత్తము. (ఇరువురు చెఱియొకవైపున కరుఁగుదురు)

ఇది ప్రస్తావన.

---

* వ॥ సు [రాజమహేంద్రవరపుర రాజకీయ కళాశాలాంధ్రో పాధ్యాయుఁడును వేణీసంహారాది గ్రంథకర్తయు నగు వడ్డాది సుబ్బా

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

ప్రథమాంకము.

ప్రథమరంగము.

[పాంచాలముస జయంతుని యాస్థానము.]

(ప్రవేశము—జయంతుఁడు; సుబుద్ధి;)

జయం:——మంత్రివరా!

సీ॥ తల్లిదండ్రులు పసి ♦ తనమునందుసఁజోవఁ
బితమాతకొఱలేక ♦ పెంచినావు
ప్రభుచింత లేకుండఁ ♦ బ్రజలనెల్లర నీవు
సిలుగులు బాపి ర ♦ క్షించినావు
రాజ్యంబునకుఁ గీడు ♦ రాకుండుటకుఁ గాను
శత్రువర్గమునెల్ల ♦ జఱచినావు
ప్రజలెల్ల సౌఖ్యంబుఁ ♦ బడయఁగా బాటలు
వనములు పెక్కులే ♦ ర్పరచినావు

తే॥ గీ॥ కరుణవిద్యానుబుద్ధులు ♦ కఱపినావు
పట్టణములెల్ల కనుబాగు ♦ పఱచినావు

నలువ చిలువలకైనను ♦ దలఁప నీవ
రగుణములఁ బొగడను లేద ♦ రసిన లావు॥

సుబు:—రాజకుమారా! నీవింతగాఁ బల్కుటకు నాయందెక్కుడేమియులేదు. మీవల్ల జీవించుటచే నేఁజేయవలసిన కృత్యముఁ జేసితి.

జయం:—సచివాగ్రణీ! అట్లనకుము.

ఆ॥ వె॥ న్యాయవంతులైన ♦ నన్యాయమొనరింత్రు
ధనము దక్కునంచుఁ ♦ దలఁతురేని

ఇంతయే గాక,

ధనము గలిగినవెనుక ♦ దక్షుఁడు లేకున్న
నింక నీధరిత్రి నేమిచెప్ప

ఇయ్యది యబద్ధమా! మనము మన కన్నులార నెందఱఁజూచుచు నుండలేదు.

సుబు:—సత్యమే. అయినను న్యాయాన్యాయంబుల విచారింపవలదా? ఒరులకుఁ గీడొనరించిన దైవము తమ్ముదండించు నను భీతియైన వలదా? కఠినహృదయులై ధనాపేక్షచే నితరులఁ బాధచేయఁదలంతులేని వారికి యమబాధలు దక్క మోక్షంబు సుంతైనఁ గలదా?

జయం:—పాపంబునకు వెఱచు సత్యవంతులకుఁగాని దురాశాపాత్రులగు దుష్టుల కట్టి వివేకంబుండునా? ఇట్టి యన్యాయముల నేర్పరుపఁ గష్టమేగదా? మఱియు,

“రాజ్యాంతే నరకంధ్రువమ్మ” ని పెద్దలు శాసించిరి.

తే॥ గీ॥ రాజ్యసుఖముల మునుకొని ♦ రంజిలి తుద
నరకవహ్నిని బడుటక ♦ న్న వినుమంత్రి
మున సుఖమె మేలని తలఁతు ♦ మనమునందు
కానఁదోలుతఁ గష్టంబులే ♦ కలుగనిమ్ము॥

సుబు—(చెవులు మూసికొని) హరిహరీ! రాకుమారా! ఏల యిట్టియమంగళవాక్యము లాడుచు నుంటివి? నీవలె నందఱుఁ గాన నంబున నుండఁగోరినఁ బ్రజలఁ బాలించు ప్రభువు లెవ్వరు. దైవ మెవ్వరి కెట్లు విధించిన నట్లొనర్పక యితరమొనర్ప నరులతరమా? అదియునుంగాక,

తే॥ గీ॥ బాలుఁడవుగాన నెఱుఁగక ♦ పల్కుచుంటి
వెందరెందరు రాజ్యంబు ♦ లేలలేదు
వారలేల్లైన నిట్టివి ♦ వారమునకుఁ
బాతులైరేమొ తెల్పు భూ ♦ పాలతనయ॥

జయం—సుబుద్ధీ! నేనేమంటిని? అన్యాయ మొనర్చుచు రాజ్యమున సుఖపడుటకన్న నడవుల జడదారినై యిడుములు పడుటయే కడు శ్రేయస్కరమని నుడివితి దాని కింత వగపేల నీకు?

సేన—[ప్రవేశించి] మహాప్రభూ! తమ కడకు రా నొకభిక్షుకుఁడు ద్వారమున వేచియున్నాఁడు. దేవర సెలవైనఁ బ్రవేశపెట్టెద.

జయం—(మంత్రితో) అమాత్యవరా! అతఁడేనిమిత్తమై యిటు వచ్చియుండెనో? కానిమ్ము తెలిసికొందము. తినఁబోవుచు రుచు లడుగనేల? (సేవకునితో) సేవకా! వానిని నిరాటంకముగ లోనఁ బ్రవేశపెట్టుము.

జయం—మంత్రిపుంగవా! వానికెట్టి యిక్కట్టులు ప్రాప్తించెనో లేనిచో నాకిఁ డిచ్చోటకు రాఁబనియేమి? కావుననే

తే॥ గీ॥ ప్రజలఁ బ్రజలనుబోలెఁ గా ♦ వంగవలయు
వారివారి యిక్కట్టులెల్లఁ ♦ బాపవలయు
నట్లుగాక స్వలాభమే ♦ యరయుచుండిన
రాజునకు బిరుదమేలను ♦ రాజ్యమేల॥

[ప్రవేశము:—భిక్షుకుఁడు పాడుచు]

హిందూస్థానీ సురటరాగము—రూపకతాళము.

ఆహా! నేఁడరసితిని-జోహార్-జోహార్-జోహార్
మహా-రాజా-జోహార్

కన్నులకు నానందము ♦ ఘటిల్లెనుగా
మన్ను-జేఁడ-మన్నింపుమా
కాంచితి మిమ్ము నా-కలవుదీరఁగను-గళకాసనమునను
కాంచ-నాంగా-పంచ-శరరూప

మేదినీవరా! నాది యొక్క చిన్నమనవి గలదు శ్రద్ధతో నాలింప
ద. మీజననమాదిగఁ గొన్ని నాళ్ళవరకు మీదాస దాసీజనప
మిమ్ము నే పీడయుఁ బొందకుండునట్లుగాను గొన్ని నాణెములు
వైచి దిగఁదుడిచి సౌధమున కావలఁ బాఱవైచుచు వచ్చిరి.
కని నేనా కాసుల గ్రహించుచు వచ్చుచు నుంటి. దాన నాదా
యుక్కింత నన్నుఁ బోసె. అందునకుఁగా నో ధరాధిపా! నా
చాలినంతపర్యంత మొకసంగతి మీకెఱింగించి ప్రయత్నించి.
విముక్తుఁడఁ గా నుంటి.

ఉ॥ ఒక్కటి తెల్పవచ్చితిని • నో నరనాథ! ధరిత్రి నింక మీ
కొక్కటి లోటు గల్గె నది • యున్నను లోపము లేదు నేదనన్
జక్కని చుక్క నొక్కతెను • జాయగఁజేకొనుటే సుఁడీ

అట్లు చేయ నాకేమి లాభము! నా విచారము మెండగుటకా యనెద రేమో కాదు కాదు. అనారీరత్నము

సదా

చక్కరమాటలం దెలిపి • శ్రాంతినిదోలెడు సౌఖ్యమిచ్చుచున్

సుబు—(తనలో) బళిరా! ఈతనికి నాయూహయే స్ఫురించెను.

జోగి—ఆపె యెక్కడ లభించునందురా తెల్పెద వినుఁడు.

క॥ కంటిని జలుమాలును నే
నొంటరిగా నొక్కయువిద • నుర్వీనాథా!
తుంటవిలుకానినైనన్
బంటునుగాఁ జేయును బలు • పలుకులికేలా॥

సుబు—వహ్వా! అట్టి కలికియే లభించిన నీకఁ గొఱంత యేమి?

జోగి—

ఉ॥ చూడఁగలేదు నేనెచట • సుందరిఁ బోలెడు ముద్దుగుమ్మలన్
జూడఁగలాఁడనంచు మది • నుంతయు నెంచను రాజశేఖరా!

జయం—

ఆలలితాంగి యెవ్వతెయొ • యాపెను గన్న జనంబులేరొ యెు
వ్వాడలనుండెనో యెఱుఁగఁ • బల్కుమునామమదేది యొల్వరన్॥

కన్నడ రాగము—రూపకతాళము.

జోగి—

దేవా! తెల్పెద వినుఁడ ♦ దేవి చరిత మెల్ల మీరు
జగతి క్షత్రియవంశమున ♦ జననమయ్యె నా ♦ సుగుణ
జగన్మోహిని యందురు ♦ జగముసందలి ♦ జనులెల్లరు

జయం—బళిరే! పేరికిఁ దగియుండును గాఁబోలు?

జోగి—

జననమయిన వెనుక జనని చనిపోయెను నాఁటనుండి
జనకుఁడాపెను ♦ సాఁకుచుండె ♦ మనయూరనె ♦ మనుచుండిరి

జయం—కట్టా! మాత కఱవయ్యెనా? ఐనను నాకొక్క తోఁచుచునుండె వినుము.

చ॥ వనితను జూడకే ధర ♦ వివాహము చేసికొనంగ రాదు చే
కొని యటుపిమ్మటం జెలిని ♦ గుందఁగఁ జేయఁగరాదు మోహ వ
న్య సలిలనేత్రిలందునను ♦ నాటఁగఁ జేయుచు భార్యవీడ; కా
వునఁ జెలిఁ జూచు మార్గము సు♦బోనియొనర్చి పెఁజెప్పు మెట్టులో!

సుబు—రాజపుత్రా! కడుఁ జక్కఁగఁ బల్కితివి!

జోగి—ఏలికా! నాకొక్క యుపాయమాత్రము తోఁచుచున్నది. కాని, దానిఁ జెప్పుటకు నాకే సిగ్గు వొడముచున్నది. ఐనను దేవరకార్యమే కావునఁ జెప్పెదను. అది యుక్తమైనచో నొనర్పుఁడు లేనిచో నన్ను క్షమింపుఁడు.

జయం—అట్లే. దానిఁ దప్పేమి వినిపింపుము.

జోగి—ధరావల్లభా! ఈరేయి నావెంటను మీరుకూడ నా వలెనే భిక్షుకునివేషము ధరించి వత్తురేని యాపె మీకొంటరిపాటున గంటఁబడును.

జయం—సరే! నీవీ సాయంకాల మిచ్చోటికి రమ్ము. నేఁ బ్రచ్ఛన్నవేషమున నీవెంట వత్తును.

జోగి—చిత్తము. (నిష్క్రమించుచున్నాఁడు.]

జయం—మంత్రిసత్తమా! ఇఁక మనము కొలువుచాలింతము.

(నిష్క్రమింతురు. తెరవ్రాలును.)

ప్రథమాంకము:—ద్వితీయరంగము.

స్థలము—ఉద్యానవనము.

[చిత్రరేఖ పాడుచు జగన్మోహినితోఁ బ్రవేశించును.]

రాగము జంజూటి—తాళము రూపకము.

చిత్ర—

ఎంతో♦వింత♦కాంత♦యీవ♦సంత♦కాలము
అంతమగును♦జంతలీ వన♦మంతయుఁ గనినఁ 1
చాలఁ♦గా వ♦సంతు♦పెండ్లి♦లీలఁ♦జోలి వృ
క్షాల♦వ్రేలు♦సీ ల♦తల్ తోరఁ♦ణాలువోలె హా! 2
బాల♦మేలి♦పూలు♦చాల♦రాలి♦యుండెఁగా
తలఁ♦బ్రాలు వోయు♦వేళరాల్ ము♦త్యాలుః♦వోలె హా! 3.

జగ—చెలీ! నీచెప్పిన చొప్పుననే యీవనము కడు మనోహరముగ నుండె. [అని నడచుచు] ఆహా! ఇటు చూచితివా? ఈ లతామతల్లిక

ఉ॥ బాగుగఁ బెంచి పాలకుఁడు ♦ ప్రాయము రాఁగనె యందమైన పు

న్నాగముతోడఁ జేర్పఁ దను ♦ నాతిరో! కాలకృతంబునన్వ
బాగులునోగులుం గలుగఁ ♦ బొల్పును నెంచదు వీడ

చిత్ర— మాలతీ

బాగుఁ గొమ్మలెల్ల నినుఁ ♦ బట్టి చరించిన వాంఛ ర్తినల్

జగ—(ఒక సరోవరముపైఁ జూపు నిగిడించి) నెచ్చెలీ! ఇ
రమ్మిటు ఇటు (అని యామె భుజముపై దన వామహస్తంబిడి
చేతివ్రేలితోఁ జూపుచు] ఆకొలఁకున నొక మలింజంతువు

చ॥ పలుతెగవన్నియల్గలుగు ♦ పద్మములోఁగలతేనెఁ గ్రోలఁగాఁ
దలఁచుచు నప్పలన్మనిఁగి♦తెల్లడమందెడిఁ జూడుమో చెలీ!

చిత్ర— తెలియకసాధ్య సాధ్యములు♦తీపగుదానిని గోరు దుష్ట జీ
వులు పడు పాట్లివే సుమి ప్ర♦ఫుల్లనవాబ్జముఖీ! సఖీ! ధర

జగ—(మెల్లఁగ వేఱొక యెడకుఁబోయి) శృంగారవనోమ
ధీమణీ! బామామణీ! ఝంఝుమ్మని మారుటంకార ఝంకారమున

ఉ॥ కాంచితె యెల్ల తావులను♦గల్గు పదార్థము తస్కరించుచున్
గాంచనగౌరవంబు సరి♦గాంచఁగఁ జాలని యీమలిమ్లుచున్

చిత్ర—మించును

మించును మించుమేనుగల♦మెల్తుక మెప్పులఁ బొందునట్టి యీ
కాంచనగౌరవంబుసరి ♦ గాంచఁగ నెంచిన చేటు మూడెనున్

జగ—(మఱియొక చోటునకుఁ దీసికొని యేగి పైనఁ జూ
చు) ఆహాహా! ఆపలుగాకు లెట్లు కక్షవహించి పోరెడినో యం
సితివా?

హిందూస్థానిబేహాగ్ రాగము—ఆదితాళము.

ఓ మీననేత్ర యుక♦మీనునకై తమ♦మేనులు తొఱగను
బూని యుండె ర♦క్తాననములఁ గను♦మానని పోరటుకన్

చిత్ర—బళి! బళి! కనుఁగొంటిని.

జగ—తుదకేమైనదో యెఱుంగుదువా యీ విసారము?

తెలిపెదఁ జెలి కొలఁకునఁగలవే॥యలలను జలములు చలింపవే

చిత్ర—అవునవునసితి నతివా॥యదిగో నదిగో నచ్చో మగువా

జగ—ఆ వనముఁ జొచ్చెఁజూ॥వాలుఁగంటి యీ॥పలుఁగాకుల పెను

బాకి తోలఁగి వే॥బాములు పడిపడి॥ప్రాణములు వడంకఁగ

చిత్ర—ఔను విసారముగుపడమి నిప్పుడు చూడు మాపలుగాకులు దీనాననములఁ బోరాటము మాని యీదారిని బోయెడిని.

జగ—తీవఁబోణీ! ఈవింత నరయుము. ఈలత తన చెంత నున్న యీలతామతల్లికను తనవంటి తీఁగ యని తెలియక యెల్లు పెనఁగొనుచున్నదో!

చిత్ర—లతాంగీ! ఐన దానికేమి వెఱ్ఱి యబ్బె. దానితోఁ దాను నా పున్నాగము నలముకొని శోభిల్లుచుండెను.

జగ—ఆఁగుమాఁగుము; ఆకడ నేదియో కంఠస్వరము విన నయ్యెడిని.

చిత్ర—(చెవి యొగ్గి విని) జగన్మోహినీ! అది మన మంజువాణి కంఠము గాదా?

[మంజువాణి పాడుచుఁ బ్రవేశించుచున్నది.]

ఆహా! వనంబు మేల్॥లతలతో మెండుగా॥సొగసుగనుండెఁగా

పొలతుల రండు గా॥ఢా-నంద-మొంద-నింపు-నని పిలచెడి

ధ్వని-బనుపుచు

కీరశారికలతోడఁ॥బూవుతావులతోడఁ॥తేనెసోనల తోడఁ

వాలగీతములతోడఁ-సొంపు-పెంపు-నింపు చుండె

చిత్ర—[మంజువాణి కెదురేగి] చెలీ! ఏమింతయాలస్యమ

మంజు—ఇప్పటికి తీరుబడి యైనదే.

చిత్ర—అటులా! దాని కేమిగాని మంజువాణీ! నేఁడేమియొ కాని మన సఖి జగన్మోహిని మునుపటివలెఁగాక చింతచేయుచున్నట్లు మె ముఖము సూచించుచున్నది.

మంజు—ఏమికారణమై యుండునో రమ్ము. మనము త్వరల దానిఁగనుగొందము. (అని నడిచి వచ్చుచునుందురు.)

జగ—(తనలో) ఆహా! ఆమారసుందరవిగ్రహుఁడు నా లభించునా? నాయట్టి యభాగ్యురాలిని గోరునా? ఇట్టి కలలోఁగన పురుషునకై యేను బరితపించుట యుచితమా? అట్టివాఁడీ భు నిక్కంబుగా నుండునా? ఒకవేళ నుండినను ఆతండే కులజుండై యుండునో? మనోహరమగు మేడికాయంగనియుఁ దావిలేని పూవు గనియు భ్రమించుట వెఱ్ఱితనముగాదా? రూపంబునుంబోలి గుణంబ లుండునా? ఇది తెలియకయె నే నెట్లు వరింతును?

చిత్రి—మంజు—(జగన్మోహినిని సమీపింతురు)

జగ—నెచ్చెలులారా! మన మీఛాయాద్రుమము కడ నిం విశ్రమింతమా?

చిత్రి—మంజు—ఆ అట్లే యొనర్తము.

(అని ముప్పురు కూర్చుందురు)

చిత్రి—[కొంతయాగి] ప్రియసఖీ! నామనంబు నొక సం యము బాధింపుచున్నది. అయ్యది నిన్నడిగి తీర్చుకొన వచ్చునా

జగ—ఏమిది?

చిత్ర—నేఁడేమియో కాని నీముఖంబున వెల్లందనంబు తో

చుచున్నది. వనవిహారంబొకింత యొనర్చినను నీమనంబున నలజడి యుపశమిల్లినట్లు తోఁచదు. కారణ మేమై యుండును?

మంజు—ఔనౌను చిత్రరేఖా? బాగుగా గ్రహించితివి. నాకును నేఁడీపె వదనంబారయ నట్లే కాన్పించెను.

జగ—అంగనలారా! నన్ను హాస్యమాడు తలంపున నిట్లు పల్కుచుంటిరే కాని నాకేమి చింతో?

చిత్ర—చింతయే లేకున్న నీ విట్లుండుటకుఁ గారణమేమి? మఱియును బ్రతిదినము దేదీప్యమానమై వెలుంగు నీ ముఖచంద్రికలు నేఁడు దుఃఖజలముగ్జాలంబుల మాటువడియున్న ట్లేరికి తెల్లముగాదు?

జగ—[ఊరకుండును]

మంజు—కాంతామణీ! ఏకోదరల వలె మెలఁగు నీ యనుఁగు చెలుల యొద్దనా నీ దాఁపరికము? ఇష్టసఖులకొకానొకపట్టున నేదియైన విపత్తు సంభవించిన నయ్యది తోడిచెలులచేఁ దీఱునని యెఱుంగవా? వేరెవ్వరికైన నీగుట్టు బయల్పుత్తుమనియా నీ యుద్దేశము?

జగ—అట్లెన్నటికినిఁ గాదు.

చిత్ర—కానిదో నిఁక నీ దాఁచుట లెందుకు?

జగ—ఇందు దాఁచుట కేమున్నది? మీకును నాకోరిక దీర్చుట దుర్ఘటమే.

చిత్ర—మమ్ముల నడిగి తెలిసికొనకయె మాక సాధ్యమని నీ వెట్లెఱుఁగుదువు? మాచేతనైనంత వట్టు నీకోరిక నీడేర్పఁ బ్రయత్నింతుము. వేగిరము వాక్రువ్వుము.

జగ—నన్నింతగా బలవంత పెట్టుచుంటివి కావునఁ దెల్పెద వినుము

ఉ॥ నిక్కము దాఁపనేల నిఁక ♦ నీరజనేత్రిరో! నిన్నరాత్రి నేఁ
జక్కరవింటినాయకు వ ♦ సంతజయంతులఁ జందమామనుఁ
జక్కదనంబునందుఁ దన ♦ సాటికిఁ దేరఁగనీనివాని నా
చెక్కిలి నొక్కి మారసుఖ ♦ చేష్టలు సల్పినవానిఁ గంటినే.

చిత్ర—కాంతామణీ! ఇంత మాత్రమునకై నీకింత వగపేల? నీవు చూచిన మోహనాకారుని రూపంబు లిఖియింపఁగలవా?

జగ—అయ్యో! తియ్యఁబోణీ! నేనెట్లు వ్రాయఁగలను. ఎన్నడుఁ బరపురుషులఁ గన్నెత్తి చూడని నన్నా నవమోహనుఁడు తమకంబునఁ దరిఁజేర్పుతఱి ముదువునఁ బరవశనై యొడలెఱుఁగక లజ్జాభయంబు లాక్రమింపఁ బూర్తిగఁ గన్నెవిప్పి చూడనైతి.

మంజు—అట్లైనఁ గష్టమే కదా? చెలీ? నిక్కముగ నిన్నా మదనసుందరవిగ్రహుండు మారుపోరున ముంచెననియే యెంచి యుబ్బితివి కాఁబోలు [అని చిఱునగవుఁ గ్రేఁగంట నామెను జూచును]

జగ—కలికీ! నేఁ దొలుతనే మీరిట్లు హేళన చేయుదురని లజ్జించి చెప్పనైతి. అట్టియెడ నన్ను నిర్బంధించి యిట్లాడుచుండిరి [నిట్టూర్పువిడచి] అయ్యో! మిమ్మననేల? నన్నే యనుకొనవలె లేకున్న

ఉ॥ అందని మ్రానిపండ్లకొఱ ♦ కఱ్ఱును జాచెడు వెఱ్ఱివోలె నేఁ
బొందఁగ నెంతుఁగా యతనిఁ ♦ బొల్పుగ నింతటి ముగ్ధలుండ రే
సుందరుఁడంగనాప్రతతి ♦ సూనశరుండయొ నన్నుఁ గోరునే
ముందటిబామునందతని ♦ మోవికి పూజలొనర్పకుండినన్

ఓయువతులారా! వేయి యేల? ఆ నవయువతీభావజ్ఞుఁడే క్షత్రియుఁడై నన్ను వరింపనిచో ఖడ్గరజ్జువిషానలోదకంబులఁ బ్రాణంబులనైన వోనాడుదానఁ గాని యన్యునిఁ గోర [అని విచారించును]

చిత్ర—ఉ॥ చింతిలకమ్మ నీవిటుల ♦ చిత్తవికారము బొందకమ్మ
మంజు—
సీ
వంతను వీడుమమ్మ బల ♦ వంతము ప్రాణము వీడకమ్మ
చిత్ర—
ఆ
యింతటి మాత్రనే సమసె ♦ ద్దే యికజాలును జాలు దైవ మా
కాంతునకై సృజింప నినుఁ ♦ గాక మరొక్కరిఁ బెండ్లియాడునే!
దీనికేమి కాని నే నొక్క యుపాయము దెల్పెద దానిని జేయుదమా?

జగ—అది యేది?

చిత్ర—నేనీ భూలోక రాజశేఖరుల చిత్రపటంబులు చూపెద. నీ యందగాఁడందు నుందునేమో చూడుము.

మంజు—సుదతీ! ఇది మంచి యుక్తియే.

జగ—మేలు మేలట్లే యొనర్చుము [ఒక్కింత సంతోషమును జూపును]

చిత్ర—సరే యిటు చూడుము [చిత్రఫలకంబుల నొక్కొక్కటిఁ జూపుచు]

సీ॥ ఇతఁడు ఘూర్జరప్రభు ♦ వింతిరో యితనినా ♦ యూవు గన్గొంటివి
జగ—[చూచి పెదవి విరచి] ♦ ఇతఁడు కాఁడె
చిత్ర—ఇతఁడు మాళవనాథుఁ ♦ డింతిరో యితనినా ♦ యూవుగన్గొంటివి
జగ—[అనిష్టమును సూచించుచు] ♦ ఇతఁడు కాఁడె
చిత్ర—ఇతఁడు విదర్భ రా ♦ జింతిరో యితనినా ♦ యూవుగన్గొంటివి
జగ—[అసూయతో] ♦ ఇతఁడు కాఁడె
చిత్ర—ఇతఁడు వంగప్రభు ♦ వింతిరో యితనినా ♦ యూవు గన్గొంటివి
జగ—[పెడమొగమున] ♦ ఇతఁడు కాఁడె

చిత్ర—ఇతఁడయోధ్యకునాథుఁ ♦ డింతిరో యితనినా ♦ యూవుగగ్గొంటివి

జగ—[ఆకసముం గనుంగొనుచు] ♦ ఇతఁడు కాఁడే

చిత్ర—ఇతఁడు నేపాళరా ♦ జింతిరో యితనినా ♦ యూవు గగ్గొంటివి

జగ—[నేల జూచుచు] ♦ ఇతఁడు కాఁడే

చిత్ర—ఇతఁడు కాశ్మీరరా ♦ జింతిరో యితనినా ♦ యూవు గన్గొంటివి

జగ—[చేయి నూపుచు] ♦ ఇతఁడు కాఁడే

చిత్ర—[తనలో] ఆహా! వీరెవ్వరు కారని వచియించుచున్నదే యితఁడు మానవరాజో దేవరాజో కదా? ఏన నాయెఱింగిన వీరలఁగూడ చూపెద

చిత్ర—ఆ॥వె॥ ఇతఁడు సింధునాథుఁ డింతిరో యితనినా
యూవు గనుఁగొనినది

జగ—[నిట్టూర్పు విడచి చెక్కిటఁ జేయిజేర్చి] ♦ ఇతఁడు కాఁడే

మంజు—బాగు బాగు వీర లెవ్వరుఁ గాకున్నచో వేఱుగ నీ కొఱ కాతని సృజింపవలెనని తోఁచెడిని

చిత్ర—వారిరుహాక్షీ? వేఱెవ్వరు నాయెఱిఁగినంతవరకు లేరు. ఈకడ వానిం జూడుము

ఇతఁడు మన యధిపతి ♦ యింతిరో యితనినా
యూవు గనుఁగొనినది

జగ—[సంతోషాతిశయమున దేహము గగుర్పొడువ] ♦ ఇతఁడె యితఁడె

(వక్షమునఁ బటము జేర్చుకొని యనేపనిగఁ జూచుచు నానందబాష్పములనించును)

మంజు—అమ్మయ్య యిప్పటికైన మా యలజడి యుపశమించె నంతె చాలును. ఏదీ యొక్కసారి నీ చిత్తచోరుని ననుఁ జూ

డనిమ్మా. ఇదివరకాతని నేను చెప్ప వినుటయే కాని చూచి యెఱుంగను.

జగ—[పటము నిచ్చును]

మంజు—(చూచి) మేలు మేలంగనా? నీపుణ్యావశమున నీతఁడు నీ కంటఁబడియె. ఇతనితో నిఁకఁ గాలంబు గడపుచు మమ్ము నీ క్రేగంటనైనఁ జూడవు కాఁబోలు! ఒడిని బుడుత నిడుకొని పుడమి నంతయు వెదకిన ట్లీతనికొఱ కెన్ని యవస్థలు పడితిమే? ఎంత కాంతివంతుని వరించితివే!

చిత్ర—లేక సామాన్యపురుషుఁ గోరెననుకొంటివా యేమి? చూడుమీ సొగసీ చూపీ యొయ్యారము

మ॥ తెలిజ్యోత్స్నల్లోలుకాడు మోముశశిస ♦ త్కీర్తిం బ్రశంసించుఁగా
చలువల్గ్రమ్మ సుధాప్రవాహంబులఁ గటా ♦ క్షంబుల్ ప్రశంసించుఁగా
చెలువున్ధైర్యముశౌర్యముల్ హృదిప్రశం ♦ సించున్ హాయల్ మీఱరా
జిలు వీనిం గెలువం గలారెవరు రా ♦ జీవాక్షియే నూ సఖి

చెలియా! నీవు జన్మసాఫల్యమును బొందితి విఁక నీకేమి కావలయు!

జగ—అయ్యో నెచ్చెలులారా? మీరు నన్నిట్లూపి చూచుచుంటిరేకాని యీవదనవిజితసోమునిం గలియు నంతటి భాగ్యవంతురాలనా? ఈ పురుషసింహుఁడు నన్ను వరించునా?

చిత్ర—ఇవి యేటి మాటలు

తే॥ గీ॥ అతివ నినుఁ జూడ మానుల ♦ కైన వలపు
జననమగుటలు నిక్కమీ ♦ యినుఁడ డెట్టు

వలపుఁ డీరేడు జగములఁ ♦ బోలతి నీదు
కాలిగోటికి సరిపోరు ♦ గానరారు

జగ—ప్రియసఖి! ఇది నిశ్చయముగ నతిశయోక్తి సుమీ?

చిత్ర—నీవట్లనుకొనెదవుగాని యుందెంతమాత్ర మతిశయోక్తి లేదు. నీవెట్లా సుందరగుణరత్నాకరుని జూచి వలపునఁ బొక్కుచుంటివో యట్లే యాతఁడును నిన్నొక్కసారి కేఁగంట సరసెనేని మారాగ్నిదందహ్యమానమానసుండు గాకుండునా?

మంజు—నెచ్చెలీ! అదియుఁ గాక నీగుణరత్నాకరుఁడు కొలది కాలంబు క్రిందటనే రాజ్యధురంధరుఁడయ్యె. వలపన్న నిదివర కెట్టిదియో యెఱుఁగని నవవయస్కుఁడు.

జగ—మీమాటల మూలమున నీతఁడు సుగుణుఁడనియుఁ దేటతెల్లమాయె. కాని నేనీ మానినీనవమన్మధు వరించినట్లు మాతండ్రి కెట్లు తెలియును. నేనెట్లు వినుపింతును.

చం॥ తనువున భూమిపై వరలు ♦ దర్పకుని న్సుఖహాసనోమునిన్
ధనమున యక్షరాట్టునిఁ బ ♦ తాపమునందున విష్ణుమీాఁభూ
జనములనెల్లఁ బ్రేమఁగను ♦ చారుమనోహరు మేరుధీరునిన్
జనకున కేను గోరుట య ♦ సమ్మతమో మఱిసమ్మతంబొహా.

ఇంత వరకేమి కతంబుననో నాకుద్వాహంబు గావింప కున్నవాఁడు నామూలంబుననే నాయనగారి రాజ్యంబు పోయెననియుఁ గడునిడుమలుబడి యడలుననియుఁ బుడమిజనులు పల్కువిందు. అది యెంత నిశ్చయమో కారణమేమియో యేనెఱుంగ. కాంతామణులారా! నాయందనుగ్రహమున మీారెఱింగిన నాకాయుదంతం బెఱింగింపఁ గోరెద.

మంజు—అది యేమో నిక్కము మేము నెఱుంగము. కాని నీజననకాలలగ్నములు నీకనుగుణములుగ లేవట. అందుననే నీజనన మయిన యనతికాలమున నీజనని పరలోకప్రాప్తిఁజెందెనఁట. ఇంక నేమేమో వినియుంటిమి కాని చెప్పనోరాడకున్నది. రాఁబోవు దానికై వగవనేల? కాఁగలది కాక మానదు కదా?

చిత్ర—చెలీ! ఈపె వచించినట్లు ఆగతానాగతంబులకై చింతిల్లుట వెఱ్ఱితనము. వానికై వగవక ధైర్యమానసురాలవై యనాథలను సాకెడి రమామనోహరు సుందరపాదారవిందములు డెందంబునం బాదుకొల్పి యేయఘంబులు నినుం బొందకుండ నిరతంబు స్మరియింపుచుండుము.

జగ—ఎన్నెన్ని జన్మంబులఁజేసిన కర్మంబో యీపుట్టువున ఫలింపనున్నప్పు డెవ్వరు మాత్ర మేమి యొనరుపఁ గలరు. అయినను.

ఉ॥ మానము గాచుకొంచు పలు ♦ మారు స్మరింపఁగఁగాదె పూర్వమా
జానకియు న్మదాలసయుఁ ♦ జంద్రమతీసతి యాజ్ఞసేనియున్
దానవవైరిసత్కృప స ♦ తంబును బ్రోవఁగఁ బడ్డ వారహో
యేను నదే విధిన్ హరిని ♦ నేమఱ కెప్పుడుఁ గొల్చెదన్ మదిన్

ఈసతీమణులెల్లరు నాకీ కష్టకాననము గడువఁ బక్షివాహనుని పాదపద్మసేవయను దారిన్గటాక్షించుచుండ నీవెఱవేల? సుందరీమణులారా? సాయంసమయమయిన దిఁక మనము మన మందిరముల కరుగుదము రండు.

చిత్ర—మంజు—అట్లనే [ముప్వురు నిష్క్రమింతురు]

తెర వ్రాలును.

ప్రథమాంకము: తృతీయ రంగము.

[ప్రవేశము: భిక్షుకుఁడు ప్రచ్ఛన్నవేషమున జయంతుఁడును]

హిందూస్థానీ ఖేహాగ్ రాగము: రూపక తాళము:

భిక్షు—బళి-యీనా-మనం-బానంద♦వార్ధిలో-మునింగెఁగా ॥బళీ

ఇలా-పతిక-నాతో నీ యింటి ♦ కేను గొని యే తేరఁగా ॥బళీ॥

ఓ,♦విలాసవిమలప్రతీతనుతగాత్రక♦మిళిందవేణినుత్పల

మనోహరవిశాలనేత్రక,♦గలంచి చూడఁ బదునాలుగులో-క♦

ములందు నెందు

నెన లేని మా♦నినీరత్న♦మును వే తిల-కిం-పను బళీ బళీ॥

దేవా? అల్లదె యా గజగామిని నివాసస్థానము (చూపుచున్నాఁడు)

జయం—[తనలో] ఈవచనంబుననే లోఁగల సంతోషము వెల్లివిరిసి పైకి పొంగనారంభించినది. అన్నా? ఇఁక నాకన్నెలమిన్నఁ గనుఁగొన్న నెటులుండునో?

జయం— కల్యాణి రాగము: రూపక తాళము.

తొందరను♦జెందఁబోకు♦డెందమా-యిందు

ఇందుముఖి నా♦కందెనుగా♦పొందననుచును 1

కాంచనాంగిని♦గాంచఁగానె♦కొంచమైనను

జంచలించ వల దట్లైన♦వంచనను బొందెదవు 2

చంచలాక్షి♦సంచరించఁ♦బొంచి చూడుమిదా

ఇంచు విలుకాఁడు♦వంచెడు♦పంచశరముల పాలుగాక 3

(ఇరువురు నడచుచు జగన్మోహినీనివాసస్థానమును సమీపింతురు)

హిందుస్థానీతోడి రాగము: ఆది తాళము.

భిక్షు—ఓరె మొసంగుము మాతా-మాతా-ఓరె ..

ఆయును బ్రాణము ♦ లారగింపను నేఁ- ॥ఓరె॥

కూరిమి మీరఁగ ♦ గూర్రల తోడ నా

హారమొసంగ జో ♦ హారులొసంగెద. ॥ఓరె॥

తల్లి—[అని కేకవైవ జగన్మోహిని చేత నన్నముతోఁ బ్రవేశించి సంచిని బట్టిన భిక్షుకునకిడి పోవుచున్నది.]

జయం—[విస్మయమునఁ దనలో]...

హిందుస్థానీ భైరవిరాగము: త్రిశ్రజాతి ఏకతాళము:

ఏరీరేడు లోకములనారిఁ గేరు♦చారుసుకుమారాంగనల్ ॥ఏ॥

సన్నతొంగి మోము ♦ పున్నమచంద్రుని ♦ వన్నెలు తగ్గించుఁగా-

హాయ్-హాయ్ 1

చేడెకన్నులు ♦ చేరలకు మించి తొగ ♦ లీడు రావని పించుఁగా-

బళిరా 2

కీరవాణి ♦ కెమ్మోవి ♦ కెంపుచక్కెరల ♦ నీరసములఁ జేయుఁగా-

వహ్వా- 3

తొలకరి మెఱుఁగును ♦ గల్గిదేహము చాల ♦ చుల్కన చేయు

చుండె-మేల్-మేల్ 4.

జయం—(ప్రకాశముగా) ఓయీ! నేనీ నారీరత్నంబును బాగుగఁ జూడనైతి. మరలరప్పించుటకేదైన నుపాయ మున్నదా?

భిక్షు—చిత్రము మహారాజా! లేకేమి. ఇదిగో రప్పించెదఁ జూడుఁడు [ప్రకాశముగా] అమ్మా నేఁడు నాతోఁగూడ నొక మహనీయుఁడు వచ్చియుండె. తల్లి

జయం—[లోలోన] మనసమా! తొందరఁ జెందకుము. న్త్రంబులారా! ఆతరుణియనుగ్రహమునకుఁ జాగినంతనె మీకు హీఁ కాదు సుఁడీ. దేహమా! జలదరిల్లక దృఢముగ నుండుము.

జగ—(తిరుగఁ బ్రవేశించి జయంతుని సంచినన్న మిడిచను)

జయం—(తనలో) ఆహా! ధన్యుఁడనైతి. నన్నుఁబోలు ణ్యులెవరు

చం॥ బళి!బళి! పూర్వజన్మమున • భాగ్యము లేమియొనర్చియుండెనో
భుతకు తళుక్కుసన్నెఱయు • తన్విని గాంచఁగనాదునేత్రముల్
ఇంతవర కదృష్టవంతుఁడనే యిఁక సందేహ మేలని
చెలి యిఁక నీదు సొమ్మనుచుఁ • జెప్పవినంగను నాదుశ్రోత్రము
కలికిని బక్కఁజేర్చుటకు • గాత్రముచేసెనో లేదో పుణ్యముల్

(పరికాశముగా) యోగివర్యా నీకుఁ బ్రత్యుపకారమే నేమి యొనర్తు

భిక్షు—దేవా! మీపరిపూర్ణకటాక్షముండిన నంతే చాలున నాకో అంతవాసెనే వీడ్కొనియెద.

జయం—మంచిది యన్నమును వస్త్రములను దీసికొని మ్ము [ఇచ్చును]

శంకరాభరణ రాగము: ఆది తాళము.

భిక్షు—ధన్యుఁడ-ధన్యుఁడ-ధన్యుఁడనో • మాన్యచరిత మన్నిం
మిఁకన్
గన్నుల కామోదము గూర్పన్ • వన్నెమిటారిని జూపుటచేన్
కన్నెల-మిన్నను-గైకొననో • మున్నుతేఁడ! మీకార్యమెగా
ఎన్నఁగ నాకోద వాసెఁగదా • మన్నిలముంబునకే గెదఁగా
దీవరా! సెలవు (అని భిక్షుకుఁడు నిష్క్రమించును)

జయరాం — [కొంత దూరము నడచి]

చ॥ పడఁతుక హస్తపద్మములు ♦ బంగరుపళ్ళెముఁ దాల్చి సూక్ష్మమౌ
నడుమసియాడ మస్తకరి ♦ నాఁగను గజ్జెలు పైడిపావంసక
మ్ములు గలు గల్లు గల్లు మని ♦ మ్రోయఁ గనుల్గనలేని దేహచం
చల చెలియింప నన్ను మఱిఁ ♦ జక్కన వచ్చిన రమ్య నెన్నెదన్

ఔరౌరా! ఆరుచిరాకారము నా యెడంద నెడఁబాయదు కదా?

భళిరా! ఆతొలుకారు మెఱుఁగును బోలి మెఱయు నాసురుచిరాంగి తన యంగసౌష్ఠవలావణ్యాతిశయంబు లొరులకంటఁ బడకుంటనై మేలివస్త్రింపుల మాటు వెట్టి మాఱు మూలల సంచరించుచుండె గదా

కం॥ ఆ రమణీమణి మారుని
యాఱవ సాయక మటంచు ♦ నాత్మఁ దలఁతుఁగా
మారి యటు కాక యుండిన
నా రమణీయత విలాస ♦ మమరునె యెందున్

ఉ॥ ఆ యబలామణి న్గదిసి ♦ యంగజసంగరరంగమందునన్
హా యని మోదముం గనని ♦ యాతని పూరుషజన్మమేలొకో
ప్రాయమదేలొకో యధిక ♦ రాజ్యములేలొకో భాగ్యమేలొకో
శ్రీ యజగంబులేలొకో కు ♦ తూహలమేలొకొ కీర్తియేలొకో.

వేయేల? రేపకడ నాపె జనకు దగ్గఱ నా రాజ్యసర్వస్వంబు లొసంగి యైన నేనా దివ్యసౌదామినీగాత్రిం బరిణయమాడువాఁడ

[పోవుచున్నాఁడు. యవనిక దిగజారును]

ఇది ప్రథమాంకము.

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

ద్వితీయాంకము—ప్రథమరంగము.

స్థలము—పాంచాలమున నొక వీధి.

[ఒక ప్రక్కనుండి సుబ్బావధాని పాడుచుఁ బ్రవేశించును.]

ఆనందభైరవి రాగము. ఏకతాళము.

ఔరా! అవుర! పొగడ-నేరికి తరమగు నీధరపై హోయ్ హోయ్
ఆ గారెల-బూరెల-పొర్లు-హా! హోయ్!-హాయ్!- - - -గారెల 1
బళిర!-యప్పాల రుచి-ఆహా!-యప్పాల శుచి-తలఁపునకే వ
చ్చుఁగా-హోయ్!-హోయ్!-తలఁపునకే వచ్చుఁగా
మఱియు-వడల-నామ-వడల-పెద్ద యట్లు-నొ-బ్బట్లు-ప్రశం-శింప
నింతయైన-వాణీకాంతునకె యలవిగాదు 2

ఔరా! విన్నవారికే నోరూట లూరించు వా యన్నాదులు తిన్నవా
ని సన్నాఁ ఆనుండ నిచ్చునా?

ఉ॥ ఎక్కడి కూరగాయలో మ॰ఱెక్కడి పప్పులు నూరుగాయలో
ఎక్కడి వంటలక్కలో బ॰ళీ! బళి! వారల కైలు చల్లగాఁ
జక్కఁగ శుద్ధిజేసి భువి॰సంతస మందఁగ విస్తరిన్నొలిన్
జక్కని పాయసాన్నమిరు॰చేతుల జుర్రఁగ నుంచి నారహా!

వెంకావధాని—[మఱియొకప్రక్కనుండి ప్రవేశించి] ఏమిరో! మధ్యాహ్నభోజనంబు లింకను మఱపునకు రాకుండెనా యేమి?

సుబ్బా—కాదటరా? మఱి, ఆపప్పు, ఆనెయ్యి, ఆకూరలు ఏవ్ [అని త్రేణిచి] ఆహా! ఏమి వంట! ఏమిరుచి! ఏమిదాతృత్వము!

వెం — మఱి యీసాయంకాల మైదుగంటలకే బంతియే యెన్ని విసెదవు మఱల?

సుబ్బా—అయిదుగంటలకైన నేమిరా? ఆమామిడి, పనస, యరంటి, నారింజ ఫలాదులతో నిండియుండు విస్తరికడఁ జేరుసరికి కడుపువెలితి యెవ్వరికి యుండునా?

వెం—ఆ-అదియుఁ గాక మరల మనము రమ్మన్న వచ్చునవి యా యేమిటి? ఆజయంత జగన్మోహనులు కౌరడవుల నిడుములు పడ సడచు వారలు కారే

సుబ్బా—ఔనురా! అప్పుడే యిదేమి విపరీతమురా? ఇదెక్కడి న్యాయమురా? మనము పుట్టి పెరిఁగి యీ యిలాతలమున నిట్టి యన్యాయము కని విని యెఱుఁగుదుమురా?

వెం—ఏమి?

సుబ్బా—

చం॥ పరుఁడెవఁడైనఁజేయుటకు॥ ♦ బాల్యముఁగాకదికానితండ్రి యీ
సరఃశిని గూఁటుఁ బొమ్మనిన ♦ సంగతి వింటివొ కంటివే కటా!
వెం—ఎఱుఁగక పల్కెదేల యిటు ♦ లేమియుఁ గారణ ముండకుండునే
సరసిజజన్ముఁడిట్టి విధము ♦ చానకు వ్రాసినఁ దప్పునే సఖా

సుబ్బా—[కోపముతో] ఛీ! నీవెన్ని యన్న నను దుష్టాత్ముల కిది బిడ్డ వీరు బంధువు లిది సత్య మిది యసత్యమిది న్యాయ

మిది యన్యాయ మను తలంపుండదుగదా? కీర్తి నపకీర్తి నైనం దలంపక విత్తమునకై యొకరిం దత్తర పెట్టిన నాయనసుయూరక పోవు నని కాంబోలు వీరి యూహ. చూడుము మెన్నెన్ని జన్మము లెత్తినను నరే యాపదంతి యే ద్వితిని మాత్రము కట్టి కుడుపక పోదుసుమీ! పాపము!

తే॥ గీ॥ తల్లి కడుపయ్యె సోదరి ♦ తలంప నున్న
యన్నదమ్ములా యంతను ♦మున్నె పేరు
వెనుక దక్కుడు లేడు నూ ♦ జనకుండొకండె
యట్టి యొకని బాపమునకుం ♦ గట్ట నోడిని॥

వెం—ఇంతకు నీ యుద్దేశ మేమని?

సుబ్బా—ఏమందయా? ఇంతవఱకుం గారాబమునం జూచు చుండెను గాని యిట్టి కృత్య మెఱుంగడు. పోనీ సవతితల్లిచేసెనేమో యనుకొననైనం గాదు. ఇంక నేమని యనుకొననగు. నిశ్చయముగ నీతనిం గొన్నిగ్రహములు ధనమును నెఱనిడి యిల్లు చేయించుచుండె నే కాని వేరుకాదు. ఇతం డిడినవారికెంత సుగుణుండనిపించుకొనియెనో యిప్పుడంత దుర్గుణాలవాలుండనిపించుకొనుచుండె. తనపూర్వార్జిత కీర్తి నశింప నిట్టి యవినీతిము లొనర్చుచుండెను గాని వేఱుకాదు.

వెం—ఔను. నీవు వచించెడిదియు నిజమే? ఐనను దీననుండు రహస్యమే నెఱింగింతు నాలింపుము. ఇవి యన్నియు నీమె పురాకృతకర్మములే గాని వేఱుగావు సుమీ! పిచ్చివాడా? వారుచేసిరి మేము చేసితిమి యను వెఱ్ఱిబ్రమలొందుటయే కాని మంచి చెడ్డల నీమానుసులు చేయ నేర్తురటరా?

సుబ్బా—ఏమి? ఇది నిక్కముగ దైవప్రేరణమే యందు వేమి?

వెం—ముమ్మాటికి యింకను నందుకు సందేహమా?

సుబ్బా—అది నీ వెట్లెఱుఁగుదువు?

వెం—నా కెట్లు తెలియునా తెలిపెద వినుము. నిన్న రేయి నే నాతనితో నొకసంగతిఁ బ్రసంగింప నరుగు తఱి నాతఁ డొంటరిగ నింట నొకచోటఁ గూర్చుండి తనలోఁ దాను దలపోయుచుండె. నే నామఱుఁగునుండి వింటెని.

సుబ్బా—ఏమని?

వెం—పాప మాతఁ డాసుందరి పుట్టిన వెనుకఁ గాలజ్ఞులఁ బిలిపించి యామె యాయురారోగ్యములు నడుగ వారలు

చం॥ జనవర! యేమి చెప్పుదుము♦చందనగంధి మనోహరాంగి వె
న్ను నెడమకన్ను నద్దముల♦నూతనపుష్పగుళుచ్ఛసంతతిన్
ఘనమును కీరశారికలఁ♦గాంచనము న్నిరసించునట్టి యీ
గుణమణి దుష్టలగ్నమునఁ♦గుంభినిఁ దా జనియించి యుండెఁగా॥

ఉ॥ దానను జేసి యీమె వసు♦ధావరచంద్రమ! కొన్ని యేఁడులే
స్థానమునందు నున్ననట♦సౌఖ్యము గల్గను మాతపోవు న
య్యో నిను శాత్రవుల్గెలిచి♦యూరెడఁబాపుదురంత నామె ను
న్నానని బెండ్లియాడి ధవుఁ♦డయ్యనవీడి విదూరగబాధచేఁ
గానలయందుఁ గష్టములు♦కాచునుగాంచును కాంతుఁబిమ్మటన్॥

ఎట్టులైనను దండ్రి కాపురంబు బరితాపంబున నయ్యో! ముద్దుబిడ్డా! నే నుండఁగ నే నీ కిట్టి యాపదలు తటస్థించె మీఁద నెట్లగునో యని తలపోసి తలపోసి చింతిల్లుచుండె. వేరువారు లేరయిన దుర్మార్గమవ లంబింతురు గాక కన్నతండ్రి కట్లుండునా?

సుబ్బా—కటకటా!

ఉ॥ తోడెడఁజేసి పిమ్మటను◆దోకముతో ముదమంది తల్లినిం
గూడ గొలంతి, జేసి యది◆కూడఁగ జాలదటంచు నాపెను
న్వేషకలెల్ల బాసి యతి◆వేదనలందున మున్గవ్రాయఁగాఁ
బాడియె మానసంబునను◆బాపమటంచుఁ దలంపనే విధీ॥

మిత్రమా! ఒకవేళ విరించి యట్లే వ్రాసెననుకొనుము. వీనికైన ర వ్వంతకరుణ యుండఁగూడదా? అపె ధనాదులను సైతము పుచ్చు కొన వీని మన మెట్లొప్పె విన్నంతనే యెట్టి రాతిగుండెనైన నీటు చేయు నీతలంపాతని కేల జనించె? ఇంతకును మూలము ధనము.

మ॥ ఇదియన్యాయమె యిద్దినాయ్యమిదియే◆మీకూను నా? కూడదా?
యిదవిన్న న్నగరేమి? బంధువులుగా◆రేవీరలం చుక్కప్రం
జెదలోన స్థలపోయఁ జాలఁదు గదా◆యింతేని హా! యింతకే
మిదనో! కారణ మాధనంబు సుమి నీ◆వేలా పల్కవ సరితిగన్॥

ఆహా! దురాశ యట్టివివేకనైన క్షణములో నవివేకి నొనర్పఁగదా!

వెం — చెలికాడా! అది గాదు వినుము. ఈతరుణీమణి కెట్టులైన నిక్కట్టులు దప్పవుగదా! అట్టియెడ నీరాజ్యంబును వీరియొద్ద నుండెనేని యేరైన నపహరింతురేమో యను భీతిచే నిట్లడిగి వెడల నడిపించుచుండెనని నాయుద్దేశ దలంతు.

సుబ్బా — అంత దయగలవాఁడైన వార నావల కంపుటేల? అంత యాశగలవాఁడైన నారాజ్యము తానే గ్రహించి వారి నింట నుంచఁ గూడదా?

వెం — నేఁ జెప్పియుండలేదా యాపె కొన్నినాళ్ళచ్చట నుండిన నచ్చటనే చిక్కులని?

సుబ్బా—సఖా! ఇడుమలు గుడుచుట నిశ్చయమని యెట్లు తెలియుట?

వెం—అయ్యో! ఆతని సతీమణి దిగికేగుటయు రాజ్యసంపదల కాతఁడెడమై యిడుమలు పడుటయుఁ దార్కాణము కాదా?

సుబ్బా—ఔరా! ఇఁక నాతని నన్న నేమి ఫలము? ఓదయామయా! పరాత్పరా! రమామనోహరా!

మ॥ ఇదిన్యాయంబౌకొ? నూఱకుండెదవసీ♦వేవేళ నిన్గొల్వ నో
సదయాత్మా! మదిజాలి బొందవయొయా♦సాధ్వీమణి గ్రోచ్చవఁగా

వెం—ఓయీ! నీకుఁ జెప్పినదంతయుఁ జెవిటి ముందుఁ సంకూదినట్లాయె

పద యీపాటికిఁ గట్టిపెట్టి తగవా♦పల్కంగ నీరీతిగ
న్నదుటన్ వ్రాసినవ్రాత దీయుదుమెనే♦నున్నిఁ వుచించింతియున్॥

(అని తీసికొని పోవును. యవనిక పడును.)

ద్వితీయాంకము: ద్వితీయరంగము.

(స్థలము: విక్రమసింహుని యంతఃపురము.)

[చిత్రరేఖ, మంజువాణి, జగన్మోహిని, తలపట్టి విచారించు విక్రమసింహుఁడు గాన వత్తురు.]

చిత్ర—(తోడి చెలితో మెల్లన) చెలియా! మన మెంత యనుకొంటిమో యంతయు నయ్యె.

మంజు—అయ్యో! దయ్యమా! ఇంతవర కభిలభించిన రాజాగ్రేసరుఁ బాణిగ్రహణమొనర్చె మా చెలి యిడుమలు కడముట్టెనా

యని వేయి విధంబులఁ దలపోసి సంతోష సాగరంబున నోలలాడు చున్న నిప్పట్టున నీ విచారపారావారమునఁ గూలఁ ద్రోసితివా?

చిత్ర—ఇంతకు దైవజ్ఞుల పల్కు లబద్ధమగునా? (నిట్టూర్పు విడిచి) ఆహా! సహస్రజన్మము లెత్తినను మన కిట్టి సుగుణసౌందర్య సతీమణి లభించుట సున్న. ఇది మనపాపపరిపాకంబే.

(ఇరువురి సంభాషణ మంత్యమగును.)

జగ—తండ్రీ! ఏల యిట్లు విచారమగ్నుండవయ్యెదవు? చింతఁ దగ్గియుండుము.

విక్ర—శా॥ హా! నాముద్దులబిడ్డ స్త్రీజనమణీ♦హా! నాజగన్మోహినీ
యేనాఁడు న్నినువీడి యుండుటలయో♦యెంతేనియున్నేరఁగా
యీనాఁడా విధి నిన్ను బాపఁగను నే♦నీక్షించుచుండ్గటా!
యీ నాఫాలమునందు వ్రాసె నిఁకనే♦నెట్లుందు నాజీవమా

జగ—అయ్యో! జనకా! ఏమిట్లజ్ఞానివలె నాడుచుంటివి? ఒకరి సుఖదుఃఖములకు వేరొకరు కర్తలుకారు గదా? అదియుఁ గాక,

ఉ॥ వంతల ముంచు ఫాలమున♦వ్రాఁతల వెంతటివారినైనఁ గా
సంతయువ్రాలు దాఁటఁ దర♦మానొకో

విక్ర— అయ్యయొ రాజరాజశ్రీ
మంతుని జేతువొక్కక్షణ♦మాత్రన భిక్షుగ భిక్షునన్షై శ్రీ
మంతుని జేతువౌర! నిను♦మాటికి మెచ్చఁగ వచ్చుఁగా విధీ॥

తల్లీ! నీవెన్నియన్న నిన్నెడఁబాసి యుండుటెట్లు కొంతకాల ముద్యానవనమున నీవున్నఁ దొట్రుపడు నేను నీవు కానలఁగష్టజాలాస్పదమై కొన్ని యేఁడులు గడపెదవని తెలిసియు నెట్లు పరితపింప కుందును.

ఉ॥ అందముగానొనర్చి సర♦సాన్నములన్ భుజియింపఁ బెట్టుచున్

సుందరమైన మాటలను♦శోకము మానఁగఁ జేయుచు న్సదా
ముందుననిల్వ నీవు కను♦ముచ్చటలొందెడు నిన్ను బాసి యె
ట్లుండుదునింకేదిమార్గమయ♦యో మెయిఁబ్రాణము లెట్లునిల్పుదున్ ॥

జగ—తండ్రీ! సీవిట్లు ప్రాణంబులు వోనాడెదనన్న నే నేమి యందు. నాకష్టసముదాయమునెల్ల భరించి నీశక్తి యున్నంతపర్యంతము నన్ను జేపట్టి రక్షించితివి. నేడో నీతరము దప్పియున్నది. ఈ వ్రాఁత నానుదుట వ్రాసియున్నది. పోనిమ్ము పూర్వము

ఉ॥ తమ్మొడఁబాయ సౌఖ్యములు ♦ దారుణకానల భూములందు క
ష్టమ్ముల నొందు ద్రౌపదిని జానకిని న్దమయంతిని న్విభో?
యుమ్మలికంబులం దోలఁప ♦ నోపిరె తండ్రులు కాన వీటికిన్
గ్రమ్మఱ వచ్చుదాఁకనెద ♦ ఆయునిఁ జేసి స్మరింప మానుమా?

విక్రి—కట్టా! ఎన్ని యిడుమలు భరియింపవలసె?

చ॥ ఘనమగు రాజ్యసౌఖ్యములు ♦ గాంచనరత్నలసత్కిరీటముల్
జనములు వాయనోర్చితిని ♦ జారుసుగాత్రిని న్యాయశీల నీ
జననిని బాయనోర్చితిని ♦ శత్రులు పాఱఁగఁదోల నోర్చితిన్
నినునెడఁ బాసిమాత్ర మిఁక ♦ నేనుసహింపఁగఁ జాలనే సుతా.

జగ—నాయనా? సర్వజనాహ్లాదమగు పురుషధైర్యంబు నెడఁ జేసి చేలవైననే నేమనఁగలి? దైవము తిప్పుడుల కోర్వక తోసినే యుటకు మన వశమా?

విక్రి—నాయనుఁగు కూతురా? రాజ్యచ్యుతియానను భీతిచేఁ జేయి నేత మీరాష్ట్రింబూడఁ బెఱుకుకొని మిము వెడల నడువనయ్యె. ఇంతకన్న నెక్కుడు దుష్కార్య మీ కువలయంబునఁ గని విని యుందుమా?

జగ—తండ్రీ? అల్లదె! కనుంగొనుము? చండకర ప్రభాకరుం డు తీక్ష్ణ వీక్షణంబుల్లు ప్రసరింప మాని ప్రతీచీవనితలలాటంబున సిందూరతిలకంబు చందంబున నున్నవాఁడు కాలాతీతంబగుచుండుటచే వేగిరింపవలసి వచ్చె. మున్నెన్నఁడు నిన్ను వీడి యెఱుఁగనైన నిప్పట్టున [అను సద్గోక్తిని]

వికృ—(దుఃఖమాఁపఁ జాలక)

చ॥ కినుకను బొందకమ్మ ననుఁ ♦ గించునుగా మదినెంచకమ్మ నీ
జనకుఁ దలంపకమ్మ యిఁకను ♦ చచ్చెడినో యని దీర్ఘచింతలో
మునుఁగక యుండుమమ్మకను ♦ మూసియ కాలము పుచ్చుమమ్మనీ
కొనరుతు రేని కష్టముల ♦ నుక్కివులాయెడ విష్ణుపాదముల్
మనమున నుంచుమమ్మ ధృతి ♦ మానముజ్ఞప్తిని బెట్టుమమ్మనా
యనకయి యేడ్వకమ్మనిల ♦ యంబు రయంబునఁ జేరుమమ్మయీ
దను ద్వర నీకుమారుఁడగు ♦ దక్షునితోడఁ దిలోదకంబుల
న్గొనకొని యిమ్మ

జగ—హా! పితా! అసమాన్యరూపతేజోధివిలాసపరాక్రమో పేతా! పురుషసింహమా! (స్మృతి తప్పెను.)

వికృ— నాపయిని ♦ గోరికలఁ విడనాడుమమ్మరో!

జగ—(లేచి) అనఘ! యిదేమి నన్ను ♦ భువినార్తనుజేసి వెవీడిపోదువే

[చరణంబులపై వ్రాలుచున్నది.]

వికృ—లెమ్ము లెమ్ము నాయమ్మా! నీకు మఱింత దుఃఖభాజనములగు పల్కులను బేలవును, నిదివఱ కిట్టి యాపదల నెఱుఁగని దానవును గావునఁ జెప్పుచుంటి.

జగ—కనుమివి కష్టసౌఖ్యములు ♦ కావడికుండలు గావె కాన నో

జనక యివెన్నినాళ్ళవల ♦ సౌఖ్యము గాంతువు

విక్ర :— ఇఁకేటి సౌఖ్యముల్

జగ — అయ్యా! నీవే యిట్లన్న

వెనుక నిఁకేరు మాకు

విక్ర — అరయ ♦ బేలవు దైవమె సాయ మింకనుణ్

గొనములఁ బ్రోగు సౌఖ్యములు ♦ కూర్చెడినీసుకుమారుఁడుండఁగా

వనటమునుంగనేల

జగ — పసి ♦ వారల నోంటిని పీడి పోదువే

విక్ర —(తనలో) కట కటా! నాపుత్రికారత్న మింకను నాపై బాళి వీడకున్నది. నన్ను నిలువెల్ల దహించు ఈ నా లోని కష్టమె యుంగదు. నేనేమో పాణపరిత్యాగము నిశ్చయించుకొంటి ననుకొనుచున్నది. హా! హతవిధీ! నానోటనే యీమెకు నూరడింపు పల్కులు జెప్పింప నుంటివి గదా! (ప్రకాశముగా) బిడ్డా! భూమిపై ఋణము చెల్లకయ యేరును జావనేరరుగదా? దైవ మొసంగిన యాయువెన్నాళ్లో యన్నాళ్ళిట్లుండవలసినదే. మూఢు లెఱింగియు బలుతెరఁగుల నోటికి వచ్చినట్లెల్ల బ్రేలుదురు. కొందరెఱుఁగమి నాతఁ డిట్లు చేసెఁ జుమీ యందురు. కాని కల్లనిజములు లాభనష్టములు దెలియ నేరరు గదా?

జగ — నాయనా! ఎవ్వరేమనుటకు నీయందక్రమమేమి.

విక్ర — ఉ॥ ఆకరమేమి లేదనుచు ♦ నాడుచునుందురుగాదె భూజనుల్

జగ — నిలుకడమీఁద నిజమంతయుఁ దేటపడును. మఱియు,

లోకుఁగో కాకులో యనిరి ♦ లోపము లేదటులన్న మాత్రనే

నీవు కలఁతపడక ధీరమానసుండవై యుండుము.

విక్రి—బిడ్డా!

వ్యాసుల మొందువాఁడనొక్కొ♦యజ్ఞులెఱుంగమి నాడినంతనే
యాకటివేల్పుఁ బుణ్యమయు♦నార్తశరణ్యుని బుణ్యనెంచెదర॥

జగ—(తనలో) ఎన్నఁడు లేని నామానసంబున నేఁడేమియో యాందోళన ముద్భవించుచున్నది. ఇఁక నాతండ్రిని జూచు భాగ్యము నాకున్నదో లేదో

చ॥ ఘనకులజుండు, మేదకుఁడు,♦కల్లలనాడెడివాఁడుకాఁడు, పా
వనచరితుండు, పెద్దలను♦భక్తిని గొల్చెడివాఁడు, బీదలన్
గనుఁగొని ప్రీతి నాదరణఁ♦గాంచెడివాఁడు, జితేంద్రియుండు, వీ
నిని బెనుబామునుండి త్వర♦నిర్జరులార? విముక్తుఁజేయరే !

(ప్రకాశముగా) తండ్రీ! మంత్రి భటవర్గంబుతోఁ దన ప్రయాణంబు దెల్పనేగిన మన్మనోహరుండరుదేరు సమయమయ్యె. వేయేండ్లు చింతించినను వారిజాసనుని వ్రాఁత తప్పింప వారి వీరి వశముగాదు. ఎట్టులో శోక మాపుకొనుము.

విక్రి—ఇట్టి క్రూరకర్మునకిఁకఁ జింతయా?

ఉ॥ పున్నమచందమామ సరి ♦ పోలెడు నీ ముఖమందుఁ జూపి యా
వెన్నెలనవ్వవే పరిధ ♦ విల్ల జలావృతమైనకన్నులన్
జెన్నగు కల్పపూల్వగపు ♦ చీఁకటి పోఁ గృపఁ గేలుదోయి దో్ర
హిన్నను గాఁగిలింపు మిదె ♦ యే తుదికౌఁగిలి ముద్దుకూఁతురా॥

[ప్రవేశము—జయంతుఁడు, సుబుద్ధి.]

జయం—అమాత్యశేఖరా?

ఉ॥ పిన్నటనాఁటనుండియును ♦ బ్రేమను బెంచిసువిద్యనిచ్చి నే
మొన్నను రాజ్యమివ్వఁగను ♦ మోహినికన్నను జూపనయ్యయో!

కొ్రిన్నవిల్తుకోట్లలనుఁ ♦ గోల్పడి మామకు సర్వమిచ్చి తా
నెన్నక నాదు వాక్యముల ♦ నేగెనటంచెద నెంచఁ బోకుమా?

సుబు—ఉ॥ ఏలతలంతునట్లు వసు ♦ ధేశ్వర! ఏఁదెలియంగఁ జాలనే
కేలను నిన్ను నెత్తి తిల ♦ కించుచు సాఁకిన దాదిగాఁగ నీ
మేలిగొనంబులన్ రవిని ♦ మించెడు తేజముశక్తి యుక్తి నీ
వీలను గష్టపెట్టెడు ని ♦ లింపుల చెద్దయములెంచుచుంటిఁగా!

జయం—ఇఁక నావచనంబులుగా బ్రాహ్మణోత్తముల కెల్లరకు

ఉ॥ ఇంతలు పుట్టె నేటి కయొ! ♦ యీతని తండ్రి జనాళి నెంతయున్
సొంతపుమువారిఁ బోలెఁగని ♦ చొచ్చుట స్వర్గముఁ గుజ్జచేతిలో
నంతయు నుంచ నీతఁడవి ♦ యన్నియుఁ బోవిడెనన్ దలంపు మీ
స్వాంతములందు వీడనయి ♦ సాగిలి మ్రొక్కితినంచుఁ దెల్పుమా

అనంతరము

తే॥ గీ॥ నన్ను సర్వకాలంబెద ♦ నమ్మి కొల్చు
భృత్యకోటికి ముదమందు ♦ వీటివారి
కెల్లరకు రాజు తన కృత్య ♦ మింతయు నొన
రింపఁడని తెల్పి నన్ను క్ష ♦ మింపుఁ డనుము.

మఱియు నీకడసారి పల్కు లాలింపుము సచివాగ్రిణీ! అత్యంతాను రాగమున నా జనకు సేవించి యాతఁడు చనిన వెనుక సత్యవ్రతమున కుఁ గట్టువడి నను వృద్ధిపొందించి రాజ్యాభిషిక్తుఁ జేసిన యనురాగ మునే యిఁక నీ నా మామగారి యెడఁజూప నామనవి.

సుబు—హా! విధీ! నిన్నేమనవచ్చు (అను నగ్దోక్తిని)

విక్రి—నాయనా! మార సుకుమార శరీరా?

ఉ॥ నేమము వీడి భ్రాంతిమయి ♦ నీ ధనరాజ్యములన్ గ్రహించి ని

న్యాయములు బెట్టనెంచిన క్రూ ♦ పారహీతుండను, శౌర్యశూన్యుఁడ
న్యాయపరుఁడఁగా, విపక్షుఁడను♦బాపుఁడ, హీనుఁడఁ, బల్కరింపఁగా
మోమెటు చెల్లు

జయం——(విస్మయమున) అయ్యయ్యో యివియేటి మాటలు!
మామ మము ♦ ముంతువె దుఃఖమునస్మరింతగన్

విక్రి——కట కటా! ఈశ్వరా!

ఉ॥ అల్లుని గూఁతుఁగీమునకు ♦ నర్మిలిఁ దోడ్కొనివచ్చి సొమ్ములన్
గొల్లలుగా సదా యొసఁగు ♦ కోవిదులుత్తములున్నవారలి
ట్లల్లునిరాజ్యసంపదల ♦ నన్నియుఁగైకొని కానలోనికిన్
బిల్లను గొంచుపొమ్మనిన ♦ వెంగలి మామను గంటిమే భువిన్.

జగ——జనకా? అయ్యది మాయందలి కరుణాతిరేకంబునం
గాని ద్వేషంబునం గాదు కదా?

జయం——(తనలో) నెచ్చెలీ! నిజము పల్కితివి. (మామగా
రితో) మామా! మీకింత విచారమునకుఁ గారణము మే మరయ
కుంటిమి.

ముఖారి రాగము: రూపక తాళము.

విక్ర—హా! ననుఁబోలు క్రూరులే♦రై నను నిలఁగలుగువారె ॥హా!॥
మనెదనెట్లు భూతలమున ♦వనితా♦మణితోఁ♦జని-ఘన-
వనముల♦వనట-మునుఁగ♦మనమునొసఁగి♦పనిచియు॥ హా!॥

జగ—హా! ననుఁగొంతకాలము-నీ-♦మానసమున మఱవఁదలఁతు॥హా!॥
ఏ-మనుకొన్న నేమిఫలము♦జనకా-జని కా♦నన-మున-
వనటను♦మునుఁగు-మనుచు♦వనజ-భవుఁడు♦వ్రాయఁగ॥ హా!॥

చిత్ర——ఔరా! కన్నతండ్రి కడుపుమంట!

జగ—(చెలులకడకేగి) ప్రియసఖులారా! ప్రాణంబు లొక్కటిగ మెలఁగు మిమ్మెడఁ బాయనయ్యె. విధికృత మలంఘ్యమేగదా! అయినను,

ఆ॥ వె॥ కాన లోన నున్నఁ ♦ కష్టంబులో నున్న
బట్టణముల నున్నఁ ♦ బల్లెనున్న
మీననేత్రిలార! ♦ మిమ్ము నే మఱవను
గాన నాయెడఁ గృపఁ ♦ బూనరమ్మ.

హిందూస్థానీ భైరవిరాగము—రూపకతాళము.

చెలులు—ఓ సఖి! సఖి! సఖి! మము ♦ బాసి పోదువే-యెంత-వంత-
చిత్రి—దోసమేమి ♦ చేసియుండె ♦ గాసిపెట్టఁగా ♦ శ్రీశా-ర-మేశా-
యీసునఁ జెలిఁ- 1

మంజు—పూతచరిత ♦ నీతరిసం ♦ ప్రీతిఁజూడవా ♦ ధాత-వీత-దయుఁడ
నైతివా- 2

జగ—కోరిమున్నొనర్చినయీ ♦ నేరములకు ♦ వారి-వీరి-దూఱ-మేర
సారసాక్షిరో- 3

చిత్ర—ఏరమాధవా ♦ ఏరమాధవా ♦ ఆరయవెయ్యె ♦ య్యారి-నారినిన్

జగ—ఆహాహా! సఖులారా! ఇది యేమి?

తే॥ గీ॥ ఓరిగాలిలోనను దీప ♦ ముంచి స్వామి!
నీ మహత్వము చూపు మ ♦ నిన విధంబు
ఫాలమున బ్రహ్మ వ్రాసిన ♦ వ్రాఁత లెఱిఁగి
మీర లీరీతి నడలుట ♦ నారులార!

మరియు మంజువాణీ?

చ॥ అమవసపున్నమల్ భువి ర ♦ యంబున వచ్చుచుఁ బోవుచుండవే
కమలదళాక్షి! కష్టములు ♦ కాఁపురముంమునె లేక భూజనుల్

కర్మమును దప్పకుండకల ♦ కాలము సౌఖ్యమె కాంచుచుందురే
బ్రమయుచు నుంటివో సకియ ♦ పైఁగల ప్రేమను బల్కుచుంటివో.

మంజు——చెలీ! నీవింత గాదఁక నింత చెప్పుము.

జంఝూటిరాగము—ఏకతాళము.

ఏవిధమున నీ ♦ వేగిన విమ్మాట ♦ జీవము నిల్పుదుమో
పావని!-దైవం ♦ బీ వసుధను మ ♦ మ్మోవిధి నుంచునో హా!

చిత్ర—నిను నెడఁబాసిన ♦ నిముసము యుగమౌ ♦ మనుటయె భారంబౌ
వనజనముఖి! నీ ♦ కన్నె యము ♦ గనుఁగొను ♦ కనులెటులుండునో హా

జగ——సుధీమణులారా? సర్వమెఱింగియు నింత యేనా!

చిత్ర—సీ॥ శ్రీలెడఁ బాపెనే ♦ జింత శే దింతి ని
న్నెడఁ బాయుటకు నింత యేడ్వనయ్యె

మంజు— సింహంవిమధ్య! నీ ♦ స్నేహంబు నెడఁ జేసెఁ
గరుణ దైవము వీడి ♦ కఠినుఁడగుచు

జగ— కల్యాణులార! యే ♦ కార్యంబు మీరిట్లు
కనులనీరు వరద ♦ గాగ నేడ్వ

చిత్ర— భూపాలపుత్రి! నిన్ ♦ భూపున కిచ్చి మి
మ్మేగుమను నటంచు ♦ నెఱుఁగ మకట!

మంజు—తే॥గీ॥ శ్యామ! నిను విడనుంటకు ♦ నోమమయ్యె!

జగ— తోడిసకియల మిము నేఁడు ♦ వీడ నయ్యె

చిత్ర— మోహనాకార మరయక ♦ మోదమున్నె

జగ——అయ్యో! తడవగుచుండె నాకునై కాఁబోలు నా నాథుఁ డెదురు చూచుచుండె.

కీరవాణి! క్షమింపు నా ♦ నేరములను.

(అని పోఁబోవ మంజువాణి)

మంజు—జగన్మోహినీ! ఈ నాతుదివాక్యములు నాజ్ఞాపకార్థమై నీమనమునఁ బెట్టియుంచుము. సావధానవు గమ్ము.

ఉ॥ తాపములన్ జపంబుల వ్రతంబుల నెన్ని యొనర్చి యున్న స
ద్దాన ఫలంబు లేదు వసుధం బతిపాదములన్ మనంబునన్
మానక కొల్చుచుండి తన మానము గోవిడకున్న స్వర్గమా
మానినిచేతనుండు వినుమా కనుమా జనుమా సుమాంగినో॥

చిత్రి—(అనంతరము చేఁబట్టి జగన్మోహినిని నిలిపి) మఱియు

ఉ॥ మానమె కల్పభూరుహము మానమె నారికి పెన్నిధానమున్
మానమె శోభనీడయును మానమె రత్నసువర్ణభూషలున్
మానమె నిత్యయానసఖయము మానమె యాపదనోర్చుదిట్టయున్
మానమె మోక్షదాయకము మానమె సర్వము మానినీమణీ!

జగ—ప్రియసఖులారా! మీదివ్యోపదేశంబుల నామానసకరండంబున నెల్లప్పుడును భద్రపరిచెద. పోయి వత్తు.

జయం—మామా! ఆజ్ఞయిండు. మంత్రీ! పోవుచు నుంటి.

జగ—తండ్రీ! నెచ్చెలులారా! ఇదె మేమరుగుచుంటిమి.

(జయం—జగ—పోదురు.)

(అందరు వారివైపున దృష్టి నిగిడించి)

ముఖారి రాగము: రూపక తాళము.

పోవుచుంటిరే పుణ్యాత్ములార! కాన కీరు ॥పో॥

మా-జీవములనెల్ల-గొం॥పో॥

జీవచ్ఛవంబులుగను జేసి మమ్ము చిడిముడిపడి ॥పో॥

విక్రి—హా! సతీపతులార! మా యాసలెల్ల సేఱు జేసి
గాసిపడి వికాసముగుగ హా! హా! హా! హా!(మూర్ఛ పోవును.)

ఇది ద్వితీయాంకము.

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

తృతీయాంకము—ప్రథమరంగము.

[స్థలము:—శ్రీనగరపుర ప్రాంతమున నున్న సరస్సు.]

(ప్రవేశము—జయం, జగ.)

సింధుకమాచి రాగము—రూపకతాళము.

జయం—కానలోనన్ ♦ గాసిపడఁగ ♦ గా ననుఁ జేకొంటి ♦ కాంత! ॥కా॥

జగ—ధన-మును ♦ జన-ముఁగ సుఖముఁగ ♦ వేరు జేసి హా! ॥కా॥

అయ్యొ! నన్వరించితివా ♦ చయ్యన వెతఁ జిక్కితివా

జయం—మానినీమణీ! యదెల్ల

జగ—మానవతిలకా! ఆనలువ

నానుదటవి వ్రాఁత లిట్లు

జయం—నన్నెటు త్రిప్పనీదు వ్రాఁత

జగ—నన్నుఁ గూడి యుంట చేత

జయం—చక్కరబొమ్మరో! నమ్మను

జగ—నిక్కము పల్కితి నింకను ♦ పెక్కు లేటికీ ॥కా॥

ఎన్నిబన్నముల నున్న నేమి? నిన్ను నాయండ నుండ నిచ్చె

నాయండజవాహనుండు నాకంతియే చాలు.

జయం — కలికీ! ఒక్కచోఁ గూర్చుండనీక కొండ బండలం దిప్పుచు నాహారమిడ నశక్తుండనగు నావలని ప్రయోజనమేమి నీకు? చెలియా? అలసినటులుంటివి పీచెట్టుకడ నింత విశ్రమింతువు గాని ర మ్ము (పోయి కాసారముదరినున్న చెట్టుక్రిందఁ గూర్చుండురు.)

జగ — మానవాధీశా! సమస్తమాయాలాగ్రి మెఱింగియు నీ విట్లన్న నే నేమి నుడివెద. అయ్యో! అడవినడయాడ నీవు నన్నొనర్ప లేదు కాని నేను నిన్నొనర్చితి. దానికేమి? ఆహారమలవడఁ జేత నేమి యు లేదని విచారింపకుండు. నాతండ్రి కడనుండి నేఁ గొనివచ్చిన వరహాలలో నింకను గొన్ని వరహాలు నాచె మిగిలియుండె. ఈనాణె ములచే నెన్నాళ్లు పొట్టపోసికొందుమందురా యందునకే నొక్క యు క్తి దెల్పెద నాలింపుండు. వీని గొని రేపకడ మీరీ పట్టణముఁ జొచ్చి మేలైన పట్టుగుడ్డను, సరిగను, ముత్యములను, జిత్రవర్ణంబులు నిర్మిం ప వలనుపడెడినుపకరణములను, దెచ్చితిరా నేనొక శృంగార కంచు ళికను నిర్మింతు. మీద హెచ్చువెలకు దాని నమ్మి మనము కాల ము గడపుదము.

జయం — మానినీతిలకమా! వచనాతీతమగు గుణములకుప్ప నాయొద్ద నుండ నాకొక కొఱంతయుఁ గలుగదు. ఉదయమున నట్లు యొనర్పవచ్చు. నీవొక్కింత నిదురబొమ్ము.

జగ — (భూమిపైఁ బరుండి) జీవితేశా! ఆయాసమున మేను వంచితినే గాని నాకు నిదురరాకుండె.

జయం — (తనలో) ఏమి? కడుబడలియున్న యీపడఁతికొడ లెఱుఁగని నిదురరావలయునే యెందునకు రాదయ్యో? (ఆలోచించి)

ఔను చిత్తము మిగుల తత్తరిల్ల మనోవ్యథాయత్తమైన యుత్తమాం కిట్లనే గదా! కాని మిమ్మోహెకీ సరోవర సౌందర్యాదులనైన వర్ణించి త్తశాంతి గొనర్చెద. (ప్రకాశముగా) సుందరీ! జగన్మోహినీ!

ఉ॥ ఆరయుమందు నాడు కల ♦ హంసల సొంపును విచ్చుచున్న క
 ల్హారచయంబు సొంపును మ ♦ దాళులు పోవుచునున్న చందము
 న్నీరముమీఁది తళ్కులును ♦ నిగ్గులు దేరెడు పద్మ పత్రముల్
 నీరజనేత్రి! యేరికి జ ♦ నింపదు మోదము దీనిఁ జూచినన్.

ఆహా! ఏమి యీసుధాశరశ్చంద్రుని తేజము!

శంకరాభరణరాగము—ఏకతాళము.

తుంగ♦భంగ-చయ-ముంగలిగించిని♦సింగను పక్షుడి♦సంగసయా
యంగ-జుని-మామ-పొంగు♦లం గణింపఁగ నాతరమే!
నింగి♦నిం గల వాని కాంతులు♦ముంగ♦లం గనుపించునుగా ॥నా

జగ—(నిదురించును)

జయం—కాంతా! ఇంత సొబగున్న నేమి?

ఉ॥ జక్కవవైరి లోనలుపు ♦ చాయ నశింపఁ గరంబు లాశమై
 మిక్కిలి జాఁపి నీ కళల ♦ మ్రింగియు సంతటఁ దృప్తి జెందకీ
 ముక్కెర రూపునన్గదిసి ♦ మోవిసుధం గను గ్రోలుచుండెఁగా

ఇన్నిపాట్లు బడినను

 చిక్కెనె నీముఖంబుకళ ♦ చిక్కెనె యాతని లోఁగళంకముల్.

ప్రియసీ? (అని పిలువఁ బలుకమి) ఈ మదవతికి నిదురపట్టినది. ఇఁ నేనప్రమత్తుండనై కాపుండెద (అని జగన్మోహినిని బాగుగఁ దిలకిం చి) మదిరాక్షీ! నికెంత దురవస్థ వాటిల్లెనే!

సీ॥ కుటిలత నీవగు ♦ కుంతలంబుల సర
ళత బాహుజంఘుస్థ ♦ లంబులందుఁ
గను తెల్పు నీవు న ♦ ఖంబుల యందును
గాఢునలుపు నీవు ♦ కచములందుఁ
జాంచల్యమును నీవు ♦ చక్షుర్యుగమునందు
మాంద్యము నీవు గ ♦ మనమునందు
శూన్యత నడుముని ♦ స్థూలత నీ యురో
జములను గటిప్రదే ♦ శముల యందుఁ
తే॥ గీ॥ బొందు పరచునునుపు నలు♦మోము సామి
నెన్నుదుట వ్రాసెఁ గాఁబోలు♦నన్నుమిన్న
పెక్కులిక్కట్లు నిక్కానఁ♦జిక్కి సొక్కి
సౌఖ్యమని లేక క్రుంగినే♦యక్కటకట !

మఱియు నెదుట వాణి నుంచుకొని నిను సృజింప మొదలిడిన మదోన్మత్తునకు యుక్తాయుక్తవివేచనజ్ఞాన మెందుండునా! తన వికారము నడపించినట్లెల్ల నడచె. తొలిచేఁతగు లన్నియు నీయెడ మేలివై నీ సౌందర్యమునకు మఱింత వన్నెఁ దెచ్చె. ఈకట్టకడపటిది మాత్రము నిను పట్టి పల్లార్చుచుండె.

హా! నిర్భాగ్యజయంత! నిన్ను పరిణయమాడి యీనవఫుల్లదంబురుహకోమలదళాంగి యనుభవించు సౌఖ్యము లివ్వియేనా! ఏమి! మనమా? హరిశ్చంద్రరామనలాదు లనుభవింపరా?

ఉ॥ నీతిల నేఁడు క్రొత్తగఁ జ♦నింపఁగ లేదు జయంత చూడుమీ
నీ తిలఁ దన్ను భూవరుల♦నేకులు చెందిరి పెక్కుపాట్లు ము
న్నాతని చేతలఁ

అని నన్నూరడించు చుంటివా? ఔౌనదియు నిక్కమే !

(అని దైవము నుద్దేశించి)

విధి! యహా! బహుచిత్రవిచిత్రవర్ణనా

తీతములౌను నీదు పెనుత్రిప్పులు లెవ్వరి కెప్పుడేదియో !

ఈమేదిని నేది నిలుకడయో నాకు గోచరము కాక యుండె. ఔరా! నిన్నటి యఘాధీశతుల్యుని నేడు భిక్షాధీశతుల్యు నొనర్చితివి. నా య భాగ్యమున కేమి నాయ్యంత సుగుణశీల, నాయంతఃపురోద్యానము న హొంబట్టుశయ్య లందలరెడు బాల, యీలీల, నేల వ్రాల, జాలి మాలి, యెట్లు లీక్షింతు. హా! నూతనజాతరసాలకిసలయకోమలాంగి? చేయిడినంతనంగందువడు నిన్నిందునందుం గానలందు నెన్నాళ్ళని త్రి ప్పుచు నూరటం జెందుదు. అకటా ! దుర్భరము ! దుర్భరము !

(అని మూర్ఛపోవును.)

[తెర పడును.]

తృతీయాంకము: ద్వితీయ రంగము.

స్థలము: శ్రీనగరపుర రాజవీధి.

[ప్రవేశము: జయంతుండు చేత రవికలతోం బాడుచు]

బేహాగ్ రాగము: రూపక తాళము.

శ్రీనగరపుర శ్రీనిధులార!- నే నీ రవికను బూనితి నమ్మను ॥శ్రీ॥
వెలహెచ్చని మదిం దలంపంగ బోకుండీ-యిలలేదిట్టి వన్నెలు
గల రవిక ॥శ్రీ॥

ఆణిముత్యములతో ♦ నలరెడినదిమీ-ఖాణివాసముల ♦ రాణింపఁజే
యును ॥శ్రీ॥

అయ్యా! ఇచ్చట దీనిఁగొని నిచ్చగించువారు కానరారు. ఒండు మార్గముపట్టెద. (అని పోవుచున్నాఁడు.)

[విపణివీథి—వైశ్యమందిరము— ధనపాలుని ప్రవేశము.]

ధన—బళిరా! జవసత్త్వంబు లుడుఁగక మున్నెముప్పు గడియ ధనము కుప్పలుగ గడన సేయుమని కదా పెద్దల పల్కు. కావున నే దో యొక విధమ్మున (అని తలంచుచు నుండ జయంతుని ప్రవేశము)

జయం—శ్రీనగరపుర ♦ శ్రీనిధులార!-నేనీరవిక ను ♦ బూనితినమ్మను ॥శ్రీ॥
కలుములుగలిగిన ♦ కులకాంతలమది-పలువిధములరం ♦ జిలఁజేసెడినిది
దీనివైచిత్ర్యముఁ ♦ బూనిపొగడఁ చతు-రాననశేషుల ♦ కలవిగాదుసుండి

ధన—(జయంతుని స్వరము విని) అయ్యా! ఏమిటది?

జయం—ఆర్యోత్తమా! సరిగతివపూవ్రులచే నలరెడి నీమేలిరవిక నే నమ్మదలంచితి.

ధన— అట్లనా? ఏది యిటులిండు. (రవిక నివ్వెఁబరీక్షించి కన్నులు నులుముకొనుచుఁ దనలో) అరరే! ఇది నిక్కపముగ మున్మ్మాటికి మానవమాత్రనిర్మితంబుకాదు కాదు కాదు. సురయక్షగరుడకిన్నరకింపురుషులకైన నిట్టి యసమానతేజోవిలాసరత్నశుక్తిమణిభాశోపమాన వర్ణయుతానందదాయకంబగు కంచుకంబును నిర్మించుట కలవిగాదని నొక్కి వక్కాణింప వచ్చు. అహాహా! ఏమిది? చూడంజూడఁ గన్నులుమిరుమిట్లుకొల్పు తేజఃపుంజము నలుగడలఁ ముంచుచు నాశ్చర్యాంబుధి నోలలాడించుచున్నదే! ఇది యెవ్వరిచే నిర్మితము? వీని కెట్లిది వచ్చె? (అని జయంతుని జూచి) ఈతని ముఖవర్చస్సును సామాన్య

పురుషుఁడు కాఁడని తెల్పుచున్నది. అడిగి చూచెదను. (పైకి) అయ్యా! ఇటు విశ్రమింపుఁడు. (రత్నకంబళము జూపును జయంతుఁడాసీనుఁడగును.) మిమ్ము జూడ గొప్పకుటుంబములో నివారుగను రాచవారుగను నున్నారు. మీరిట్లు కాలిఁడకనేల కుమ్మరుచుంటిరో నే నెఱుఁగవచ్చునా!

జయం—ఊరుజా! ఔను

తే॥ గీ॥ తారు దలఁచిన క్ష్మాధర ♦ శేరమణుకు
మారుఁడను క్షత్రియుఁడను జూ

ధన—అట్లనా? మానవోత్తమా? మీకేలుబడికి రాజ్యములు లేక పోయెనా లేక శత్రుముఖంబునఁ బరాజితులై యేతెంచితిరా?

జయం—ఆర్యా! రాజ్యము లేక గాని యెదిరికోడి గాని కాదు
♦ మారుసన్న
యేరికెటు లిఖయించెనో ♦ వారి నుదుటి
గీరలటు తిప్పకుండునే ♦ యూరకున్నె?

ధన—ధీవరా! అయ్యది సత్యమే. అయ్యా! మీరేకాకిమై యరుదెంచితిరా? కట్టా! విధివ్రాఁత లెట్టివారికైన నను ల్లంఘ్యమే కదా! సుగుణసౌందర్యామృతవచోనిధులరగు మిమ్మొన్ని విచారముల పాలుచేసె నామురారికుమారుఁడు!

జయం—వణిగ్వరా! ఎంత భ్రాంతి నొందుచుంటివి! పూర్వజన్మకృతపుణ్యపాపఫలంబులగు మేలుకీళ్ళకును సౌందర్యాలకును సంబంధమేమి?

ధన—లేదు. మానవశిరోభూషణా! మీరేల యడవి నిడుమలు గుడుచుచు నడయాడ వలె. మా గృహమున నుండుఁడు మీకు—

జయం—ఉ॥ ఒక్కటి తెల్పనే మఱచి ♦ యుంటిని నొంటరినై వణిగ్వరా
యిక్కడికే నేను రాను విను ♦ మీపుటభేదనమీపమందునన్
జక్కని వారిజాకరము ♦ జంబుల నీడలయందు నొంటి నా
చక్కెరబొమ్మ మానవతి ♦ సారసనేత్రిను డించి వచ్చితిన్.
కావున మీరు దీనిఁగొన మనసై యుంటిరో లేదో వేగ వినిపింపుఁడు,

ధన—పురుషోత్తమా! దీనినినే నిశ్చయముగఁ గొందు. అణు మాత్రమును సంశయింపకుఁడు. నరశార్దూలమా! నాకింకొక్కటి విన్నదలంపై యుండె. ఇది యానారీశిరోమణీ బుద్ధికళాకౌశలమేనా? ఆసుశీల దివ్యవామాంకురముల నొక్కింత నా చెవి నిడి నాకు బాపపరి హార మొనర్తురా?

జయం—ఆర్యా! తమ పేరేమి?

ధన—ధనపాలుఁడు.

జయం—ధనపాలా!

తే॥ గీ॥ ఆపెయొక్కనిర్మాణమే ♦ యాపెనంద
ఱును జగన్మోహిని యనెద ♦ రు

ధన—(తనలో) బళి! యాపె
నెట్టులో వీని కన్నులఁ ♦ గొట్టిమన్ను
మేడకుం దెచ్చి మరుకేళిఁ ♦ గూడ వలయు॥

అప్పుడుగదా మదీప్సితము నెరవేరు. ఔరా! అచేతనంబగు నీకంచుకంబ యాపె దగు కల్పనాచాతుర్యము వెలిపుచ్చుచు నింత మనోహరరూపంబున రాజిల్లుచుండెనే యిఁక నాపె యెట్లుండెనో. ఏమీ! ఇట్టి ధీమణీభామామణి, లోక కొంతయుఁ గల్గునా? మరియు జనము లెల్ల నావనితను జగన్మోహిని యనెదరఁట. అరమణి యెంత సురూ

పమున విరాజిల్లుచుం బరులహృదయముల మరులు వెట్టుచుండిన నాపె కట్టి పేరిడుదురు?

జయం—ఆర్యా! మీరేదియో యాలోచించుచున్నట్లుంటిరే?

ధన—ఆలోచన యేమియు లేదు. దీని వెల యెంత?

జయం—మూఁడువేల రూప్యములు.

ధన—అబ్బ! అంత ధరయా?

జయం—వణిగ్వరా! అంతకు నొక్క చిల్లిగవ్వయైనఁ దగ్గదు. మీకిష్టమో కష్టమో తెల్పుఁడు.

ధన—(తనలో) మూఁడుగాదు మున్నూరువేలైనను నాకు లెక్కయా! ఆటక్కులాడి నాచేఁ జిక్కుటే నాకోరిక. (ప్రకాశముగా) పుణ్యపురుషా! అట్లనే మీరు నుడివిన విలువకే నంగీకరించితిని. కాని—

జయం—ఏమట్లనుచుంటిరి?

ధన—మరేమియు లేదు క్షత్రియకులపావనా! మీకొక్కింత శ్రమను గల్పింపనుంటిని.

జయం—అది యేదియో విన గోరెద.

ధన:—విననే మున్నది. ఇతర మేదియుఁ గాదు. నేనిప్పుడు మీయొడిని రెండువేల రూప్యములిడెద. పిమ్మట మీరొక్క గడియ తాళివత్తురేని మిగిలిన రూక లొసఁగెద.

జయం—ఊరుజా! మీరు న్యాయశీలురుగనే పొడకట్టుచుండిరి. అట్లనేయుండు.

ధన—త్రుటికాల మిచ్చటనే యుండుఁడు. (అని లోనికరుగును)

జయం—(తనలో) ఈ ద్రవ్యమును గొంపోయి యేదేని

యొక్క దివ్యభవనమున నివాసముండి యేరాజుననుగ్రహమునన్నైన నొక్క కొలువునఁ బ్రవేశింతునా మాకష్టములు గట్టెక్కునట్లే.

ధన—(మూటల సంచులతోడను స్వామి గానితోను బ్రవేశించి) పార్థివోత్తమా! నాయాలశ్యము మన్నింపుఁడు. ఇవిగో! మీ రూప్యములు లెక్కఁగొనుఁడు.

జయం—(వానిఁ గైకొని) వీని లెక్కింపనేల. నేఁ బోయెద.

ధన—చిత్తము. మీరొక్క జాముండి వత్తురా మీరావలసిన రూకలొసఁగెద.

జయం—అట్లనే. (అని నిష్క్రమించును.)

ధన—(కొంత యూఁగి జయంతుని పరీక్షించి) ఈతఁ డదృశ్యుఁడయ్యెఁగదా! ఓరీ స్వామిగా? నీవు నేఁడు నాకొక్క కార్యము నెరవేర్పవలసి యున్నది.

స్వామి—చిత్తం సిత్తం సెప్పండి బాబూ అదేదో

ధన—మరేమియు లేదురా? ఇప్పుడువచ్చినవానిఁ జూచితివా?

స్వామి—అయ్యా! సూశానండి. యిప్పుడు రూపాయల్సంచులు తీసుకెళ్లి నాయన్నకాదండి బాబూ!

ధన—ఔను అతఁడే. ఓరీ! అతని సంగతి నీకుఁ గొంత తెల్పెద వినుము. అతఁడేదో దేశపు రాజఁట.

స్వామి—(వింతతో) అయ్యాఁండి మరిరాజైతే ఆలాగున్నాఁడేఁవండీ బాబూ!

ధన—ఇప్పుడు రాజ్యము పోయినది. ధనహీనుఁడైనాఁడు.

స్వామి—(ఆలకించుచు) అయ్యో.

ధన—రాజ్యనాశనమున దేశాటనముఁబ్రారంభించినాఁడు కాని

తే॥ గీ॥ అతని కొక భార్య సుందరీయౌవనవతి
కలదఁట మనయూరి కోలను కడనె గూను
యున్నది యఁట యొక్కరితియే సూరి!

స్వామి——(తనలో) సరి సరి యీయయ్య కాయమ్మమీద మనసు పోయింది కాబోలు అయ్యో నేమయి కాలంరా భగవంతుఁడా! యింకందఁనైన పెళ్లాలుంటే యిలాంటోళ్లు బతకనిస్తారా? నన్ను తెమ్మంటాఁడు కాబోలా నాయ్యా నాకిదేంయి సొద అయమ్మేంయి పతివ్రతో యేంయిటో? తీరా తీస్కొస్తే నన్నేంయి చెప్తుందో యేం యిటో యిప్పుడు చేయ్యంటే యీయయ్య పొమ్మంటాఁడు పొమ్మంటే నాకిఁక బ్రతుకేది? చీ ఒకని దగ్గ నౌక్రీనుంటే యిట్యేవాళ్లుయిన్యే సాట్లు. పానాన్కి తెగించాలి ఆళ్ళు సెప్పిన యెధ్వపన్లా సెయ్యాలి. పోసి యేదెలాగ్పోతే మన్కేంచుకు? యీయయ్యొద్ద డబ్బు బాగా లాగ డాన్కిదే సమయం. (ఊరకుండును.)

ధన——ఆలోచించెదవేమి? వివాసు

ను మన మేడకుఁ దేవలెను జుమి నేఁను
నీకు వలసినంత ధన మొసంగెద నెట్టులో శ్రమపడుము.

స్వామి——అయ్యా! మఱాయన్నంటాఁడు గాఁబోలు నే నెలాగ తెత్తం?

ధన——దానికి నేనీ యాలోచన చేసి యుంటిని. మహారాజునకుఁ గొంత సొమ్మివ్వవలసి యున్నది. ఆధనము కాతఁడు వచ్చినప్పుడు నేనేదో యొక వస్తువాయనది గైకొని నీకిచ్చెద. అద్దాని నీవి పెరటిదారిం గొంపోయి యా చంద్రానన కానవాలుగఁ జూపి యామెను దీసికొని రమ్ము.

స్వామి—(చంక లెగరవైచుచు) అమ్మ! యిది మాబలే యుపాయమండీ.

ధన—కావున నీవు వేవేగ లోని కరిగి మన పల్లకిని బోయలను సిద్ధ మొనర్పుము.

స్వామి—సిత్తం. (అని లోని కరుగును)

ధన—కం॥ ఇయ్యది నెరవేరిన నా
కెయ్యది యింకం గోరం దగిన ♦ దిద్ధర మేల్ మే
లయ్యాతివం గూడి నే మరు
కయ్యంబున నింద్రపదవిం ♦ గాంతు నిచటనే॥

[ప్రవేశము: జయంతుండు.]

భూవల్లభా! వచ్చితిరా? ఇట విశ్రమింపుండు. (జయం—విశ్రమించును)

ధన—ఇదే మీరావలసిన రూక లొసంగువాండ. (అని లోనికరిగి తెచ్చి యిచ్చి) ఇంక మీకంత ధనము ముట్టినట్లే గదా?

జయం— అయ్యా! ముట్టినది.

ధన—(జయంతుని బరీక్షించి) స్వామీ! ఆ మీవేలినున్నది యంగుళీయమే కాదు?

జయం—అవును.

ధన—ఏదీ యొక్క సారిటు చూడనిత్తురా? (జయం—ఇచ్చును)

[ప్రవేశము—స్వామిగాండు.]

బేహాగ్ రాగము—రూపకతాళము.

ధన—ఆహా! ఈ జగానం గాన దీని ♦ కెనయగు దానిన్-సొగసున
నా-యగసాలిని మెచ్చనగు ♦ నగు మొగంబులన్ ॥ఆహా॥

దేవా! నే దీనిం గంసాలికడ కిప్పుడే పంపించి తెప్పించెద.

దీనిఁ బోలుదాని నేను ♦ పూనఁ గోరితిన్- పేరిలునఁ
గాన నో నరాధిపా! కృప ♦ పూని దీనిఁ బంపనింపు ॥అహా॥

జయం—వేగము తేవలయు నా పేరియసి యొక్కతియే య చ్చోటనుండె.

ధన—చిత్తమొక్క గడియే. ఓరీ స్వామిగా! వింటివా? వీరి చక్కెరబొమ్మ యొక్కతియ యక్కడ నుండెనట. ఈ బటువు కొనిపోయి చూపి యొక్కక్షణములో నిటకుఁ దీసికొనిరా

స్వామి—సిత్తం (అని యుంగరము పుచ్చుకొని పోవును)

ధన—అయ్యా! దీని నిర్మించుట కెంత కాలము పట్టెనో. నీకై మీ రెంత ధనము వెచ్చించితిరో.

జయం—నాకా విషయ మంతెగాఁ దెలియదు. ఇది మా పూర్వులు చేయించినది కాని నేఁ జేయించినది కాదు.

ధన—అట్లనా! ఆర్యా! ఆ పనివాఁడు బహునేర్పరిగఁ బాడ కట్టుచుండె.

ఉ॥ ఉన్నవి రత్నముల్పసిడి ♦ యున్నది భూపవతంసమా! ధనం
బున్నది కాని దీనివలె ♦ నుజ్వలమౌ పనికల్గి యుంపున్ను
నున్న కరాంగుళీయకమె ♦ యుండదు కావున దీనిఁ జేయ నే
ర్పున్న రసజ్ఞుఁడై తనరి ♦ ♦యుండినఁ జాల్క మసాలి యంతియే

జయం—ఔను కాని నాకు తడవగుచుండె.

ధన—ఇదిగో! మాటలోన నేతెంచును. [స్వామిగాని ప్రవేశము] ఏరా స్వామిగా?

స్వామి—అయ్యా సూపించానండి శూచాలోసిత్తుం టే యెల్లాగైనా తమ గోర్కె తీర్చాలని నేననేకం సెప్పొప్పించి తీసుకొచ్చానండి.

ధన—ఏను నాకోరిక తీరినదనుకొనవలసినదే. భూపా! ఇదె మీయుంగరము.

(జయంతుఁడుంగరము తీసికొని నిష్క్రమించును)

ధన—(సంతోషముస) ఓరీ స్వామిగా! నీవు వెళ్ళి యేమొనర్చితివి? ఆమె యేమనినది. నీవు రమ్మనఁగానె వచ్చెనా?

స్వామి—అయ్యా! లేదండి. అమ్మో! అలాగొత్తే యింకేఁవండి. నేను బోయీల్ని పల్లకీని తీస్కెల్లి నిలపడగాన ఓయబాబో అదేంయిటే లేడిపల్ల బెదురుద్ది సూశారాండి అలాగే బెదిరి నిల్సుందండి నోటమాట లేక అప్పుడ్నేనమ్మా! బయ్యం లేదండి మీపెన్మిటిగారు మాసావుకారుగారింట్లో కాపరముంటారంటండి అందు కోసం మిమ్మల్నక్కడికి తీసుకురమ్మన్నారండి తచ్చునం అని అన్నానండి. అంటే యేనావ్కరేంయిటందండి ఆఘంలంగానే నాయ్న సాలాగో ప్పోరు అని మీసంగతంతా సప్పానండి. యిందండి. యిని నామొగుడొత్తేనే గాని నేరాఁదండి. అప్పుడా వుంగ్రం సూపించి ఆయ్నేయిది సూపత్తే వత్తాదన్నారండి అంటే కొంత సేపాలోచించి మరీ యెక్కండండి పల్లకీ నేతీస్కొచ్చానండి తల్పులేసేసి.

ధన—బళిరా! స్వామిగా! నిన్ను మెచ్చవచ్చునురా కాని ఓరీ! ఈసంగతి, నెవ్వరికిం బయలుపుచ్చకుండ! నాబోయలను కట్టుపర్చితివా?

స్వామి—అమ్మ! (అని గుండెమీదఁ జేయిడుకొని) అంతేనండీ నేపన్సేస్తె మరిగుండా చెరువాండి. ఆల్ల బాబు సొమ్ములాగే తీస్కున్నారేంయిటండి నాల్గురెల్లు కూలి. అక్కడే ఒగేయి యీసంగ

తెక్కుతైనా తెల్సిందంటే మిమ్మల్ని మాశెట్టిగారు లంజకొడుకుల్లా లా బుఱ్ఱత్రెగేయిత్తారన్నానండి. వారికేంయిబాబు సప్పేదాకొరత్తో నన్నారండి.

ధన——సరియే (తనలో) అయ్యో నెమ్మదిని బతిపై సంత కూర్మిగల యెమ్మెలాడి కమ్మపిల్తు సమరమ్మున నన్నుగూడ సమ్మతించునా ? (ఆలోచించి) కానిమ్మిష్టపడనిచో నా ధనాదులు—

స్వామి——అయ్యా ! యింకా ఆలోసిత్తారేఁవండి అన్ని పోతయ్ నడండి.

ధన——(కోపదృష్టితో) ఆ-ఏమిరా ?

స్వామి——అయ్యా! మీకు చింతేగా నింకేవన్నావుంటే నన్నడగండి బాబూ! ఆహాహా! యేమందమండే మందమండి! యీయమ్మని సూడని కల్లెందుకండి.

ధన——అహో! ఇదియా త్వరగా నేనేగి నాకార్యము—

స్వామి——మరిగత్తే వట్టిదే నండి (అను నర్ధోక్తిని)

ధన——ఛీ-మూర్ఖా !

స్వామి——(గుండెలు బాదుకొనుచుఁ దొందరతో) అయ్యో అయ్యో బాబో నాకిత్తానన్నారు గాదండి. తిప్పుచ్చింతరోతిత్తానః అమ్మ అమ్మ మీపనయందని నావొమ్మ—

ధన—ఓరీ! ధనమా? మాకేమి కొదువ? లోనికి రమ్మిచ్చెదను.

(ఇరువురరుగుదురు; యవనిక దిగజారును.)

త్రితీయాంకము—త్రితీయ రంగము.

స్థలము—ధనపాలుని శయనాగారము.

(జగన్మోహిని ప్రవేశించి భీతిల్లి తల్లడిల్లుచుఁ బాడును.)

హిందూస్థానీభైరవిరాగము—ఏకతాళము.

కష్టా! ఏమీ నేని-చోటికిం దేఁ బడితిని-నాకిం-కేదిమార్గంబో-
హా నా కిం-కేదిమార్గంబో ||క||

ఈసుగంధం ♦ బీ సువర్ణం ♦ బీ సిరాజీ-బొమ్మలీ
భూసమాసం ♦ బోసము స్తం ♦ బీ సెజ్జ హాం-బట్టులుగ-నామాన
సం బేచనా ||క||

మోసమో, నా ♦ చేసినట్టి ♦ దోసమో, హా ♦ నాసఖుం
డిసమీపమునన్ ♦ వసింపం ♦ డీ న్వాంత మె-ట్లోర్చునో
అయ్యయో, చయ్యనన్, వ్రియదా, వ్రియ్యదా ||క||

అయ్యో! ఇది పరుని శయ్యామందిరమని దస్పష్టముగఁ దెలుపుచున్న
దే నాథుఁడే నన్నిచోటికి రానంపిన నీసుందరమందిరంబు లెట్లు నివా
సంబయ్యెడిని. ఇదిగో! ఈతండొక్కరుండేలొకో మందహాసమున ని
టు వచ్చుచున్నాఁడు.

ధన—[ప్రవేశించి] ఔరా! నేనూహించినంతకన్నఁ బదింత
లెక్కుడందగ నున్నదే.

సీ॥ సారంగములఁ గేరు ♦ సారంగముల మీఱు
సతివకన్నులు కుటి ♦ లాలకములు
కనకముల హసించుఁ ♦ గనకము న్నిరసించు
నళినాక్షి దేహంబు ♦ నాసికంబు

పవడంబులను మించు ♦ పవడంబులను నొంచుఁ
బూబోఁడికరపదం ♦ బులధరంబు
పున్నాగము భ్రమించుఁ ♦ బున్నాగము నడంచుఁ
గాంత పెన్నిత్రివేణి ♦ గమనరీతి

తే॥ గీ॥ రంభ నెకసక్కెమాడుఁ గు ♦ రంగనేత్రి
యూరుయుగ్మము చూపవ ♦ యూవిలాస
మీ మదాళివేణిమణికి ♦ గాముకేళిఁ
గూడపట్టె జన్మంబేల ♦ కువలయమున.

అయ్యారే!

ఉ॥ దినదినవృద్ధి గాంచుచును ♦ దెంపునఁ బెల్వడుచున్ క్రమంబునన్
గనకపుశైలరాజముల ♦ గండడగించెను దీని మున్నుమ హా!
కనఁగలదొక్కొ లేదొ యను ♦ కౌనున కేమి విపత్తు వచ్చునో
యని తనగైకలోని నన ♦ యంబు గుదించెను చన్నుదోయి యా
మ్మనఁ గదియింపకేను మరు ♦ పోరుల కోరున నేర్తునే యికన్.

జగ — (భయోత్కంపితమానసయయ్యొకండకుగులుముందడి) ఇతఁడేలొకో కులుకుచు నిలిచియుండె. పరమేశ్వరా! మరుద్దేశమునఁ గాదు కదా? దురుద్దేశమునన్నైన యెడల నిరంతంబు మరితంబుల నరి కట్టు పరమాత్ముని స్మరణ తప్ప నరయ నింకొక తెరువు దొరకదు. ఇనీ! పరులహృదయం బెఱుఁగకే యేనిట్లు పరితపించుట తగునే! కావున వెరపుఁ దొఱగి యీతని దరిఁ జేరి నరగుని నాకలతెఱఁగెల్ల నర సెద (పైకి)

శా॥ అయ్యా? యెవ్వరు మీరు?

ధన — వర్తకుఁడను

జగ— అన్నా? నీదు పేరేమి?

ధన— (తనలో) తన! తెలిసి పోని పరులతో చెలియుచున్నదే (పైకి) ఓ యువిద్యా? ధనపాలుఁడందురు సుమీ!

జగ—నన్ను పిన్నలఁ జుట్టుగట్టులం బట్టి యుక్కట్టులఁ కల్ల నుసికి పట్టయి యున్న వారు నా కోర్చని కరుణామూర్తి వేనా?

ఓ సోదరా! తెల్పుమీ శయ్యామందరములఁ రమ్మనిన నా సంగాతి లేఁడేమి? అది యేమియో యిది యంతయుఁ జూడఁ దిక్కువత్రమ్ములలోని నీరమ్ములట్లు నా మనమ్ము నమ్మద లేక యెటుక విధమ్మునునుండె. అయ్యయ్యా! నా కెంగిలింపు నాకలపిధం బాధ్యంతమున్నేగమే.

ధన—మన్మథరాగమనా! ఏల తత్తరపడెదవు? నీవృత్తాంతమెల్ల నీపతిచే నెఱుఁగి తిన్నా! యెట్టి చట్టులఁ బెట్టుచుండె నిన్నారాయం చపట్టి మట్టిపట్టగట్టిగతిమురగలదాని మగండని తలపోసి యట్టికేలకు గట్టిపట్టుపట్టి నిమగనిఁ గెంటరు నెట్టి యూయంగుళీయమును జేపట్టి పల్లెకె బోయలం బెట్టి నా సినకానిచే నాయొద్దకు నిన్ను దేసంపితి. ఇంత వ ఱకు నా చేసిన సేత. మీరిక నీయనుగ్రహము నాప్రాప్తము.

జగ—హా! జగదీశా!

(యని మూర్ఛ మునిఁగి నేలను వ్రాలును.)

ధన—ఓహా! ఈ మందగదన యమందానందమున నాపొందు నొందకింకను దొందర సహించుచున్నది. కానిమ్ము కందు పోవును. నాచక్కరవింటవేటు మని కేసిగ్రహంబు నం జిక్కియున్న యిక్కమలాక్షి కే నొక్కఁడఁ గాక యిక్కడ దక్కువ్వరు? ఎట్టులైన బుజ్జగించి యూ

మెనీ సెజ్జపట్ల నాపజ్జఁ జేర్పకున్న మజ్జీవములు నిలుచునే? (చేరంజని) కమ్మవిన్నుచేసాయకమ్మా! యింక లెమ్ము లెమ్ము. (లేవనెత్తఁబోవును)

జగ—(ఆతురమున లేచి చింతాభయాక్రాంతయై వెనుకకుఁ దగ్గి) అన్నా!

క॥ అంజలి ఘటియించెద నీ
వెంజలి నన్ జంపనేల♦నీ కిది తగునే?

ధన—పలువన్నెల చిలుకకొంతు
నం జలమున నీదగిఁ బ్రో
యం జెలి నను బ్రోవ వీవ♦హా! యిది తగునే॥

—♦ పంచచామరము. ♦—

అనంగుమోహనాస్త్రమా య♦యారె యంచనంగ నిన్
గనంగఁ జిక్కనెక్కజోదు♦కానికస్తి నన్ను ముం
చె నంగనామణీ! ముదానఁ♦జెంతఁ జేరి కౌఁగిలిం
చి నం గణింపకున్న నాదు♦జీవముల్ చనున్ దర్రన్॥

జగ—అన్నా! అన్నా! నన్ను నీ యనుఁగు చెల్లెలిగఁ దలంతువా యా. వెన్నుకన్నపట్టి నిన్నేమియు నొంగర్పఁజాలఁను. నన్ను దయఁ జూడుము. సజ్జనుల తెన్నునం జనుము.

ధన—అకటా! మీనాక్షీ! మీనధ్వజుని సూనబాణములకే నీవలికె మానసివెత నొందుచుండ ములుకులఁబోలు పలుపలుకుల మరింత యలయింతువేల?

హిందూస్థానీ తోడిరాగము: ఏక తాళము.

సుందరీ! నీ♦యందనురాగము♦చెందియున్నన♦న్నుం దయఁజూడవు
మంఁదమారుతముల♦సుందరమె నిలువగ♦మందగగాన♦తొంగళరను♦

జెందక-నా-కుందుమా-స్ప వా♦ సందమా-ఇది ♦ విందుమా-సను♦ జెందుమా॥

జగ — హిందూస్థానీ జంఝూటి రాగము: ఏకతాళము.

అన్నా! తగునా ♦ వల్లెలు గోరఁ గునా ♦ మది-నాలోచింపవే-సు గుణా? అవునా! నీ పాదంబులకు గొల్చు నన్నా?-నా మనవాక్యర్థ-సం బుల వినుమన్నా? నను దయఁ జూడు మన్నా?♦నానాథుఁ కూర్పుమన్నా♦పగదగనా♦డగఁదగదే♦వగనిఁకమా♦నగఁదగదే॥

ధన — ఇందుముఖి! నన్నేమి కల్లు మాటలమాటకం జేయు చుందువు?

కమాసు రాగము: రూపక తాళము.

మందగమన? నీ♦యందము♦చందము♦పొందము♦సందడి జేసెనుగా కందర్పుని♦దోయి♦నగల కన్ను లందు♦నిండు♦సుందరీ? ॥మం॥

జగ — నాకు యిన్నను♦నిను వలయు మాటి♦సీకు నేడు వివేక ముదో శ్రీకుమారు♦ధాటి కార్య♦శేక♦రాక♦నా కున్నై ॥నా॥

ధన — కోమలిగా తిరి? నీ♦కన్యమరునేడిః♦సీమది కరుఁగద♦దేమిగుణో రామ! నీ యధ♦గామ్యాతి మిడి♦కాము♦బాము♦డీర్పవే ॥మం॥

ఇఁక నేనోరువఁజాల. మారునల్లుక నీయధరసుధాగన మిమ్ము.

(అని మీఁదఁ బడఁబోవును.)

జగ — (తప్పించుకొని) అయ్యో! నా మనవి లాలింపవా?

హిందూస్థాని ఖ్యాల్ రాగము: ఏకతాళము.

నీ-మనము♦ గనుఁగొను-మా♦మా♦మగుణ♦మణీ? నను♦వన టను మనుపను♦దగునో♦నగదో♦మిగులఁ♦బగను♦దిగవిడి ॥మ॥ మరిపగ♦గగిగను♦గట్టకట్టె-చెప్పదే-హా! యహా-యహా-యహా॥మ॥

ధన—అరమరలేలను ♦ మరుఁడురుశరములు ♦ చుఱుకు-చుఱుకు మఱి
బిఱ-బిఱఁ-బఱపెను ॥మ॥

మీనసేత్రీ! ఈదీనుని బ్రాణములు గాపాడవా?

జగ—ఓనా భ్రాతా! ఈమానిని మానము గాపాడవా? మానమా ప్రాణమా యధికము? దేహికి మానహీనమే న్యూనము మగవారికన్న మగనాలి కిఁక నుడువనేల?

ధన—కఠిన స్తనీ! నీ మనము కూడ కఠినమేనా?

హిందూస్థానీతోడిరాగము—ఏకతాళము.

తాళఁ♦జాలనే యిఁకఁ♦జాలుఁ జాలునె గో

పాలుని♦బాలుఁడు♦పూల శరంబులఁ

జాలముంచెను♦బాల♦జాలము♦సేయకే♦తాళ♦జాల

జగ—అయ్యా! వెయ్యేండ్లు వేఁడినను నా కయ్యాలించునట్లు పొడసూపవు. పరసతీసంగమమేమి సుఖము? మున్ను రావణకీచకాదు లేమైరో విచారింపుము.

ధన—(కోపముతో) ఓోయజగంధీ! నీన్యాయముల నిఁక నాయెడకుఁ ద్రోయుము.

వసంతరాగము: రూపకతాళము.

విను♦విను♦విను♦నిను-బలిమిని-నైనను-బట్టి-గవసుదనుగా

చనువున నెంతి చెప్పినస్‌♦ఘనవేణిరో♦వినకుంటివి ॥వి॥

అన్న♦మిన్న♦యెన్ని-వేఁడు-కొన్న♦నన్ను♦గన్నులారఁ

గనకుంటివి♦వినకుంటివి♦చననుంటివి♦మననుంటివి ॥వి॥

జగ—(ఏడ్చుచుఁ దనలో) ఈతఁడు నన్ను జంపనున్నాఁడే హా! దైవమా! అన్నా?

నీలాంబరిరాగము—రూపకతాళము.

బ్రాప్తునఁ గరుణ రాదుగా-హా!-నా♦పాప మేమియో
ఆ పరమేశ్వరుఁడైన నేగ♦శోధింపఁ జేయఁడో 1
(దైన్యము నుద్దీపించి) నే-నోపఁ జాలఁ♦బాపు నా వెత♦పాపనాశకా!
ముని-మానస-హంస పు♦ణ్య పురుష సత♦బ్రోవు చేయకే 2
కామాది మున్న♦ సనాగ్ని♦నార్ప రాణ్వరా!
నా పాలి-దైవ-మీవ-కాదె♦గోపబాలకా! 3

ఇఁక నిన్ను నింకో పాపవాక్యములు పలికినఁ గార్యము లేదు. నామానమును జెరుప నీయగ్గిప్పట్టి యున్నాఁడు. మానము నెడఁబాయుటకన్నఁ బ్రాణము నెడఁబాయుటయే యుచితము. ప్రాణమును వదలితినో నాకున్నట్టి నా ప్రాణనాథుని బ్రాణములు పోఁగొట్టిన దాన నగుదును. కాని ప్రాణములు నేనేల తీయవలయు. మున్ను రజనిచరగురుఁడగు శుక్రాచార్యులే.

ఆ.వె॥ "వారిజాక్షులందు ♦ వైవాహికములందుఁ
బ్రాణ విత్త మాన ♦ భంగమందు
జకిత గోకులాగ్ర ♦ జన్మరక్షణమందు
బొంకవచ్చు నఘము ♦ పొందదు" నిజము.

కావున నొక యసత్యము నాడి మాన ప్రాణంబులు రక్షించుకొనెదను. (ప్రకాశముగా) వైశ్యవర్యా! ఏల యిట్లు గ్రహపడియెదవు? నాయందు నీకుంగల మక్కువం దెలియ నిన్ని పలికితినే కాని వేరు కాదు. నిగ్రహాభ్యంతరమునఁ జిక్కియున్న నే నింక నెందు బోఁగలను. నీకోరిక నీవఱకె నెఱవేర్చి యుండుదుంగాని నాకొక్క యాఱునెలల వ్రతముండెను. దాని నెఱవేర్చిన పిమ్మట నినుంగలసి సుఖించెద. క్షమిం

పుము. కనుయూని యీగడవుదినములు గడపుము. చనుము.

ధన—ఒప్పులకుప్పా! ఇప్పటికైన నీకు నాపై కృపవొడమె నంతియే చాలు. నీ చెప్పిన చొప్పుననే వర్తింతు. (తనలో) అబ్బా! ఈయాలునెల లెట్లు పుత్తును. కానిమ్ము. (అని తల యూచి చనును)

తృతీయాంకము—చతుర్థరంగము.

(స్థలము:—కల్లుపాకల సమీపము)

(స్వామిగాడు త్రాగి యాడుచుం బాడుచు ప్రవేశించుచున్నాడు.)

హిందూస్థానీ బేహాగ్ రాగము—చాపుతాళము.

అరె-నాకింక్లోటేంయిటీ-మటి♦నాకు లేందేంయిటీ

నాకాడ నిన్ని సంచు లుండ♦నాకీ నొకేరింయిటీ 1

వహ్వా! యెంత డబ్బిచ్చాడాని నాయ్నా కోమటి.

బలె-ఆడబ్బప్పిస్తా-యింకా♦అన్నిగడిత్తా

ఆ-నాఁడబ్బాడ్దాత్నాడ్లేని♦యైచ్చర్యంతో నుంటా 2

ఐచ్చర్యంవొకటే ఆబ్నానా సాంయి రంగా యింక సూసో నాసోకు నా తమాసా

కొన్నాల్లూర్కుంటా♦గొప్పమేడ గట్టిత్తా

మ-రెనోన్నె మంచి రంగులెత్పించి♦చేయించి సూసొకుంటా 3

ఇంక-దాన్మీద్దూకోన్నా-యింటి♦దాన్నిలిపిత్తా

ఇహిహీ-దాన్మీద్నేపడి నామీదద్పడి♦తెందనాలాడుకుంటా 4

మరి నామేదూనసి తల్లీ సిగ్గొయ్య గొప్పోల్లూరోక

దాన్మీద్కొవై రినా-మాట్లా♦డ్డామ నొత్తేనా

మంచి-పన్మీదున్న పబువుగార్మలె♦పల్కరిం పకూరొకుంటా 5

మరిం కీలాగే వుంటానా? యింకీడెంకమ్మ కల్లు తాగ్తానా? అద్గాకుండా ఛీ యాడాలి సిగ్గొయ్యి అనాది బేడ్డి తాగితే యేంయి గవ్రిం యేం యినిసా అగ్గోయింక నేసూ గొప్పోడ్ని గాదూ, కాబట్టి ఆగొప్పోల్ల మల్లే.

మంచి బరంది తెప్పిస్తా-బలే॰ మాంసం వండిత్తా
అగె-కాంచంకొంచెంయాగి రొట్టెల్॰ ముంచ్కు తింటుంటా 6
బలాగ్రి యీదార్ప వుద్దోగంలో మాతరం శాబా-శాబా-ఇన్‌శాబాస్
మామంచి గవ్రం మామంచి డబ్బు. (తూలుచు కక్కుచు నడచును)

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

చతుర్థాంకము—ప్రథమరంగము.

[జగన్మోహిని కన్నుల నీరు గార ధనపాలుని మేడపైఁ బాడుచుఁ గూర్చుండును.]

జంజూటిరాగము—రూపకతాళము.

అహా! నా♦బహిఃప్రాణమా♦మహీశా-ననుఁ-గనకుంటివహో ॥అ॥
మహారా♦జహాళినా కై♦మహో ర్జి♦వహించితివా ॥అ॥

ఉ॥ మారునిగేరుచారుసుకు ♦ మారశరీర! గుణాకరా! స్ఫురత్
స్ఫారవిచారధీర! ఘన ♦ సారపటీరసుగన్ధగాత్ర! న
స్నేర విచారవారినిధి ♦ నింతగ ముంతువు నామనోహరా!
రార కృపారసంబునను ♦ రాజిలు బారలఁ జేరఁదీయరా!

సీ॥ నిను మాని మొనలేని ♦ ఘనశోకవని-గోన
మనుదాన ననిశంబు ♦ మునిఁగి మున్గి
ననుఁ గానఁ గనులేవె ♦ వినిరావె మనసీవె
చనియుంట ననియాత్మఁ ♦ గినిసి యుంట

నిను తెల్పెదను హార్శ్మశ్రు ◆ మునకేను జనహితు
వును నూర్మికను ఖేత ◆ నునుప నీది
యని పమ్మటను భ్రాంతిఁ ◆ గొని వచ్చితిని గాని
కన లేదిఁకను వేరు ◆ మనము నందు

తే॥ గీ॥ మనసిజాకార! యనఘ!, నా ◆ యనుఁగు ఱేఁడ!
వసతి! నీవగ్నినుఱుకుమ ◆ న్నను నుఱికెద
మునుఁగు మన్నను నీటను◆మునుఁగుదు నిఁక
ను నితర మెదియొనరుపుమ◆న్నను నొనర్తు

అమ్మో! మూర్ఛ నొందుచుంటి. దైవమే తప్పుఁ జూచుచున్నప్పుడు నానెచ్చెలి యేమొనరుపఁ గలఁడు. హా! వైకుంఠనాథ!

సీ॥ లలిఁ బ్రోవ నీయమా◆లయము వేదాయమా
న్యాయమా శ్రేయమా◆మ్నాయరక్ష!
తెలుఁపవు కూర్మమా◆తొలినాటి కర్మమా
మర్మమా ధర్మమా◆కూర్మవర్య!
పగబట్టి నింతనూ◆పయి నీకు పంతమా
యెంత మా యంతమా◆నంత పోత్రి!
ననుఁ బ్రోవ భారమా◆నావల్ల నేరమా
వైరమా నామొ రమా◆పతి నృసింహ!

తే॥ గీ॥ వామఁ బోషింపుము వామన!◆ప్రమదఁ బ్రోవ
రా పరశురామ! రామకై◆రమ్ము రామ!
కృష్ణవేణిని బ్రోవరా◆కృష్ణ! ప్రోవు
బుద్ధిమతిని బుద్ధ! కలికిఁ◆బ్రోవు కలికి!

ఉ॥ నేఁటికి నాలుమాసములు ♦ నిండఁగ నుండెను గాని నాథుఁ డి
ప్పాటికి వచ్చుజాడ కను ♦ పింపదు కాయలు కాచె నేత్రముల్
వాటిలు మానహాని తెల ♦ వాఱిన వైశ్యునిచేత శ్రీహరీ
యేటికి రిత్తకోరికలిఁ ♦ కేటికి సౌఖ్యము లేటి జీవముల్

వేఱెద్ది యొనర్చుటకు నుపాయమ్ము తోఁచకుంది. ఏమి చేయుదును? నాకింతయే ప్రాప్తమని నాజీవంబులు వోనాడుదాన అయ్యో! విధి యీ చెఱసాల నంతమొందునట్లు నానుదుట వ్రాసెఁ గాఁబోలు

కం॥ కట్టా! తెచ్చినధనమును
గుట్టుగ వెచ్చించకేల ♦ గుట్టణి రవికిన్
గుట్టితిఁ బో దాసను నీ
కట్టేఁడికిం జిక్కనేల ♦ కర్మము గాదే.

చెల్లఁబో! "బుద్ధిఃకర్మానుసారిణి" యను నుడివి నిజముగాదే మఱియు

కం॥ పూర్వపు జన్మమున నెవరి
గర్వంబున నొడలెఱుఁగక ♦ గారించితినో
సర్వము సమముగఁ జూచెడు
సర్వేశ్వరుఁడేల విడుచు ♦ సాధింపక నన్.

(ఆలోచనాన్వితయై) ఈవణిజుఁడు నన్ను వంచించి యిటకుం గొనివచ్చుటచే వీనిఁ దిరుగ వంచించుట యొక పాపకృత్యము కాదని నాకుం దోఁచెడిని. కావున నేనీరేయి నొకనిచ్చెన నాధారంబుఁ జేసికొని యీహర్మ్యమును వీడి చనెద. పిమ్మట నాపాలిట్లున్నట్లగు. అకటా! యింక నామోహనాకారుని నామనోహరుని ముద్దుమోమును జూచు భాగ్యంబు నాకు లేదు. హా! జీవితేశ్వరా! మనకు నేటితో సరియా. (మూర్ఛనొందును.)

[ప్రవేశము:—జయంతుఁడు విలపించుచు.]

సీ. హా! జగన్మోహినీ! ♦ హా! జగన్మోహినీ!
హా! యిందువదన! యెం ♦ దరిగినావె
హా! జగన్మోహినీ! ♦ హా! జగన్మోహినీ!
హా! చకోరాక్షి! యెం ♦ దరిగినావె
హా! జగన్మోహినీ! ♦ హా! జగన్మోహినీ!
హా! శుకవాణి! యెం ♦ దరిగినావె
హా! జగన్మోహినీ! ♦ హా! జగన్మోహినీ!
హా! హంసయాన! యెం ♦ దరిగినావె

తే. గీ. హా! జగన్మోహినీ! మనో ♦ హారిణీ! సతి
అకటకట! నన్ను వీడి యెం ♦ దరిగినావె
హా! జగన్మోహినీరాణి! ♦ హా! సుగాత్రి
అయ్యయో! నన్నుఁ బాసి యెం ♦ దరిగినావె.

మానినీ! నేనానిగిలిన రూప్యములు కైకొని మనోహరంబగు కాసార ప్రాంతముం జేరి నీవు కన్పడమి నీకై వెదకి వెదకి వేసారి యబలవగుటచే నీవీయూరు విడిచి యెందును బోఁజాలవనియుఁ బరుఁడెవ్వఁడో నీసుందరవదనారవిందము గని మరుబారిఁజిక్కి యేదేని ఘోరకృత్యము గావించి యుండవచ్చునినియుఁ దలంచి యీయాయానుమానముల నుండియు నున్మత్తుని రీతినీ పట్టణమంతయుఁ గలయ వెదకితిని. కాని నీవు చిక్కవైతివి. ఇంక నెట్లు నా మేనఁ బ్రాణంబులు నిల్చువాఁడ. మరియు మఱతు మన్నను మఱపునకు రానిని నిన్నెట్లు మఱతును.

తే॥ గీ॥ వసుధఁ గస్తూరి చంపక ♦ కుసుమములును
హంసశుక పిక కేకను ♦ లాది యైన

పక్షులును సుధాంశుండును ♦ వరలుచుండ
మగువరో! యెట్లు నే నిన్ను ♦ మఱువఁ గలను॥

అయ్యయ్యో! దేవీ! నీసౌందర్యము నే నెంతని వర్ణింతును!

సీ॥ పురివిప్పియాడెడి ♦ పులుఁగో తుమ్మెదగుంపో
విషధరమో చెలి ♦ వేనలి కొప్పో
పతకాలఁ దాపిన ♦ వజ్రపుతునుకలో
తారకలో నాతివా ♦ గోరులో కో
భద్రకుంభములో పూ ♦ బంతులో మేలి ల
కుచములో కోమలి ♦ కుచములో కో-
పుటముపెట్టిన యట్టి ♦ పుత్తడిబొమ్మయో
తొలుకరిమెఱుఁగో తొ ♦ య్యలి యొడలొకో
తే॥ గీ॥ యంచు భ్రమను జెందించెడి ♦ యవయవముల
నొప్పుచుండును గాదె నా ♦ యువిదమిన్న!
నా మనోహారిణి! రమణి! ♦ నా వెలంది!
నాజగన్మోహినీరాణి! ♦ నా లతాంగి!

ఉ॥ మేలగు కల్పపూవులను ♦ మించును గాంచనమున్ బరిశ్రమన్
జాలఁగ కూడఁబెట్టి భువిఁ ♦ జానను గీర్తి గడించుకొంటకై
మేలని యందఱున్ దనను ♦ మెచ్చఁగఁ జేసియు మందబుద్ధినై
పాలమునందుఁ గష్టముల ♦ బొల్పుచు మంచును వ్రాయఁజేతులె
ట్లాడెనో మానసంబు నెటు ♦ లొప్పనెనో కద ధాతకయ్యయో!

(అని జగన్మోహిని యున్న మేడయుగుప్పై మూర్ఛనొందును.)

[జగన్మోహిని మూర్ఛనుండి లేచి]

హిందూస్థానీ తోడిరాగము: రూపక తాళము.

ఎన్నఁడు నా-కన్నులార ♦ నినుఁ జూతు-సన్నుతాంగ!

కన్నన నిన్నుఁ జూచు భాగ్య♦మున్నదో లేదో యెఱుంగ 1
నా-కన్నతండ్రిఁ బాసి మన♦యున్నతస్థితులెల్ల బాసి
బన్నముల నొందిన నీ♦వున్నఁ జాలుననుకొంటిని 2
ఎన్నరాని కష్టముల♦నెన్నియైన నోర్చియుందు
నిన్ను నన్ను వేరుపరచె♦నన్న! దైవమెట్టులోర్తు 3
పున్నెమెంత గొన్నవాఁడొ నా♦యున్నరు లధర్మరీతి
సన్నుతిచరితల నేచఁగ♦వెన్నఁడైనఁ బ్రోవఁడయ్యె! 4

ఇఁక నేనేమి చేయుదును? నేనీ యాఱుమాసముల నుండియు గడియల లెక్కించుచు ప్రతిమను మిషచే నానాథునకై పరితపించుచుంటి. మఱియు నీరెండుదినంబులలోను నాసద్ద్రవ్యమంతయు వ్యయపర్చి ఋణగ్రస్తుని జేసి పెక్కులు దానధర్మములు చేసితిని. కామాంధుండై యొడలెఱుఁగక నేఁ జేయుమన్న కార్యమెల్లను జేయుచున్న యాతఁ డింక నన్ను విడుచుటకల్ల. నామనోనాథు గనుగొనుటంతకన్నకల్ల. అకటా!

ఆ॥ వె॥ మ్రాలిగెడి సృగాల♦మూర్ధంబుపైఁ దాఁటి
ఫలము పడినయట్లు♦తలఁప మాకు
కష్టములపుడును♦ గాని నొందుచునుండఁ
గలిగె నీ వియోగ♦కష్టమింక॥

ఆ॥ వె॥ ఇనుము గూడుకతన ♦ ననలునకును సుత్తి
పోటు లను నామె ♦ త వలె భువిని
నన్నుఁ గూడను గద ♦ నా నాథ నీకిట్టి
దుఃఖ మబ్బె నేన ♦ దుష్టురాల

(వామనేత్రం బదర) ఆహా! శుభప్రయాణములం దెలియఁ జేయు నా వామనేత్రం బేటికిట్లదరుచుండె. నాకు నాకూర్మిమేనిఁ జూచు భా

గ్యమబ్బునా యేమి? పట్టిది. పరులెట్లుఁగని కష్టములఁ బడియున్న న న్నతఁడు చేరుబెట్టు? ఇఁక ప్రియాణమా మానము నిశ్చయించుకొనిన దేకదా.

తే॥ గీ॥ మానమును గాచుకొనను హా ♦ రక్షమును పీడి
యడవులను జేయవలయుఁ బ్రియాణము లేక

ఏమిది? యింతలోనె నాదక్షిణనేత్రము నదురి నాగ. ఇఁక నేమున్నది

అందనేకము లిములు ♦ నొంటెనుచుఁ
దలిపడిని దక్షిణపునేత్ర ♦ చలనమకట!

ఎట్టికష్టములైనను సరియే యనుభవించుదానఁ గాని యిట్టి కట్టిడియిం టనుండనోప. హా! ప్రాణేశా! నాకై పరితపించుచు మీరెందేనిఁ బ్రా ణోపవేశమొనర్చితిరా లేక జీవములతో నుంటిరా? (చింతించును)

జయం—(మూర్ఛ తేరి) హా! మత్ప్రియసఖి!

మ॥ కదియన్ జంద్రుని రాహువేగుచునువే ♦ కాన్పింపనీమోముతా
నిదియా బింబము లేక యయ్యదిరుయం ♦ చెంతో వితర్కించిన
వదనంబందుఁ గళంకమూగయమిఁగా ♦ వానిన్ బట్టఁగా నేగు నా
వదనంబున్నను వాఁడనే మగుడ నా ♦ భాగ్యంబు నాకబ్బునే.

అయ్యయ్యో! నాయట్టిహీనునకా సియట్టిసుగుణసౌందర్యసతీమణి లభించుట!

శా॥ ఆలీలన్ నిను పీడి రామిఁ గని కా ♦ యంబెల్ల కంపింప న
న్నేలా యొంటిగఁ డించి పోయితివి భూ ♦ మీశాత్వరన్ బ్రోవవే
"యాలస్యా దమృతమ్ విషమ్మ" నెను వ♦త్రైకసం దలంపంగ దే
యాలిం బాసెనుసంతనిర్దయుఁడనే♦యయ్యో! యెటుల్ పోదునం
చాలాపించితో దూఱితో విసిగితో ♦ యచ్చోటులం జూచితో

జాలం బొందక నిన్ను పీడితినిగా • చానా! జగన్మోహినీ!

జగ—(ఆలకించి) హా! యేమిది? ఎవ్వరు నన్నుఁ దలంచు చుండిరి? నిజముగా నాకన్ను వినంబడియునా లేక భ్రమయుచుంటినా? అట్లు గాదేని మఱుఁగుననుండి నా వాక్యములాలించి పరుఁడెవఁడయిన నిట్లె మానసక్షోత్యమునకొపక్రమించెనా? అట్లానర్పుటకును నా నామ మెట్లుఁగనెను? ఆతఁడు దగ్గైనక్షుఁడేనామీఁదిబాళిచే నన్ననవరత ముకాచియుండి నిట్లాడుచున్నాఁడా? ఎవ్వరైన నేమిచూతం. (అని క్రందిక తొంగి చూచుచున్నది.)

జయం—జగన్మోహినీ! జగన్మోహినీ! నిన్నీజన్మమున నిఁకఁ జూతునా!

జగ—ఆహా! యింకను సందియ మేమి? నా భాగ్యవశమున నేఁడు నా ప్రాణేశుఁడచ్చోటకేతెంచె ఇఁకనన్నుఁ బోలు ధన్యలెవ్వరు. నే నెట్లీయనతో సిపుడు సంభాషింపుదు? కానిమ్ము నేనొక కమ్మవ్రాసి యీయనపక్కడఁ బడవైతు. (ఒక చీటిని జయంతునిమోలఁ బడవై చును.)

జయం:—(సంభ్రమమునఁ జీటిని గాంచి) ఇది యేమి! ఇచ్చోటకు బ్రాబు చ్చోటనెవ్వరు బారవైచిరి. ఈమేడ నుండి తప్ప మరియొకచో టనుండి యిచనచ్చుటకేమియు నాధారములు గనుపింపవు. (పైపైఁ జూచి జగన్మోహినినిదిలకించి) ఎవ్వరీవనిత? ఇందున్న నను గ్రిందుప ర్చువదనంబున బొమ్మంబులూర నిట్టూర్పులతో నిట్లేలాకో విచారిం చుచున్నది. చూడఁజూడ లావణ్యాహారిణివలెనే కాన్పించుచున్నదే! నిక్కమా లేక కలయా? నిరతమా మోహనాంగినే తలంచుచుఁ బ రితపించుచున్న నిరతరు శేశయనయనయయినను నాకన్నుల కిట్లు కను

పించుచుండెనేమో యదనిశ్చయించుకొనను నాకుఁ దోఁచకుండె.

జగ—ప్రాణేశా! పడరానియిడుములు మీకుఁ గల్పించిన జగన్మోహిని యియ్యదియే.

జయం—(పులకాంకితుఁడై) ప్రాణేశ్వరీ! నీవీసౌధమునను౦టి వెట్లు?

జగ—మనోహరా! మీకనుఁగప్పి మీరత్నాంగుళీయకముం జేఁబట్టి నాకానవాలుగాఁ జూపి యీవణిజుఁడు నన్నునువంచించె. నాఁడు మొదలు మీరాకకై వేచియుంటి నేఁడది సఫలమాయెను.

జయం—ఔరా! లోకమెంత విచిత్రమైయున్నది!

ఉ॥ భామినులొంటిమైఁ దమకుఁ బాపవశంబునఁ గంటఁ బడ్డచో
భూమిని, దుష్టకోరికలు పుట్టి యధర్మమటంచు నెంచకే
కామశరంబులన్ దగిలి గర్వమదంబునఁ గన్నుగానకా
భామల మిక్కుటంబులగు బాధలముంతురు దుర్మతుల్గటా!

ఇట్టి నీచులు వరలువలను సుందరులగు మందయానల మానప్రాణంబులు దక్కునా? ఓరీ! వైశ్యా! “అతిపినయం ధూర్తలక్షణమ్మ”ను నుడి నీయెడఁ బొడకట్టెనురా?

జగ—నెచ్చెలీ! గతజలసేతుబంధమేల? ఆయుత్తరము నరయుఁడు.

జయద—(చీటివిప్పి)

తే॥ గీ॥ నాథ! యీనిశీథమున నీ సౌధమునకు
నిచ్చెనను వైచి క్రిందికి వచ్చెదాన
నొరులకంటను బడక యీ యూరువిడిచి
పోవుదము సుఖప్రదమైన తావునకును॥

కాన మీఁరీ తిన్నప్పఁ బన్నుండి యుండుఁడు"

చెలీ! ఇద చక్కని యుపాయము నేనక్లే యీప్రదేశమునఁ బరుండెద. నీవు నీజాగ్రత్తమై నుండుము. పొమ్ము. ఏలయన,

సీ॥ మనబాధలను గాంచి♦మనమున నెనరుంచి
యసలదిశ్మలు చూపెఁ♦గినిసి గినిసి
కార్యంబు గానమి♦కటకటంబడి మొగ
మెట్టినొపర్యంత♦మ్మెడ్చి యేడ్చి
ఛాయపుంజపుబంట్ల♦జాబిల్లికడకు వే
మనవార్తలెఱిఁగింపఁ♦బనిచి పనిచి
పక్షులనాదిగాఁ♦బనిమాన్పి గూండ్లకుఁ
గోలాహలంబెచ్చఁ♦దోలి తోలి

తే॥ గీ॥ కమలముల మోదమును నీటఁ♦గల్పి కల్పి
ఎంకటని లోకమున వ్యాప్తి♦చేసి చేసి
సుజనుల యెదను దుఃఖంబు♦చొన్పి చొన్పి
శోకబాంధవుఁడీగను♦లొఁగి లొఁగి॥

(తెర వ్రాలును.)

చతుర్థాంకము: ద్వితీయ రంగము.

[మేడకు నిచ్చెన చి జగన్మోహిని కూర్చుండును.

జయం — తిన్నప్ప బన్నుండును.]

బల్లి — [ప్రవేశించి] అరరె! యీ కోంవటోఁడెంత కొవ్వెక్కి-న్నాఁడో గాని అమ్మ! అమ్మ! బంగారు చామాన్లూ యెండిచామా

న్లేనంట దానమిచ్చేస్తాం ఇంకా యీఁ డింట్లో యెంతచోన్నుందో ఎళ్లాగెనాసరే యీగోడ ల్దడిమి కన్నంవేసి యెక్కోఁ-లాఁ దూస్తేఫ్రంద నాతమాసా (తెడుముగా నిచ్చెనతగుల) అబ్బా! యిదేంయిటా? (చేతితో స్పృసించి) ఏంటిది ? నిచ్చెన్లాగుందే. ఆఁ-నిచ్చెనే. ఇక్కడెం దుక్కౌశారో? కొంపతీసినన్నట్టుకొంటానికేమో? ఛీ-ఛీ నన్నెపట్టుకొంటం. ఈల్లు గాదు తిరుమూర్తు లావాలి హెహె అంటే ఏదోపారపాట్లో ల్లిక్కడమర్చిపోయారు. ఇది నాకు సాలాబాగుంది.

(అని మెల్లఁగ నిచ్చెన కెగఁ బ్రాకును.)

జగ—ఏమిది? నిచ్చెనమీఁదికి మనుష్యుఁడు మెల్లఁగ నెగ బ్రాఁకు శబ్దమయ్యెడిని. వేరెవ్వరై యుందురు ? నాయాలస్యముచేతో ర్వకే నాప్రాణనాథుఁడే యిటు వచ్చుచుండెఁగాఁబోలు? (మెల్లఁగా) ప్రాణేశా !

బల్లి—ఓరి నాయెన్నా యిదేంటి? (అని నెమ్మదిగ దగి) ఇదేం టో పామేశా అంట యినబడ్డేంటి నేనేం పామేశాను.

(అని యాలోచించుచు నిలచును.)

జగ—పరులు వింతురని కాఁబోలు నానాథుఁడు పలుకకుండె (అని క్రిందికి దిగి వచ్చి) ప్రాణేశా ! పోవ్రుదము సపువ్రము.

బల్లి—అమ్మ బాబో యిదెవత్తో కిందికి దగొచ్చినది మంట దేంటి పాడేశా పాడేశా అంటదికూడాను సరే నే నొకటనుకొంటే దేఁ వుఁ డింకొకటనుకున్నాఁడు. పోనీ మంచి పెళ్ళి దొరికింది దింతేచాలు. దీన్తిస్కెల్లి పెండ్లాడ్తా.

(అని వాఁడు ముందు నడువ జగన్మోహిని వెంబడించును.)

చతుర్థాంకము: తృతీయరంగము.

[స్థలము: అరణ్యము. ప్రవేశము: బల్లిగాఁడు, జగన్మోహిని]

యదుకులకాంభోజి రాగము: ఏక తాళము.

బల్లి—సిక్కింది, ♦సిక్కిందు, ♦సక్కనిపిల్ల-వవ్వా♦సిక్కింది-బలే
సిక్కిందు-నాకు-దక్కింది, సిక్కింది-ఒక్కతెపిల్ల ||సి||
మక్కువతో♦నొక్కసారి♦సెక్కిలి♦నొక్కనచాలు ||సి||
మండగింపు మగుపుంచే♦దండసకు-అయ్యో ♦ ఉండజాల- నే♦నుండ
జాల♦దండవైపు బెట్టెదీని♦అండను నే♦నుండెదను ||సి||
పలుకరింపబాల నాపై♦యలుకనేమొ నవ్వ.♦ సిలుకనేమొ-మేల్-
సిలుకలకొల్కి-వవ్వా-మరునిపూములికి- హాహా♦ పలుకరింపకున్న
సకే♦కల్కిని నేఁగూడెదను ||సి||

(అని జగన్మోహినివైపు తిరిగి తిరిగి దొంగచూపులు చూచుచు లోలోనఁ గులుకుచు నవ్వుచున్నాఁడు.)

జగ — తెల్లవారుచున్నదిగదా! ఇప్పటికే కడుదవ్వు నడిచితిమి. ఆయాసమున నిలఁగ గాళ్ళాడకున్నవి. ఒక్కింతసేపిచట విశ్రమింపనా నాథు వేఁడెద మనోహరా! (యని పరికించి భయమున) ఇది యేమి వింతవనము? అయ్యో! దైవమా! యేల యిట్టి కష్టముల పాల్జేయుచుంటివి?

తే॥ గీ॥ మానిజబాధలు తప్పించి ♦ ప్రాణనాథు
నప్పగించితివి కృపచే ♦ నంతెచాలు
దైవమా యని మనమునఁ ♦ దలఁచుచుండ
నన్ను బ్రోచితివి యీ ప్రాణ ♦ నాథుకడను.

(ప్రకాశముగా) ఓయీ॰ నీవెవ్వఁడవు?

బల్లి—నేనా యిద్గో నేనేనా యేళానుగాను అదేంటి పాడేళా నుగాను.

జగ—(విచారగ్రస్తురాలై) అక్కటకటా! వీఁడిట్టి పాపపుప ల్కులు పల్కుచుండె.

బల్లి—యేంయిటి దొంగ మొగమెస్తున్నావ్? ఇద్గో సూడు నే నూ దొంగోడ్నే నాదగ్గిర సాగుతియ్యనుకొన్నాఁ వేంయి నీయేసాలు?

జగ—అయ్యో! వీఁడు దొంగ ననుచున్నాఁడు వీని నెట్లు త ప్పించుకొందు?

తే॥ గీ॥ వీనిచేఁజిక్కియుంటి నే ♦ వీలు తప్పి
కానఁగా రాని కటికిచీఁ ♦ కటని వీఁడు
కానకరయి తెచ్చె నన్నన ♦ మాన పరుప
మానహానికంటెను మేలు ♦ ప్రాణహాని.

(ప్రకాశముగా) -చోరా? నన్నిటేల కొనివచ్చితివి?

బల్లి—ఆంయ్ నేందీస్కొచ్చాను పాడేళా నడంతే సర దా నబ్బ సిగ్గోసిం డబ్బెప్పుడ్పడ్తే అప్పుడె దొరుకుద్ది పెళ్ళెం వెప్పుడు దొ రుకుద్దని కోరుకొన్నదా న్నిడ్చిపెట్టం మంచిది కాదని నన్నే యీలా గంటావ్. యేంయినీ ఒగలాడి తనం.

జగ—(తనలో) హరి హరీ! మనోహరా! నీనారి నొకనీ చుఁ డిట్లాడ సహింతువా?

ఉ॥ నీచుని నిన్నుగాఁ దలఁచి♦నేను విమూఢత వెంటరాఁగ న
న్నేఁచుచు నుండె వీఁడిచట♦నీవట నిద్రనె యుంటివో కటా!
లేచితొ లేచి నన్ను గన♦లేమికిఁ జింతిలుచుంటివో యిఁకఁ

వేచియె యుంటినో యచట ♦ వేగుచునుంటివో రానటంచు నే॥

ఓ సూర్యచంద్రాది గ్రహంబులారా! బృందారకులారా! మీకైనం గరుణలేదా?

చ॥ అడలుచునున్న నన్ను గని ♦ యాత్మకరంగక యుంట పాడియే
యిటేవరు కోరుకోర్కులని ♦ యెల్లపుడున్నము కొల్చెదఁ గదా
పుడమిని నిక్కవేప నను ♦ బోవిడుటేటితలంపు వేగ నా
యకుడయనిక్కైన నాయునికి ♦ యిప్పుగఁ జెప్పరె ప్రోవఁ జూడరే.

బల్లి—ఆలోసనేంటికీ నేసందగాడ్నిగానసా నాకన్నసక్కనోడి లోకంలోఁ గాదుగందా మరీ లోకంలోఁ దొర్కుఁడు. ఈఆలస్సెం వెందుకు మరదలపిల్లా?

జగ—(తనలో) ఔరా!

తే॥ గీ॥ తాము యున్నటనెక్కుడు ♦ తమ్ముమించి
స్త్రీవాదలు భువిలోనఁ ♦ బుట్టలేద
టంచు మంచిచెడ్డలనేమి ♦ యెంచకుండ
మసలుచుందురు గాదె దు ♦ ర్మార్గులిలను.

హిందుస్థానీకమానురాగము—ఏకతాళము.

కాలుచీఁకటేని-గాసరాసపుడు♦ కాంతారమునకుఁ గొని తెచ్చి
నను-గాంతారమునకుఁ గొని తెచ్చి♦మారసుఖము
గోరమీర గడితను♦జోరానన్నిటులఙ-ఓరీ-చోరానన్నిటులఙ 1

బల్లి—నేస్టసోపు చ్చాసంటావేంయి? యెక్కడ్నేర్చుకొన్నావి సెం. బలే బలీ.

యమునకులకాంభోజి రాగము: ఏకతాళము.

పిల్లా పిల్లా సీ చక్కని పిల్లా-నా-మరదల పిల్లా-ఒల్లంతయుఁ

బుళ్ళుమ్యోను♦గళ్ళు నిన్ను గాంచఁగానె♦అల్లమరుఁడు♦కొల్లలుగను♦
విల్లు వంచి♦జల్లఁబూల ||పిల్లా||
అల్లరిసేయకయె నాకు♦సల్లని నీకౌఁగిలిత్తె
కల్లుముంత తెచ్చి నీ♦కాళ్ళకాడఁ బెత్తాను ||పిల్లా||

ఇద్గో యెలాగుంటదనొ్కన్నావ్. మరిమరి సెప్పడం వెందుకు.

(గుటకలు వైచును.)

జగ—(తనలో) అకటా! శ్రీహరీ! పీఁడు మఱింత పిచ్చి పెరుగుచున్నాఁడే? ఏమిసేతును? భయపెట్టిన నేమగునో చూచెద.

పల్లులూడఁ బెరికించెదఁ జూడుమ♦చెల్లుసంచు నిటు ప్రేలెదవు

బల్లి—ఊం ఊం యేంటి? (అని పైఁ బడఁ బోవును.)

జగ—(తప్పించుకొని దూరముగాఁ దొలఁగి) హా! కృష్ణా! నందనందనా!

త్రుళ్ళియాడు బెదరించిన మానఁడు♦అల్లరిపనులకటా!

బల్లి—పల్లుదెచ్చి యెట్టననా♦పల్లులూడ బెరికిత్తావ్

జగ—హరి హరీ! (అని చెవులు మూసికొనును.)

బల్లి—లేక♦కల్లుదెచ్చి (అని మీఁదికురుక నుంకించును)

జగ—చీ దుర్మార్గా (అని తప్పుకొను.)

బల్లి—ఆం యింతే యిద్గో ♦ కల్లగాదు యీడ్గొంగోడబద్దాలాడ్తున్నాఁడనొ్కంటావేమో చేతిలో చెయ్యేత్తా

జగ—ఛీఛీ నీచా నన్ను ముట్టరాకుము దూరము పొమ్ము.

బల్లి—మరాలాగన్నావంటే యిడ్డీ మీద బత్తా నీకు పేమ రావాలనూరొ్కన్నా

కల్లగాదు-నీకు-పల్లు♦కొల్లల్గాఁ దెచ్చిత్తా ||పిల్లా||

నాకులేకుండానే నీకు పెత్తే సరిగందా

జగ — హా నాథా! ఇంకను సనాథముఁ బాలించవా

చ॥ అడవికిరమ్మని వచ్చి యిటు♦లక్కట! చిక్కులు వెట్టి నీసిగ్గో
వ్వడఁచు మడంచి నన్ను గృప♦నారయుమిష్టముగల్గ లేదయా
యుసుపతికాంతి ఫుంజసుల♦నుక్కడగించెసు మోము చూపునే
విడిచెద జీవముల్ గనిస♦సమ్మట సయ్యదియైన వల్లభా!

ఇట్లడలుటకన్న నీనిఁ దొలఁగించు మార్గమరయవలయు. (అని కొంత యాలోచించి) కానిమ్మిట్లు చేసెదను. (ప్రకాశముగా) ఓరీ! మీరెం దరన్నదమ్ములు.

బల్లి — ఆం యిప్పటికి నామీద దయొచ్చింది మరిగంటే యెల్లిగాఁడొకఁడా పుల్లిగాఁడొకఁడు పెద్దెంకఁడొకఁడా సిన్నెంకఁడొకఁడు ఆప్పైని బల్లిగాణ్ణినొకడ్ని, యిందులో యిద్దరేంయిసెప్పను సెరసాల్లో వున్నారు మరింకెంతా కల్సిందరో నీవే సుస్కో

జగ — సరే సీవెంట నేను వచ్చితినా వారును నాకొఱకుఁబోరి నిన్నేమి సేతురో కావున నీవింటికేగి పెండ్లికివలయు సరకులను ముఖ్యమైన చుట్టములను దోడ్కొనిరమ్ము. నేనీ మఱ్ఱినీడనుందును. తరువాత నిక్కడె పెండ్లి [illegible]సుకొందురు.

బల్లి — ఏంయిటీ! నీవిక్కడుంటావా? యేం నన్ను బుట్టలో బెట్టామనే సియ్యాస్తు.

జగ — హోరా? నిక్కము నేనిక్కడ నుందు నీకు నమ్మకము లేదేని నా సీరు [illegible]ప్పెద.

బల్లి — పీ[illegible]దు కేంగి.

జగ—నా పేరు నీవెఱింగియున్న నొకవేళ నేనేగినను నీవు నను(గను(గొన(గలవు.

బల్లి—ఆలాగా అవు సవునేదీ సెప్పు ఊం-తొరగా

జగ—జగన్మోహినీరాణి

బల్లి—యీ పేరాసీ గీసి చూడొచ్చునేమో ఆయమ్మ ముందు నీపేర్సెప్పు.

జగ—జగన్మోహిని

బల్లి—ఏంటీ జ-జ-జ-గ-గ-జగ-జగ-ఏదీ మళ్లి సెప్పు.

జగ—జగన్మోహిని.

బల్లి—ఆం-ఆఁ-అట్టుకొన్నా గన్మో-గన్మో-గన్మోయిన్నా గన్మోయిన్నా-అదేంటీ-జగ-జగన్మోయిన్నా నీవిక్కడే వుంటావా?

జగ—ఆ నేనిచ్చటనేయుందు త్వరితము రమ్ము పొమ్ము.

బల్లి—(జగన్మోయియిన్నా జగన్మోయిన్నా యని పిలుచుచు వెనుకకు ముందుకు నడచుచు నీవిక్కడే వుంటావా యని యడుగుచు వెనుక(జూచుచు పోవును.)

జగ—బళిరా!

తే॥ గీ॥ మంచిమాటలు చెప్పి యొ ♦ ప్పించ లేము
ఇంచుకయు(బ్రార్థనలచే జ ♦ యించ లేము
కాంచిలాతివారలనువం ♦ చించు నియమ
వంచకుల వంచనలచేత ♦ నొంచ(గలము.

ఇప్పటికీ గండము గడచినది మీ(ద దైవమున్నా(డిక(బోయెద.

(చనును.)

చతుర్థాంకము—చతుర్థరంగము.

[మేడయరుగుమీఁద జయంతుఁడు మేలుకొని కన్నులుదెరచి విస్మయమున]

జయం—ఏమిది? భానూదయంబగుచుండె. నన్నర్థరాత్రి లే పెదనన్న నాజగన్మోహినియేమయ్యె? అయ్యో! మానముఁ గాపాడు కొన దృఢనిశ్చయురాలగు నామానినీమణి మఱి యేదైన కష్టసంద్రమున జొచ్చెనా?

ఆ॥ నన్ను నిమసఁ జేమిఁ జేమి ♦ గడియసేవేదికక

నిదురపట్టె లేవ ♦ నుదయమయ్యె

ముదవతి నెచటఁ జైన ♦ ముదమునఁ గొనినాఁడొ

మదమున గవయంగ ♦ మదిని దలఁచి.

(అని యాతాపసరసి) ఇవిగో నాకొమ్మపాదమ్ములు. ఇయ్యెడ మఱి యు నురుచరణములగుపడెడిని. కాన నాయూహ సరియే హా! దంతి గమనా! పాటలాధరీ!

హిందుస్థానీ కాఫీరాగము—చాపుతాళము.

హా! జగన్మోహిని! ♦ హా! జగన్మోహిని!

హా! జగన్మోహిని! ♦ హా! జగన్మోహిని! ॥హా॥

నాకేది తెరువకట! ♦ నాకేది దిక్కు

నాకెవ్వ దొరకుట ♦ నాతి! హెచ్చిక్కు ॥హా॥

ఈమెయిఁ బ్రాణంబు ♦ లెమ్మెయినుండు

నీమ్మనసులరూపంబు ♦ నిచ్చఁ గననుండ ॥హా॥

అడవులఁ బడి యడలు ♦ మనిధాత నుమటఁ
బడవాఁ్రియ నెట్టులు ♦ పడతిఁ బొందుట ॥హా॥

(నిష్క్రమించును.)

చతుర్థాంకము — పంచమరంగము.

స్థలము: — అడవి.

[పెళ్లికొడుకువేషమున బల్లిగాఁడు, మఱియుఁ చోటులు ప్రవేశము.]

ప్రథ — ఓరీ! బల్లిబాబా? యెక్కడ్దారికిందా్రి నీకంత సక్కని సుక్క.

బల్లి — తాతా! ఒరేయ్ కన్నా న్కెల్లానా్ౖరి ఆకోంవటోడింటికి ఆపలంగాపైనుండి పాడేశా అందా్రి యంటే సరేగందా అన్నాని పాడేశానే అని తీస్కొచ్చా ఇద్గో నాపెల్లంవెంతందంగా వుంటదన్కొ నావ్ నన్నుసూసేమందా వరే!

జంజూటిరాగము — ఏకతాళము.

నీవంటియుందగాఁ♦డీ వసుధ లెఁదు లేఁదు నిన్నే పెళ్ళాడ్తానా్ౖరి
ఓరి బల్లిగా నిన్నే పెళ్ళాడ్తానా్ౖరి ॥నీ॥
నిన్నుజూచినదాని♦కన్నుసీమీాదెగాని♦యెన్నటికిపైకిబోదురా
ఓరి బల్లిగా యెన్నటికి పైకి బోదురా ॥నీ॥
పగల్నిన్ను సూస్నట్టి♦ మగువలెల్లరాతిరంత♦పగల్పొందు సుం
దురేగదా ఓరి బల్లిగా వగల్పొందు సుందురేగదా ॥నీ॥

దానికి నామీాద యెంతపేమ యెంతందం అబ్బా అబ్బా.

ఎల్లి — ఓర్బల్లిగా? అంతబాగుంటదిరా?

బల్లి—అగె అగె యింకా సెప్పాలా? దానికి నాకే తగింది వావా.

శ్రీరాగము—ఏకతాళము.

మొగము సూశావంటు ♦ మూర్ఛపడి పోతావు

ఎల్లి—సిరాడి పిల్లముండ్గామొయ్యి యెక్కడ్లే నిచ్చిత్రం మల్లిసెప్పుతావేంటిరా! సిడిబక్కలింకసాల్యాన్నరురా.

బల్లి—అలాగేంయి మరిగో.

జగతిలేదట్టి జవ్వని-ఓరెల్లిగా-జగతిలేదట్టి జవ్వని

ఎల్లి—ఒరేరిగా యిగ్గో యేమిటాయెరక్కపోతే మరీ సెప్పురా? ఏంటూ నాల్లానికన్నా ఎక్కువదేంటూ నీవెర్రుదువ్ గాదూ.

బల్లి—ఆ సూనదిన్నే నెగ్గనూ.

ఎల్లి—మరంకేంటూ దాన్నూసేమరుపొత్తదిరా పగలురాత్రి యేకంగా కల్లెగెసుక్కు వుంటదిగాదా? దాన్తల్లిపిగ్గోయ్య.

రం—బావా వుండా? అయినా సెప్పిద్దు.

బల్లి—ఏంటి సెప్తంటున్నావ్

బంగారుబొమ్మ దాని ♦ రంగూరు సత్తాదు
సింగారమేంపలుకురా ♦ యింకదాని సింగారమేంవందురా

ఎల్లి—ఇపాల్నమ్మాలా? నాయ్నా

బల్లి—మరిజెప్పుతాను.

పిల్లసిచూస్తేను ♦ కల్లాకు నిదిరాదు
ఒళ్ళెల్లా వుళ్ళు బమురా-ఓరన్నయా-ఒళ్ళెల్లా వుళ్ళు బమురా

రం—ఓరన్నయ్యా దెయ్యం వేంయిటో? తొరగా సెప్పు.

బల్లి—యెహేః అగ్గాదాఁ సాలా అందంగా ఫ్రంటదంశేసీ

ఎల్లి—సల్లే సూద్దాగ్గూదా సహ (మఱ్ఱిని సమీపించుచున్నారు)

బల్లి—ఇగ్గో సారె మీరంతా మాతఁ అల్లరేసేయకిక్కడ కూకోండి నిచ్చబ్దంగా వుండాల్సుమీ సిలుస్కోత్తా మీరల్లఁగాన్నేశారంటే పిల్ల బెదిరిందన్నమాటె (అని మఱ్ఱిచాటున కరిగి) ఒలే పిల్లా యిగ్గో యగ్గంశేసీ మరేంటీ (అని యసూయతో) ఛీ నీయమ్మసిగ్గోయ్యా నీపేరేనాకు రాదే. ఊఁ-అమ్మోయ్ మర్చిపోయ్యానే ఏమే యిగ్గో యెక్కడున్నావ్ నాచుట్టాల్ని తీస్కొచ్చా (తనలో) ఏంయిదీత్తల్లీసిగ్గోయ్యా యెక్కడికన్నా దాంటిందేంటీ ఆఁహా సన్ను సూసంత వగల్నేసింది మాఅందర్నీ పాఱిగండి బేగీఅంది యిప్పుడుగంటే నన్నొదిలేత్తదీ లేదిక్కడ్నాశో ఆసికాలాడ్దామని దాగుందెక్కడో గట్టిగా కేకేత్తా (బిగ్గరగా) పిల్లా పిల్లా (కోపముతో) ఓహో యిలాగైతే మర్నీకూనాకూ సరిపడదుసుమీ ఆ జగడఁవొత్తది అన్నట్టు జగ-జగ-ఛాయేంపేరెహెః బేగీరాదు జగ జగ-ఏదో గన్మోయ్యుండాలే గన్మోయ్ని ఆఁ-ఆఁ-జగన్మోయ్ని ఇగ్గో నేనే లేవత్త బయ్యంలేదు రా నేపాడాళొగ్గాను ఇగ్గో నాపెళ్ళి తోగ్గారా.

ఎల్లి—ఓఱ్ఱారా తోంగా మూత్రం దాటపోద్దె ఆబావనయ్యా నాల్గంట్లకే అన్నాఁడు.

బల్లి—ఇగ్గోగా మిమ్ములిని సూసి సిగ్గుపడతుందాఁ తేత్తానుండాఁ మరి (చెట్టుచాటున కరిగి) పిల్లా యిగ్గో మల్లీనీపేర్మర్చిపోయాను. రా లే మరిల్లాగైతే బాగా జరగదుసుమీ అత్తల మూత్రం ఎల్తావుందంటుంటే యింకత్తమానిదే పనేంటీ ఇలాగైతే పెళ్ళెప్పుడు

ఏంయ్ సీగ్గాదే సెప్పడం (అని యచ్చోటుఁ గలయ వెదకి) ఓర్బాబో యి యెక్కడా కనఁబడదేమయింద్రో ఎక్కడకన్నెల్లిందేంటి అమ్మ నాయ్నా నే నేంయి సెయ్యను.

ఎల్లి—రం—ఓర్బల్లిగా యేంట్రలాగెతుకుతావ్ తేతొరగా ఏం? లేదేంటి?

బల్లి—(ఏడుపుమొగము పెట్టి) యెక్కడికో యెల్లినట్టుందారి కనబడ్డంలేదు.

పరి—బాబూ సరిగ్గా సూడక్క డెక్కడో ఉంటది.

బల్లి—ఓ రెక్కడా కనబడ్డం లేదురా పాలోప్పోయన్నట్టుందారి.

(యేడువ సిద్ధపడును.)

రం—ఓ రెక్కడో మొదటా చోట్పప్పరా.

బల్లి—ఈమట్లకచ్చేటకం మంటాసందారి బావా!

ఎల్లి—సీకెబుగ్గు మేమటింగం గాడ్డికోడకా మమ్ముల్నిందాకా తెచ్చి యేసమేట్ల.

బల్లి—ఓల్లికుగా నిజంగా నిజంగా నాకు కనపట్టంలేదురా, (యేడ్చుచు) యిక్కడే పుగోసంద్రాబాబూ నాకల్లలో నానోట్లో దుమ్మోసింద్రా దేవుడా

రం—ఇందాకానే సప్పలేదంటారి యీడిమాటల్లోనే తెల్సి గోయింది ఓర్నాబదేదో దెయ్యమో దేవతో యీడ్నట్టుకు నేడ్పించి సిక్కులెత్తి మసల్ని తెచ్చాడ్రా అంతేగా నింకేంయిలేదురా మరిమ న్నైయితే యిక్కడ కట్టద. ఉండనంటారి.

ఎల్లి—ఓరడగాడుండేన్ యీడేసినెత్తింకోటెరా. బాగా యేం ఏసుకొందాం యీడ్నక్కడిదగ్గిర డబ్బులాగుదాం ఇలాగందాం పో

తారనుకున్నాఁడు దానికి తగినట్టు మనంసేద్దాం అంతెర్గవేఁ. ఓరే వ
ద్యూనిపింపకపో యిప్పుడ్నిపని (అని ఒక తన్ను నత్తువకోలఁది తన్ని
ఓరే బావా తాతా సూత్తారేంయ్‌రా?

బల్లి—అన్నయ్యా ఒరే నిజంవేరా యిక్కడుంబానంద్రా
పాదాల్పాచ్చి కొట్టకురా.

ప్రథ—ఒరే యెల్లిగా పోన్లేరా ఊరోకురా అడ్నికొ ట్టేంకార్యం

ఎల్లి—మరేదిరా సూపించు. (అని కొట్టుచున్నాఁడు.)

రెం—నా డబ్బా దోబ్బాపూచ్చా మామంచత్తెళ్ళాద్రా యీాడి.

(అని చానమోదును.)

బల్లి—బాబోయి బాబోయి ... అన్నా ఒరే బావా!

(అని బొబ్బలువెట్టును.)

ఎల్లి—రెం—అన్నా లేదు బావా లేదు గాడ్దికొడకా యింకా.
యింకా (అని మరించి బాదుచు) యేమత్తున్నావ్ ఊం-అరుత్తున్నా
వా పైగా (కొట్టుదురు.)

బల్లి—ఇద్గో మీకు దన్నం దన్నం తాతా తాతా చంపేస్తు
న్నాత్రా తాతా.

ప్రథ—(ఎల్లిగాడ్ని రెండనవానిని ఈవలకులాగి) ఒరే వూ
రోకుండూరోకుండ్నే సెప్తా. (ఇంతలో బల్లిగాఁడు పరుగెత్తును.)

ఎల్లి—యేంయిటూ మునలోడా నీవడ్డంరాకు? అలం-ఓ నీద్రా
ఏడీ? అమ్మదాటాడా బావా బావా రారా రారా (బల్లిగాని నుద్దే
శించి) యెక్కడి కెల్తావ్ యెందాకెల్తావ్ నీవ్మల్లి పేనాత్తోవత్తావ్.

(అని వెంటఁ బరుగెత్తుదురు.)

చతుర్థాంకము: షష్ఠరంగము.

[బల్లిగాడు బెదరిబెదరి చూచుచుం దొట్రుపడుచు మతిమాలిక యడవిని ప్రవేశించును.]

జగ-జగ-జగన్మోయిన్నా అమ్మా! అమ్మా జగన్మోయిన్నా నన్ను మోసవుచ్చావే. అమ్మా!-నీవు టక్కుర్లంజెవనేర్గి నేనే గడ్డి తిన్నానే. అమ్మ ముండా మీవాళ్లగ్గర కేల్లి మంచి మూర్తని సూసి నాకెట్టడా నికి నగన్తెచ్చి నీవ్వాగా యేసం పెండ్లి కొడుకేసం యేస్కాని జేగి రమ్మనెన్సెప్పి అమ్మ! లంజా? యెంత పన్సేశావే నీవిలా చేత్తావని అ నోకపాదే తెలుసుంటే నిన్నిడ్సిపెట్టానంటే ఛీ నీవ్మంచిదానవు నన్ను నిజంగా పెల్లాడ్తానవనుకొన్నానే ఓసిముండా నీకొఱకెంత కట్టపడ్డానే తీరా నే న్నగలెట్టుకొని యేసం యేస్కనిక్కడ కొత్తే నువ్వీలాగ దాటావు. నిన్ను నమ్మితే నన్ను దగా సేశావ్. (చేహము తడముకొనుచు) ఓసి లంజముండ! యింకా నిన్నింటికి తీస్కెల్తాను ఎన్నోనగలెత్తాను నాకింక లోకంటంబట్టి కాసి పోత్తావనుకొంటే యింతపన్సేశావ్. నాకు పెద్దపెల్లి చేయించావ్. అమ్మ! ముండా? రాణివిగావు నీపేత్రాణిగాదూ నీవింతరాణివన్లైనే నీఅందం తగలెయ్య నీవెంతకైనా తగుదువే బాబూ! జగన్మో యిన్నావో యేమోయిన్నావో గాని నిబద్ధిగా నాపాలి మోయిన్నావయ్యావే నా ఒల్లంతా సితగ్గొట్టాకే తోత్తా! పోనీ ఇన్ని తిన్నుట్టిన్నా నీవు నాకు దక్కావంటే. కానీ యెక్కడికి పాఱిపోతావు సూడ్నిన్ను గన్కపట్టుకొనలేకనోయినా యిది నామీసమేంగాదు అసలే నేగజదొంగను మళ్ళిన్ను గన్కపట్టుకోలేకపోతే నన్ను బల్లిగాడనిపిలొద్దు పాటుం తమాసాసూస్కో. (అనిచనును.)

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

పంచమాంకము—ప్రథమరంగము.

[స్థలము:—అరణ్యము. ఇరువురు రాజపుత్రులు కందుకము గైకొని ప్రవేశింతురు.]

మొ—లయగ్రాహి

పరికితరంబగును♦ బాణహతమృగావళుల♦ పొరుగఁగుతింపబళి

రెం—(సంభ్రమమున) ♦జొరఁగనుగొంటే

మారుతరయంబునను♦మోరసైకెత్తి విశ

లారయకపోవుసల♦చాఱులమేకంబుల్

మొ—చాఱులమేకంబు తముఁ♦గోరి యిటు వచ్చెనని

వేరగుచుఁ బోయెడిని♦ నారయుము లేమల్

రెం—అన్నా! అవి సరియే యీదిశఁ బరీక్షించుము.

కోరినమృగంబులిటు♦చేరునని సైనెగయ

నీరములఁ బొంచినవి♦ధీరకరివైరుల్

—♦ మత్తకోకిల ♦—

ఆకరీంద్రుని జూచియుంటివె ♦ యగ్రజా! యతిభీతిచేఁ

భోగయుంటను నేస్తాలకా దన ♦ ప్రాంతఁ జేరిచి పిల్లలన్
పికశోకముల మధ్యనుంచి పరి ♦ పీఠతకా జొరవకా బల్మి
నాకవాస్థితుల దగ్గజంబో యు ♦ నన్ గనంబనుచుండెఁగా.

మొ— సోదరా! ఘోరకోలాహలము గనుగొంటివా!

చ॥ గగనముమీఁద కేగెను ఖ ♦ గంబులుకొన్ని కుజాళిమీఁదనే
నెగయుచుఁ బిల్లలకా వినువ ♦ నేరక పక్షములన్ విదుల్చుచున్
వగచుచు నవ్వదవ్వులను ♦ వాలుచు బిట్టుగనార్చుకొన్ని వే
యగపడకుండఁ జెల్లచెదరై దిశ ♦ లారయకేగుఁ గొన్నియున్.

తమ్ముఁడా! యిటువంటి వేళ నిసింహశార్దూల మృగాదులిట్లు సంచరింపఁగతమేమి?

కు— కాంచినమా! బాగుగాదృష్టి నిగిడించి నాచేయిచాయ నారయుము.

ఉ॥ పల్లవచంబులకా ముడిచి ♦ నైచి శిరోగ్రతలంబునందుఁ జే
విల్లును బాణతూణములు ♦ వీపునఁ బూని మృగాళిమీఁదికిన్
బెల్లుగఁ దోలి శానముల ♦ వెన్క శరంబులనేయుచున్ సదా
యల్లరిఁ జేయు కోయదొర ♦ లయ్యెడఁ గానఁగరారె యగ్రజా.

మొ— తమ్ముఁడా! చూచితిని (అని నివ్వెఱఁగున) ఏమి? యివ్వనకల్లోలంబున కీకారణంబా కనుఁగొనను గాఁబోలు వనలక్ష్మి మన తెరువునని వచ్చుచున్నది.

౦౦— ఓ సన్న్యాసీ! ఆఁగుమాఁగుమా దేవవనితకంఠనిసదము విసవ దృవడిసి.

[ప్రవేశము—జగన్మోహిని దూరమున]

హిందూస్థానీ బేహాగ్ రాగము—చాపుతాళము.

జగదీశవల్లభ! ♦ అగవాట్లు పడు నీ ♦ మగువఁ గానవా

జాలి లేదా♦జాలమేల♦చాలు రాగదే
తగునా♦నగముల♦వగలఁ♦బొగలఁగను
బగదాని నే-నా♦కగుపడవేల ॥జగ

అకటా! మనోనాథ! ఇంకనైన నీసుందరముఖారవిందదర్శనమిూకున్న నీబొందినుసురులు నిలుచుటరిది. అయ్యో! నాఁడు బేరి నీరతసంపు ముద్దుటుంగరమాన వాలొసంగి భటులసంపనా మోసపుకృత్యమెటుంగనైతి గదా! పోనిమ్ము పిమ్మట నిన్ను గలియనుండనా-చోరుఁడేల యచ్చోటికేతెంచె! నీకేలమెలకువ కాదయ్యె! ఏతెంచిననేమి? నీవను భ్రమచే వానివెంట నేనేల వచ్చితి! వచ్చితింబో భవదీయగవేషణసహకారియై మాతృభావమూనక పుష్పాస్త్రునాయోధనములఁ దేల్ప వాఁడేల కోరె! కటకటా! యివియన్నియు నాపురాకృతపాపపరిపాకముననే గదా!

రెం—(ఆమెను బాగుగఁ దిలకించి) అన్నా! దేవవనితయుంటిమి కాదు మానవవనితయే! ఆహా! యేమి యా యొయారము! యేమి యా మోహనాకృతి! యేమి యా జిగిబిగి?

జగ—సీ॥ గిరులార! తరులార! ♦ ఝరులార! చూపరే
చంద్రునేలెడి మోము ♦ చాయవాని
హరులార! కరులార! ♦ కిరులార! చూపరే
చైత్రునందము నవ్వఁ ♦ జాలువాని
విరులార! పెరలార! ♦ దొరలార! చూపరే
పుష్పశిలీముఖుఁ ♦ బోలువాని
సురులార! నరులార! ♦ హరులార! చూపరే.
నలకూబరుని బోలు ♦ నలువుకాని

తే॥ గీ॥ కీరశారికలార! మ ♦ యూరులార!
వారిజములార! తుమ్మెద ♦ లార! హంస
లార! యమలోదకములార! ♦ మారుతంబు
లార! చూపరే నాపతి ♦ మీరు గనిన.

ఆహా! వీరెవ్వరో రాసూనులవలె నున్నారు! వీరిసమీపించి నానాథు జాడలేమైనను నెఱుంగుదు రేమొ తెలిసికొనియెద (చేరంబని మోకరిల్లి కృతాంజలియై)

ఉ॥ ఓ వసుధేశులార! సమ ♦ యోచితవిక్రమసింహులార! యో
హావనులార! పుణ్యపరి ♦ పాలనమూర్తిసుకీర్తులార! నన్
ద్రైవనవాంబుసంచయముఁ ♦ దల్లడమొందుచు సంచరించు నా
నావిభుజాడలే ఘనవ ♦ నంబునఁ గాంచినఁ జెప్పరే కృపన్.

ము — జవ్వని! నీభర్త యెవ్వఁడు? అతని నామమేమి?

రం — అతివా! యతఁ డెట్లుండును? మీ వెతలకుఁ గతమేమి?

జగ — మహీయసోదరులగు దయామయులారా! సర్వము నెఱిం గింతు నాలింపుఁడు.

సీ॥ కనకంబుఁ బోలెడు ♦ గాత్రంబు గలవాఁడు
చందమామను మించు ♦ కాంతివాఁడు
కలువరేకులఁ బోలు ♦ కన్నులు గలవాఁడు
నిడుదబాహువులతో ♦ నెగడువాఁడు
శంఖంబుఁ బోలెడు ♦ కంఠంబు గలవాఁడు
పృథులవక్షంబున ♦ వెలయువాఁడు
కంఠీరవముఁ బోలు ♦ కౌను గల్గినవాఁడు
పద్మరేఖలు గల ♦ పదమువాఁడు

తే॥ గీ॥ మహిం దనువున వరలు సన ♦ మన్మథుంహు
రాజవరుల మించెడి పరా ♦ క్రమయుతుంపు
భూరికీర్తి యా పాంచాల ♦ భూమినరుండు
ధారుణి జయంతుండనెడును ♦ దారగుణుండు.

కం॥ ఘనుండగు విక్రమసింహుని
తనయ జగన్మోహిని యను ♦ దాన్ సన్నం
గని పెండ్లియాడి పిమ్మట
వశములకుం దెచ్చి యతండు ♦ పాసె విధనే.

మొ——ఏమేమీ? రాజ్యచ్యుతుండైన విక్రమసింహుని క్మా మార్తైవా? నీపేరు జగన్మోహినియా

రెం——(తనలో) కీరవాణీ! పేరికిం దగినట్లుంటివి.

జగ——(విచారించుచు) అయ్యో! ఔను

మొ——పాంచాలపతియగు జయంతుండు నిన్నెడంబాసెనుగా

ఉ॥ ఎంతటిమూర్ఖుండో యరయ ♦ నెంతటిక్రూరుండో యెంతపాపకో
రెం—ఎంతటిద్రోహియో తలంప ♦ నెంతవినీతుండో యెంతవెఱ్ఱియో

జగ——కటకటా! (అని చెవులు మూసికొని నిశ్చేష్టురాలగును)

మొ—స్వాంతమునం దలంపకిటు ♦ చానను నిన్నురకానసంబునన్
వంతలమున్గితేల నెడం ♦ బాసి యనాథను జేసి రాండుగా
రెం— కాంతరో! యట్టిహీనునెటు ♦ కాంతుండటంచునుబల్కెదంకనున్

జగ——హరిహరీ! అన్నలారా!

కం॥ నాపూర్వపాపకృతమున
భూపుండిటు వీడి చనియెం ♦ బూజ్యుని వానిన్
బాపుండని దూఱవలదు

చూపుండిటనెక్కడైనఁ ♦ జూచిన మీరల్.
లేదని యాతని నెమకుచు నాదారిని నేఁ జనెద.

మొ—తరుణీమణీ!

సీ॥ పసిఁడిమెట్లఁదగు ♦ పాదపల్లవములు
కల్లుముల్లనేలప్పెఁ ♦ గందనేల?
రెం— సౌధాంతమునసుండఁ ♦ సరిమైన నీమేను
కాంతారసీమలఁ ♦ గాఁగనేల?
మొ— కాంచనాంబరములఁ గట్టంగఁ దగునీవు
మలినవస్త్రముదాల్చి ♦ మనుటయేల?
రెం— భూషణంబులువీడి ♦ భూములఁ బుట్టల
సన్యాసినాథమై ♦ యరుగనేల?
మొ— పద్మమును బోలెడు ముఖంబు ♦ వాడనేల?
రెం— కలువ తెలిగన్నులను నీరు ♦ గారనేల?
మొ— అగిలఁ బోలెడు తురుము తూ ♦ గాడనేల?
రెం— ఇంపుగుల్కుమేను కృ ♦ శింపనేల?

జగ—భాగినులారా! యిది నాలలాటలిఖితము.

మొ—వజ్రవైడూర్యగోమేధికాంచిత రాణివాసంబులఁ గాంతాళి పరివేష్టింప దువ్వలువలు ధరించి సౌఖ్యంబున మందిరారామంబులఁగేలాకూళుల గొజ్జంగినీటఁ గేళిసల్పిరంజిలక నీవు

చ॥ రమణీ! వంతయేల? నగ ♦ రంబునరుఁ వెనువెంటరమ్మునే

జగ—

రమణుని గాంచుదాఁకనొక ♦ రాజ్యమునన్వసియింప నన్నలా
ర! మణిమయావరోధములు ♦ రత్నదుకూలములంగనాతతుల్

రమణుని దర్శనంబు బలె ♦ రంజిలఁజేయవు పెక్కులేటికిన్.

మో—(రహస్యముగ రెండవవానితో) తమ్ముఁడా! ఇన్నివిధములనన్నను నీచిన్నిలాడి యావన్నెకానికయియే పరితపించుచున్నది. కానంతయు మది కలఁగినట్లు తోఁచదు.

రెం—ఔనన్నా! అయిననేమి! ఇంకను బరీక్షింతము.

మో—అయ్యయ్యో! ప్రియసుందరీ! ఇంకెను నిచిచ్చితలంపుడుగవా.

—♦ మత్తకోకిలావృత్తములు. ♦—

కాన నిన్నెడఁబాసిపోయిన ♦ కాంతుఁ జూచుతలంపదన్
బూని సంచరణంబొనర్తువె ♦ ఫుల్లకంజముఖీ! యిటుల్
జగ—మీననేత్రికు భర్తదైవము ♦ మేదినీతలమందునన్
గాన వానిని జూపి పుణ్యము ♦ గట్టుకో నిము వేఁడెదన్
రెం—కొంటెయై నిను నొంటిగా వనఁ ♦ గుందఁ జేసినవాఁడు బల్
కంటకుండు దరిద్రుఁడున్ మరి ♦ కాంతు వెట్లు తలోదరీ!
జగ—అయ్యో! నేనెఱింగించెద వినుమొక్క పేదయే కాఁడు
కుంటి గ్రుడ్డి కురూపి రోగి పై ♦ కోపనుండవుఁగాక వా
ల్గంటి కాదనిభర్తనన్యుని ♦ గాంచఁగూడదు కంటితోన్
మో—తారమున్నగువారలెల్లరు ♦ ధాత్రినన్యులఁ గోరరే
వారికిందుననందునేమిగదో ♦ వారిజాక్షిరో! తెల్పుమా
జగ—వారికినగుబాటులెన్నఁడుఁ ♦ బాయకుండుట చాలదే
వేరుగానిఁక నేమికావలెఁ ♦ బేర్కొనంగ సుధీవరా!

మో—చక్కెరబొమ్మా! పెక్కులేల? వెక్కసంబగు నీ చక్కదనంబరయఁ జక్కెరవింటిజోదు మిక్కుటంబుగ నిక్కట్లనుంపఁ జొచ్చె.

రం—(స్వగతము) ఈనీచనీయులనాగకపై వలపు జనించెనా యేమి!

జగ—హా నా మనోహరా! (యని మూర్ఛపడును.)

రం— కం॥ సను జుట్టుమూడ నిన్నుం
దనివిసల గిహ ముదమునఁ ♦ దని పెద

ఋ—అ-ఆ- (అని లేచియును)
మూర్ఛా!
ననుగానక్కు పగిలితో
తనునేమఁ యుండనేము ♦ దండించదఁజా
మేమీ!

॥ నేను వరించిన్ని యల ♦ సిరిదనేత్రిన కూడఁగా మదన
బాసితివే తెలుసు సిను ♦ ఖాతెసునిచులహా! జగంబున
గానఁగనన్నే క్కను ♦ గాచితి మూర్ఖతనన్నశోకుతన్
బూనకకియాగఁసేగు మునఁ ♦ మూహాము పీడి త్వరన్నిరాశతోఁ.
జ్యోండగు నగ్రిజాండనిప్పున వివేకంబు దెచ్చుకొమ్మ.

రం—అగ్రిజా! కంటగింపకొక్కంత దయార్ద్రహృదయుండ
నిచిన్నాన్ముహితమ్మున మనవి యాలింపుము.

॥ అన్నా! చిన్నతనంబునుండియును న ♦ న్నత్యంతరాగంబుమై
నెన్నక పెంచియున్నమ్ముగ్ కృపచే నెంతేనియున్ సాకి య
న్నన్నా! నేఁడిటు దుఃఖపెట్టనగునే ♦ న్యాయంబొకో నీవె యి
ట్లన్నన్ వాంఛలు దీర్చువారెవరునా ♦ కెవ్వింతిఁ గూర్పంగదే.

ం-చ॥ అనుజాన కొల్లపంక్తియగు ♦ సన్నకపండిలిగాక యుండిన
స్తనవహ్నిగ ఘనంనమాత్రముమ♦గాటులుగ్రమ్మెనొసీమకన్నులన్
పనిచిదిను యుంమఁజాన్ను జము♦పాలిటికింతనముందె యన్యుఁడి

ట్లనినను జాలు మూయుమిఁక♦నైనను నీదగునోరు బాలిఁ

రెం.-ఉ॥ దుష్టమనంబుతోడ నను♦దూఱుచుఁబోరఁగనుంటివంచు నే
స్పష్టముగన్ గదన్న యిఁకఁ♦జాలును జాలును లేద నీకె
డిష్టము గల్గెనేని యిది♦యెంతటికార్యము చూఁడు నీవున
గష్టము నొందఁజేసి బహు♦కష్టములొందఁగనేల సోదరా!

మొ—మూఢా! నాకేమి కష్టమురా!

రెం—అట్లనా? అన్నా! తెల్పెదవినుము నిన్ను సమరః జయించియైన నీరమణిఁ జేఁబట్టువాఁడఁగాని ప్రాణంబులతో విడ వాఁడఁగానుజుమీ?

మొ—ఆ ఏమిరానీసాహసము?

రెం—పాపమింతపర్యంతము నీకు నెఱిఁచితినని యే తలంచి కాఁబోలు!

మొ—(ఉగ్రకోపముప)

శా॥ ఓరీ! యెవ్వఁడనంచు నన్ను మదిలో♦నూహించియున్నావో వ
ఖా! రా! రమ్మిఁక నీబలోన్నతిని గ♦ర్వంబున్ నిమేషంబులో
నీఱున్ జేసెదనాజిరంగమున నిన్♦నిర్మూలముం జేసెదన్
నాతీరత్నముఁ బెండ్లియాడఁదగు స♦న్నాహంబులంజేసెదన్॥

సోదరుండవని క్షమింతునసుకొంటివి కాఁబోలు? (అనికత్తిదూయు

రెం—ఓరా! వీఁడీ భామామణికై కామాయత్తుఁడై యి తెలియఁగక తోఁకఁ ద్రొక్కిన త్రాఁచురీతి మీద నురుకనుంకించు న్నాఁడు. వీనిచేవ నంతయు నేనిప్పుడే తెలిసికొందు. (కినుకమైఁక త్తిమా

మ॥ మతినిన్నాబజ్యుఁడు పెద్దయంచుఁ దలఁప♦న్మాత్సర్యమున్నాని యఁ
గతిఁజై ఁజైఁ బడుచున్నవాఁడవిదె వ♦క్కాణింతునాలింపుమీ

క్షితియున్నాగరముల్ గృహంబులును లక్ష్మీభ్రాతయు న్బాంధవు
ల్గతులు నృవ్వునఁ దప్పనిమ్ము నిను నే ఖండింతు రారా ఖలా॥

జగ—(మూర్ఛ దేరి యేడ్చుచు) అయ్యయ్యో! గోరుచుట్టుపై రోకటిపోటనురీతినో యీ దుర్దశా! నన్నేల యిట్లు కడగండ్లము౦తువు! సుహృదయుండవగు నీవ యనాదరణకిరణంబులు ప్రసరింప నొరులు నన్ను గాపాడువారెవరు? ఓ క్షీరసాగరాంతరపన్నగశయనా! పాదారవింద సేవాసక్తలక్ష్మీహృదయేశ్వరా! కరుణానిధీ! నేనెంతపాపినైన నన్నొక్కసారిగ నరకమున కేల పాలఁదోలరాదు? ఆహా! (నిట్టూర్పు విడిచి) ప్రియమనోహరా! యింకను నిర్దయ వహింతువా?

క॥ ద్రొక్కి దిక్కు సవాధసగు సఖ
గ్రక్కున సనాధఁ జేసి కావవె కరుణన్
దిక్కులు చింతిల వుఱుంపఁగ
నక్కట! నా నేరమేమి? యారయఁ గదవే॥

(అని దిక్కులు పరికించి భయాక్రాంతయై) అయ్యో! యేమి యీ చోద్యము! పినలిరువురు నన్ను గూర్చి కాఁభోలు యుద్ధంబునకు సన్నద్ధులై యున్నారు కారా!

ఉ॥ సూనులు నిష్టబాంధవులు సోదరులయ్యలటంచెదర్ కృపన్
బూనక యొక్కనారికయి పోరుచుఁ బ్రాణము దీయఁజూతురే
సూనశరాసనవ్యధల సుక్కుమదోన్నతి నింక వేరుగా
నానన మున్నఁడారయని యన్యుల ముప్పులు చెప్పనేటికిన్॥

శా॥ జారత్వంబె శరీరముద్ధనము నా శంబౌటకుం ద్రోవగా
జారత్వంబున దిక్కులిక్కటులు సీచత్వంబుఁ బ్రాప్తించుఁగా
జారత్వంబుసఁ బ్రాణమానములకున్ సైతంబు కీడౌనుగా

అట్టులయ్యు నేకారణంబుననో
జారత్వంబు గర్భశత్రువునుగాఁ • జర్చింపరీ మానవుల్ ॥

వీరిరువురుఁ బోరాటమున సమయునట్లు తోఁచెడిని మందభాగ్యురాను నాకట్టి పున్నెమా? కావున నిట్లొనరించిన మేలు.

తే॥ గీ॥ రోషమధికంబగుచు వేరె • యుంగకిట్లు
కన్నులెఱ్ఱఁగ నొండొరుఁ • గదియనేల
చావనేటికి నాకునై సమరమునను
గ్రిక్కునను జంపుఁడీ నన్ను • మ్రొక్కుదాం.

మొ—ఓ విలాసినీ! నీవు చావనేల? నిన్ను నన్ను వేరుపరనెంచిన యీకామాంధుని ఖండఖండములుగఁ జీల్చివైతు. (అని మ్మునిపై కరుగఁ జూచును.)

రెం—ఓరీ! వాచాటా! నీవా నన్ను జంపువాఁడవు! వాఁగంటీ! యీవెర్రిలరిని గాలుపాలిటికిప్పుడే తోలి నీపాలిటికే తెంతుగవలెను.

జగ—బాచబిడ్డలారా! కొంచెము తాళుఁడు నా వాక్యములకింత సావధానులరై చెవిఁ జొరనింపు.

ఇరువురు—(సంభ్రమమున) ఇద్ధవదనా! సిద్ధముగనున్నారము.

జగ—మీరిట్లుపోరనేల యొకరి చావొకరు కోరనేల? ఏనో యుపాయంబు దెల్పెదనట్లొనర్చితిరా మీయిరువురకు క్షేమంబగు.

ఇరువురు—ఒప్పులకుప్పా! తప్పక యొనర్తుము.

జగ—మీకేలనున్న చెంబునిట్లొసఁగుండు. నేదాని విసరివైతు. పిమ్మట మీలోఁ దొలుదొల్త దానినెవ్వరు తెచ్చిన వారిని వరియింతు.

మో—మేలు మేలు బాలా! యట్లేయొనర్పుము.

రేం—అంగనామణీ! అందులకేను సంగీకరించితి.

మో—ఇందుముఖీ! కందుకమిదిగో గైకొని విసరుము.

(అని చేనున్న బంతినిచ్చి తనయంగీలు తీసి యందుంచును.)

జగ—(బంతి చేఁగొని తనలో) ఓలోకరక్షా! దీనజనపాలదీక్షాకంకణధరా! చక్రపాణీ! నామనోరథసిద్ధి వడయ నీకందుకమునైనం గనుదప్పఁగఁగొంపొమ్ము (బంతి విసరును రాసూనులు దాని వెంబడింతురు) భర్తా! కామరోగపీడితులై యుడలెఱుఁగక సాధ్వీమణుల బాధపెట్టు గర్వచందము గలవారికెట్టిదేశాస్తి. అయ్యో! ఇంతటితో సంతసింపనగునా! ముందెన్నియిడుములు ప్రాప్తించనున్నవో! కావున నేనీ వలువలుగొని పురుషాకారము దాల్చి యీ జక్కినెక్కి నాచక్కనిజేని నన్వేషించుచుఁబోదు (అని వస్త్రములు తీసుకొని)

శంకరాభరణ రాగము: రూపక తాళము.

రక్షింపకున్నా ♦ నన్నింక ♦ ముక్తినిచ్చెదు దేవరా!
నీ భక్తవరాలను ♦ రక్షింపుచు ♦ యుక్తినొసఁగుచుఁ గావగా ||ర||
సుందరాంగ! ముకుంద! ప్రియవర ♦ మందహాసముతోడ నన్
డెందమునను ♦ పొందుపరచితిఁ ♦ గుందఁజేయకు ♦ మిందునను ||ర||
పన్నగతల్ప! ♦ సన్నుతాంగ! యీ ♦ పన్నురాలిని బ్రోవవా
నిన్నువినా ♦ నన్ను బ్రోవఁగ ♦ నున్నవారెవ ♦ రెన్నవా ||ర||

(నిష్క్రమించును)

పంచమాంకము: ద్వితీయరంగము.

[స్థలము: కాననసీమ. జయంతుని ప్రవేశము]

నాథనామక్రియ రాగము: ఏక తాళము.

ఎందుపోతివే♦కుందరదన! న్నా♦కుందుమాన్పవే♦మందుసఖి!
డెందముతొందర♦జెందకుండనా♦పొందుఁజెందవే♦గుందుమ
మందయాన! య♦మందానందఘు♦రంధరుఁడన్ నిను♦బాం
పొందకున్న సుఖ♦మెందుఁగల్గదీ♦బొందకి♦నిందయుఁ♦గుందుపి
హా! జీవి తేశ్వరీ! జీవచ్ఛనంబువోలి యెన్నాళ్ళీ క్రూరమృగ
శిలావృతఘోరారణ్యమున సంచరించుట. అకటా! పురుషుఁ
నాకే దుర్భరచింతాజనకంబై దుర్గమంబైన యీసంచారము
తిగాసిపెట్టుచుండునోగదా! అయ్యో! యింకను గష్టములా! భీక
రగర్జనంబుల నిప్పులుమియుచు సంచరించెడు నీ మృగావళుల
గాకయుంటివా! ధీరమనంబులనైన నీఱుజేయు నీ భీషణఘోష
లాలించియుఁ బ్రాణంబులు బిగఁబట్టఁగల్గితివా (ఆలోచించి)
ఏమికతంబుననో నామనంబింకను నిన్ను జూచు పేరాసవహిం
యున్నది. మదనుండును నన్నుగారియపెట్టుచునే యుండె! స
మణీ! నిన్ను జూడఁ బేరాసవహించి యీబొందిని బ్రాణంబులు
గినిగాని వేరుకాదు. కటకటా!

ఉ॥ నీముఖచంద్రుఁ జూచి తరు♦ణీచన నేటికినాఱుమాసముల్
కాముఁడు పుష్పబాణములఁ♦గాకను పెట్టుచునుండె వానికిఁ
మామనటంచుఁ జంద్రుఁడస♦మానవుబాధలముంచు వీరల
బాములు పెట్టవే నవులు♦పర్చవె నావెత దీర్పవే సఖి

శా॥ రావే పోల్పఁగ శుభ్రతారకగణముల్ ♦ రాజీవముల్ లేఁతలున్
రావే పోల్పఁగ బింబపద్మములున్ ♦ రత్నంబులు న్దేనెయుల్
రావే పోల్పఁగ భద్రకుంభములు చ♦క్రంబుల్ నగంబుల్ సతీ
నీవా కన్నులతో రదచ్ఛదముతో ♦ నిక్కైన చన్దోయితో

శా॥ రావే స్త్రీవనరత్నమా! మరుని చే♦రజంబు పుష్పాస్త్రమా!
రావే ముగ్ధమరాళగమనా! ♦ రాకేందుబింబాననా!
రావే మారుని రాజ్యభోగమగువా! ♦ రంభోరువా! ...
నీవే చక్కని ... ప్రియునిన్ ♦ నిర్భాగ్యునిన్ గంటితో

అయ్యయ్యో! ఇంకను గృహంబునకుంటివా! మందగమనా! నిద్రాదేవియాదరింప నిలియనును సతిక్రమించిన సన్నెఁ చుటకిదియా సమయము. సుప్రదినమునుండును సన్నింతిగానేఁ దేను నీ మారుపక్షమే యవలంబించితివా!

హంసధ్వని రాగము: ఏక తాళము.

ఓ మారా! ♦ ఓ మారా! ♦ ఓ మారా! ♦ నీమతమింకఁ దెలిసెను
నేమము విడిచి ♦ బాములఁ ♦ బొమకురా 1.

ఏ నిమాను ♦ మారా! రాకుమా ♦ ఇటు రాకుమారు ♦ నారి నేచబిబిబి
ఏది మానిని ♦ మా ... ♦ ... రితినముజూపదవే హారహార! 2.

ఔరా! క్రూరా! ... ♦ సారసాక్షుకృష్ణకుమారా!
హరనేత్రాగ్ని వడినిసోరా! ఛీ పోరా! ఛీ పోరా! చిత్తచోరా!
మీరిను ... ... మారా! ఓ మారా! 3.

ఉ॥ ఏమనిన న్బ్చుమింటిపిరి ♦ ... మనంబున సిగ్గు లేక నా
రామను మాహాసిమునఖి ♦ రామను గెల్వఁగలేక డాఁగి నేఁ
డామిని వేఁ గను ... ♦ కామునిఁ జెంతను జేర్చుకొంచు నే

నే మగవాఁడనంచు నిపుడీవని కర్హుఁడనంచు నంగజా!
అబలులసహాయులై చిక్కిన వారినొకయాట యాడించి చూ,
చులను నైజమే గదా! కానిమ్ము నీవి నాదరిఁ జేరనీకుండ స
నాక్షిఁ జేసెద.

ఉ॥ ఆయుధమేమిలేదని జవాతిశయంబును జూపుచుండఁ బు
ష్పాయుధుఁడీతనిన్గెలువ నక్కట! నావశమౌనె పేఁడు స
న్యాయఁగఁ జూతచంద్రిసుమ పద్మమిళిందనిభాంగ భాగము
వేయసి! చూపి కన్బొమల విండ్లను జూపుల తూపులేయ

ఓరీ! మదనా! దుర్మద! నాయెద నీపదనాయుధములీవిధముగఁ బ
చుంటివేరా! శిరీషపుష్పకోమలాంగిన్యుః నామదనతీశిరోమ
బోరవేరా! ఐననేమి.

శా॥ ఏమ్నజూచెదవేర! మార! కలహం బెన్నాళ్ళకో గెల్చెదో
కానీ నీవిపుడేఁచినప్పననాకో కాలంబు నే వెండి యా
కానన్సంచరణంబొనర్చి యిఁకమల్ గాసంతయుండల్ప కే
మీనాక్షిం జతనుంచి చూడనొకొ నీమీనాంకలో నవ్వులక

(అని చనుచుఁ బురివిప్పియాడు నెమిలింగని)

ఇదిగో నిచ్చట నీకేకి యేకతంబున నాకసంబున మొగమిడి కే
చుఁ బురివిప్పియాడుచున్నది. దీని సమీపించినా ప్రియురాలి
లెటింగినఁ దెలిసికొనియెద (చేరంజని)

కం॥ చిత్రపువన్నెంబులతో
నేత్రానందకరమైన నెమ్మి! యతి త్రా
పత్రియమునఁ బసు శోభన
గాత్రిం ఘనవేణినిందుఁ గంటివె చెపుమా

అయ్యో! నానుడులాలింపకయే యిది కేకరించుచున్నది. ఛీ!

మ॥ పుఁడివిప్పంగను సాహసించితివి నా♦పూఁబోఁణి లేదంచచే

పురుషుంసంగిఁ బిలంచుటువా విషధరం♦బుగా నివు గన్గొంటివా

గరువంబెంతలో నిక్కినక్కి సహాసా!♦ కానీ యిదెన్నాళ్ళు నా

కెంపురూపుఁ గొఁను పిలచేనిఁగని న్నేఁ♦గాంతుగా శిఖండీ! నినుగా

(అని నడచి యటుకి కొలను గని) ఆహా! యీసరోవరము నాసరసిజా

క్షిని పోఁగుబ్బుచేడ. ఇవిగోఁ గచనికంబములు. ఇఁక సందేహమేల?

అలఁతిపోలికలంగను గొనినంత మాత్రమునఁ జోరునెఱుంగనౌను గదా.

కాంభోజి రాగము: రూపక తాళము.

పద్మకు కుశలముల♦భాసిల్లుపద్మాకరమా!

పద్మముఁగని మాటుఁగు♦పరచితే చెప్పుమా 1.

నాకండనెత్తి♦పైకత్తిరిణి-నీకడనున్నది♦కాకను బెట్టకు 2.

అయ్యో! యియ్యది బదులిడునా? అవిగో నామూలసంచరించు రా

యంచలు కడ

హిందుస్థానీ బేహాగ్ రాగము: రూపక తాళము.

మరాళగామినీ!♦మందగామిని యీ

సరస్సు చేరెనొ♦ నాకేల తెల్పుమ ॥మ॥

కట్టా! ఇదియును బదులిడదయ్యె. కానిమ్మా కాసారవారిజములలోని

మకరందమాని యూని మత్తిల్లి ఝుంకృతులతో నేత్రపర్వమొనర్చుచుఁ

జనుచున్న యీమోదమధుపములు నా మదవతినెఱుంగకయున్నె. ఓమ

ధువ్రతములారా!

హిందుస్థానీతోడి రాగము: రూపక తాళము.

వాలి పూని తెల్పనే చెద♦నీలవేణి కలశకుములఁ

బోలికలఁ దెలిసియు మీ◆రేల పలుకకున్నవారు ||జా

కటకటా! మలిమ్లుచులు సంగతులఁ దెలుప నేనాసైనఁ గంటిష
పోనిమ్మా తరువులను దరువులపై నల్లిబిల్లిగనల్లారుముద్దుపలుకుల న
కించెడినీ చదువులపులుఁగులను బ్రార్థించెద.

హిందూస్థానీముఖారి రాగము: రూపక తాళము.

కలికినిందు◆కంటిరె యో◆చిలుకలార!◆చెప్పుడీ
పలుక రేమి◆పాపమీ◆యలుకమీకు◆న్యాయమే ||క
తరుణిజాడ◆తెలియఁగంపరే◆తరువులార! కరుణతోడఁ
గరము మనము◆కలఁచెడి నా◆మరునిబాధ◆మాన్పరే ||క

హరిహరీ! మాఱువల్కరా? ఇది యేమి? (చెవి యొగ్గి) ఆ తేమావి
మ్మలమధ్యఁజేరియున్న పరభృతము కాఁబోలు సన్న పిలుచుచున్న
ఆహా! ఇది గదా సత్కృప! (అని యొక రసాలసాలము గరికరిసి)

హిందూస్థానీతోడి రాగము: ఏక తాళము.

కలికిని జూపవే◆కనినఁ◆గానఁ గోకిలా!◆ ఘనకృపతో
జాల◆మేల◆ తాళఁ◆జాల ||కలి

తగురా! ఇది యెంతో యుపకారి యని తలఁచితినే! నాకలకంఠి
దని కాఁబోలుఁ దనఁతగొంతుకను బ్రకటించుచున్నది. ఛీ! మహోన
త్తతనొడలెఱియక ప్రేలు దీనితోఁ బనియేమున్నది? అల్లదుగో నాపు
పొదమాటున నేదియో కదలుచున్నట్లున్నది. (ఆలోచించి) ఆ-వే
వ్వరు నామనోహారిణియే. హరిణీనయనా! ఇంకను నన్నేల హాయ
కుంటివి? నేఁ గనుగొందునో లేదో యనియా మాటుననుండి డాఁగ
డుమూఁతలాడఁ జొచ్చితివి? రమ్మురమ్మరసితిని (అని చెంతకరిగి
అయ్యో! యెంత భ్రాంతిజెందితిని! ఇది మెల్ల మెల్లనఁ జివురుజొం

ములు మే[illegible] [illegible] పరిణామముకాని సంతసంత మొందించు గా యింతి[illegible] [illegible] వంచవలాతిక్కి[illegible] టెఱుంగకుండునా తెలిసి[illegible].

తే. గీ. [illegible] నిగ్గి వెదకి వెదకి
[illegible] [illegible] పంచలఁ [illegible]
నా [illegible] [illegible] కరుణ నాదు
[illegible] [illegible] మృగంబ!

[illegible]రా! [illegible] [illegible]! ఛీ! నా కంతబుద్ధిమాంద్యము [illegible] [illegible] వనమునుని వాహనంబై నయిదిప [illegible] నా[illegible] [illegible] [illegible]మునుని[illegible]టడించి నాకప కా[illegible]!

[illegible]! [illegible]! [illegible] నా [illegible] జలమూనితివా?

సీ. అం[illegible] [illegible] గుమ్మరుచుండ నాకుఁ గ
[illegible] [illegible] గల [illegible]దబాపి ముంగురుల్
[illegible] [illegible] [illegible] చలింప నా
[illegible] [illegible]టుంగిటఁ గూర్చవే సతిఁ
[illegible] [illegible] [illegible] బొట్టులంగీకరించి
[illegible]!

సీ. [illegible] [illegible] [illegible] యున్న మేలివా
[illegible] [illegible] [illegible] ప్రాణములందుఁ జొన్పి నా
[illegible] [illegible] [illegible] మాటిక నోంతువేల సీ
[illegible] [illegible] [illegible] వే తోలంగుమా

ఓరీ! [illegible] [illegible]! నీకింత [illegible]వగుటనే

చ॥ నలువ సృజించెఁ బట్టి నిను♦నాశమొసర్పఁగ గూఢపాత్తులన్
సిలుగులఁ బెట్ట దానవవి♦జింకను గొంచు గుహాంతరంబులం
న్నిలువవె భీరువా !

పరుగెత్తినంతమాత్రమున నిన్నవి విడిచెనా ? నీ హాలుఁబోతుతనము వెల్లడిఁ జేసికొంటివి. అట్లు విడువమి మఱేమియుఁ గాక తెరువెఱుఁగమినే కదా

పడియ♦నీటని బచ్చికఁ గ్రోలుచున్న యి
ఱ్ఱులకు భుజంగమంబుల వి♦రోధులఁ జేసితివౌర మారుతా!

లేనిచో జంతుహింస చేయనొల్లని పిఱికిమొకమేల హరులఁ బొరిగొనును? నీకు వాహనమైయుండుటం జేసి నీవెట్లు నడిపిననట్లు నడచుచుండె. (అని దిక్కులను భూమ్యాకాశంబులను గనుఁగొని) జగన్మోహినీ ! జగమంతయు నీ చరితముననె నిండియుండినగతిఁ బొడకట్టెడిని ! ఏలయన

సీ॥ నీకీర్తి దిక్కుల♦నిండించి హంసుఁడు
పశ్చిమాంబుధిఁ జొరఁ♦బాఱుచుండు
రవి క్రుంక నీకీర్తి♦రవములఁ దెల్పుచుఁ
బక్షులు గూండ్లకుఁ♦బాఱుచుండుఁ
బక్షులేగఁగ వ్రేలు♦పాడుచు నీకీర్తి
నాలమందలతోడ♦నరుగుచుండ్రు
వ్రేలు పోయిన వెన్క♦రేవెల్గు స్వచ్ఛమౌ
నీకీర్తి దిశలను♦నించుచుండు
తే॥ గీ॥ భయము పుట్టించుచుండెను♦పాపతతికి
సంతసము గూర్చు సామాన్య♦జంతుతతికి

[illegible] ♦ సుజనతతికి
భ[illegible]! [illegible] భాగధేనా ♦ బ్రహ్మానశమె॥

కాని [illegible] విదియేమి శశాంకుఁడు వేడికిరణములఁ బ్రస రించుచుండె. [illegible]! [illegible] యా ముఖవిషకుంభ మవా! ఔను తండ్రికి భంగములు [illegible] చేయుచుటయు నీకే చెల్లినది

[illegible] ♦ [illegible]మందువు గదా
[illegible]దిరా ♦ చందమామ !
[illegible] ♦ [illegible]యసతులను
[illegible] ♦ చందమామ !
[illegible] ♦ [illegible] రాజ
[illegible] ♦ చందమామ !
[illegible]! మను [illegible]నే
[illegible] ♦ చందమామ !
[illegible] ♦ [illegible]లుగనొసరిం
[illegible] ♦ [illegible]మామ!
[illegible] ♦ జగ[illegible] నీవు
[illegible] ♦ [illegible]

[illegible] మామా! నాసగిపాంగిసౌందర్యమునకు [illegible] నీముదు వెల్లఁజూపి సరిగాక [illegible] జనములకనులఁ బడకయ యుండి [illegible] యౌవనమునకు సమానమగుదు [illegible] తలఁపూని [illegible] గళలనెచ్చించుచుఁ వచ్చి వచ్చి

భగంబునొందియు మచ్చరంబు మానసి మానసవంతుఁడవు గురుద్రోహివి నిశాచరుఁడవు నీతో నాకేమిరా!

కటకటా! ఈమారాదిఘాతకులు నను నిలుననియ్యరు. అంత జయానా! నాయండలేమినీ దుండగీఁడులు నిన్నును గుసురుగనుంచ నిత్తురా.

ఇసీ! యిచ్చోటు వీడి నాచంద్రానన సదయముమ నొందుటకేగద

క॥ మదనుఁడు కదనమునకు స
మ్మదమునఁ గదియంగఁ బెదరు♦ మానవతిఁ గనినఁ
బదులిడి ముదమొనరింపుఁడు
పొదలారా! వెదురులార!♦పుష్పములారా!

క॥ వడివడిగ సఖున సఖులు
తడబడి బడలికను నొడలు♦తిరుఁ దడి వనిటుఁగ
గనునిసుములు పడి యడలెను
జనునొడయు నడవి విడతునె♦మన్నవనేనే!

కమాసు రాగము: రూపక తాళము.

హా! నుతాంగి!♦కాననమునఁ♦గానుపించవే
కోననుంటివో యెఱుంగ♦మీనలోచనా!-హా!-హా!- ॥హా!॥
అడవిఁ దిరు♦గాడి యాఁడి♦బడలియుంటినే—హా!—హా!—॥ హా!॥
ప్రాణసఖీ!♦ప్రాణములిఁక♦మేన నిలువవు—హా!—హా!— ॥హా!॥
కలికి!నామొడఁ♦జలము మేల♦పలుకవేలకో—హా!—హా!— ॥హా!

(అని చనును. యవనిక పడును.)

పంచమాంకము: తృతీయరంగము.

[స్థలము: [illegible] యమునా[illegible]. ప్రవేశము: పురుషవేషమున జగన్మోహిని]

[illegible]రాగము: ఏకతాళము.

సుమన[illegible] [illegible] [illegible]నే బహు బాముల ||సు||

అడవిన్ గ[illegible] న[illegible]న్ నడిచినే బహు బాముల ||సు||

అమగా [illegible]గా [illegible] గా[illegible]గా-నే బహు బాముల ||సు||

చ॥ కనికరమూని [illegible] కం[illegible]యుంతవసంతజిత్ప్రకా
శుని గ[illegible]రుని [illegible]మణి స[illegible] తేజునిన్
బా[illegible] [illegible]ప్రియుని పూరుషసింహు నుదారమానసున్
గనిన [illegible] [illegible] జంతువులార! సత్కృపన్॥

[illegible]! [illegible] [illegible]. పోసింపు నానాథుఁ జూపకు
[illegible] [illegible] [illegible]. [illegible]!

ఉ॥ [illegible] [illegible]ప్రాణావనుఁ డెవ్వఁడని
బలుకాన[illegible] [illegible] ప్రాణేశ! నన్ బ్రోవవే
చల[illegible] [illegible] [illegible] జాగేల రక్షింపవే
కల్ల[illegible] [illegible] గబీ[illegible]ంచు నేన్
అడవి[illegible] [illegible] [illegible] యా! హా! నాథ! నాజీవితం
[illegible] [illegible] [illegible]గములలో [illegible]దంగ[illegible]యుగంగదా
పుష[illegible] భాగ్యము[illegible]గ్యము[illegible] [illegible]లందగన్నిల్వఁగా
[illegible] భాగ్యంబును [illegible] సింపస్మరోండద్దియున్
[illegible]! [illegible] [illegible] [illegible] శ[illegible]నేదయ్యె. అవును మనమా!

సీ॥ ఇనుఁడున్నచోఁ గదా♦యింద బింబపుకాంతి
యినుఁడు లేకయెఁ గళ♦లెట్లు కల్గు
రాజున్నచోఁ గదా♦రాజిల్లు కలువలు
రాజు లేకున్నచో♦రాణ యున్నె
రాక గాంచినఁ దిమి♦రవిచార మొడఁ బాయు
రాక లేకయె యున్న♦కాఁపిలునె విను
మాధవుఁడున్న కో♦మ్మసొబగు కనుమాధ
వుండు లేనిలతసొం♦పుండు నేమొ
ఆ॥ వె॥ మిత్రుఁడుండినఁ గద♦మెరయు రాజీవముల్
మిత్రుఁడుండక యవి♦మెరయుచున్నె
యుర్విఁ బరమసుఖము♦నొసఁగఁ జాలినవాఁడుఁ
డుండకున్న మోద♦ముండుటెట్లు
(అని నడుచుచు రెండు గువ్వలఁ గనుఁగొని)

కట్టా! మున్నొకతఱి సంచారమున నిట్టి జంటపిట్టలనరసి ‘‘ప్రియా!

ఉ॥ జవ్వనమంకురింపఁగనె♦జంటనువీడక సంచరించుచు
గువ్వలపొందికల్ నడత♦కూర్పు ముదంబ”ని తెల్పఁ బ్రేమమై
‘‘జవ్వని! రాష్ట్రముల్ ధనముఁ♦జంచలమెల్లపుడున్నె కష్టముల్
గవ్వకునైనఁ గావుచుమి♦కాంతయుఁ గాంతుఁడు వేఱుగానిచో

మరియు

మ॥ ధనముల్భాగ్యములున్సువర్ణమయసౌ♦ధంబుల్ బలంబుల్ సఖీ
జనముల్బంగరుతూఁగుటుయ్యెలలు వి♦స్తారంబుగానుండియున్
గనరే సౌఖ్యము దంపతుల్సతి! వియో♦గంబబ్బినన్బీదలై
ననుగానక్ దిరుగాడుదంపతులెమె♦న్నన్ సౌఖ్యముల్ గాంతుగా”

అని నన్నుఁ బిలిచి [illegible] విధివశంబున నన్ను గానకెన్ని దుస్థావస్థలం [illegible] నో కదా! హా! నరహరీ! పెక్కులిక్కట్టుల పాలుచేసి [illegible] మృగసంకులంబైన యిమ్మహారణ్యమున నిరాహారింబు [illegible] యలయించి, సొలయించి, పొలియించిన [illegible] యేమహాభాగుని పాదపద్మంబులు పూజించి ధన్య [illegible] నో, యేసుందరవదనారవిందు బిగికౌఁగిటఁ జిక్కి [illegible] నో, యే సుగుణరత్నాకరుని చెలిమిచేఁ బ్రీతిగాంచుచుంటినో, యట్టి నామోహనాకారు, నా [illegible] వు, నా [illegible] నడబాపి [illegible] ఇంక నాకేద తేరువు. అయ్యో! నన్ను నేనంత [illegible] గాకున్నచో నర్థిజనకల్పకద్రుమనమధి [illegible] లిప్పటికైన నాప్తుఁ బ్రసరింప [illegible].

సీ. [illegible]! [illegible]!
[illegible]! [illegible] వాణి! జలవాణి!
[illegible]! [illegible]! [illegible]
[illegible]! యను రాగమిదయె
[illegible] బెండిలి యాడి మీదనా
[illegible] భరణంబయి యుంటివీవు పీ
[illegible] నన్నుసల్లె భ
[illegible] మరనాంఘ్రి! భుజంగవేణి! శ్రీ!
గీ॥ ఓ యగరాజపుత్రి! [illegible]! గుణభూషణ! యోసుమంగలీ!
[illegible]! [illegible]! [illegible] ఫణిభూషణురాణి! యంబ! కా
[illegible]! [illegible]! [illegible] నాథుఁజూపు దా

నారాయణి! పద్మపాణి! హితకారిణి! భాసురవాణి! భైరవి! అకటకటా! జగజ్జనములారా! ఏలపలుకకున్నవారు? పుట్టినినాటనుండి మీపాదపల్లవంబులే యేమఱకకొల్వనా!

ఉ॥ కన్నడ సేయఁగాఁ దగునె కావరె నన్ను దయార్ద్రదృష్టిచేఁ
గ్రన్నన బ్రాణనాయకుని గన్పడఁ జేయరె మాతలార! హా!
యెన్నఁగ మీకుఁ బోలెపతి యీశుఁడు కావున వానివీడి యీ
యన్నులమిన్నలుండుటెటు లారసిచూడరె నెమ్మనంబునన్

ఇనీ! ఎంత తపోవసరించుచుంటి! దుఃఖావేశంబుతం బురుషాకారంబు ధరించిన చందంబు మఱచి యిట్లాడఁజెల్లునే! పురుషభాగ్యంబవలంబింప నిదిగదా సమయము. లేనిచోఁ గార్యహాని ఘటిల్లుటయు నూతనదుఃఖాంబుధిఁ జొరుటయు సంభవించు. కాననిట్టులైన గోము మాని యుంటయే సర్వశ్రేయము. కార్యనిర్విఘ్నమునకై శేషశాయి నొక మాఱు స్మరియించి ప్రార్థించెదను. (ముకుళితహస్తయై)

—: దండకము :—

శ్రీమానసాంభోజమాధుర్యచోరా! శుభాకార! వీరాధివీరా! మురారీ! హరీ! సారసాక్షా! సురారాతిశిక్షా! యనాథాళిరక్షా! సనుంబోధివకున్నాఁడవా వేదముద్దెచ్చియా బ్రహ్మకర్పింప మత్స్యంబవై సోమకుంజంప వారాసి సంచారముఁ జేయుచున్నాఁడవా! లేక కూర్మంబవై మందరాద్రిన్ దగన్మోయుచున్నాఁడవా! కాక సంద్రంబునన్ముగ్గియున్నట్టి భూదేవినిన్గొమ్ముపై నిల్పియుంచన్ వరాహంబవై యబ్ధినున్నాఁడవా! యట్లుగాదేని ప్రహ్లాదునేఁడి హరింజూపరా యంచు దైత్యుంపు దండించుచుఁడన్ నృసింహంబవై లోనికంబంబునందుద్భవంబందియున్నాడవా! గుజ్జురూపంబు వే తాల్చి దీనంపుపాఱుండవై

మూఁడుపాదంబులచే మూఁడఁగాఁ జాలు భూమిన్ బలిన్ గోరి పాతాళ లోకేశుగాఁ జేయుచున్నాఁడవా! జామదగ్న్యుండవై నిశితధారాహతిన్ రాజమార్తాండులన్ నామశేషులుగాఁ జేయుచున్నాఁడవా! కౌశికుం గూడి ఘోరాటవిన్ దైత్యులం జంపుచున్నాఁడవా! లేక సీతాసమేతుఁడవై లక్ష్మణునితోఁ జిత్రకూటశైలాంతరాళంబునన్ వాసమున్నాఁడవా! లేక మాయామృగమాయాసురంగంబు వెన్నాడి చక్కాడుచున్నాఁడవా! యక్కాలంబున సౌమిత్రితో దండకారణ్యసంచారమున్ జానకిం గానక వెదకుచున్నాఁడవా! కానిచో వీరు సుగ్రీవు సఖ్యంబునన్ భూమిపుత్రీమనోహరా వాలిం దూలించి యాసమ్మతిన్ నావసరుల్గొల్వ వారాశి బంధించి లంకన్ బ్రవేశించి ఘోరాగ్రరాధమున్ రావణున్ దునుముచున్నాఁడవా! రామకృష్ణుండవై పూతనన్ మున్నుగాఁ గల్గు పరిపంథిదైత్యులన్ దున్నుచున్నాఁడవా! మన్నుదిన్నాఁడవన్ లేదు లేదంచు లోకంబులన్ నీకుక్షిన్ నోటఁ జూపించుచున్నాఁడవా! లేక కాలాగ్నిరూపోగ్రకాలీయఫణాలతో యంబులన్నాళియున్ బుద్ధి గల్గన్ శిరోరంగదేశంబునన్ దాండవంబాడి నొప్పించుచున్నాఁడవా! యర్ధరాత్రిన్ మహాగ్రాంగ్రదావాగ్నిలోఁ జచ్చుచున్నారమో కృష్ణ! కృష్ణా! కృష్ణా! యనన్ జోకసేయున్న మిత్రాళిసుల్బంధుయుఁడే నాగ్నిపన్ దావనలంబున్ భుజింపంగనున్నాఁడవా! గోపికల్ స్నానమాడంగఁ జేలంబులన్ దెచ్చి నీపంబులెక్కొచ్చి కేళిన్మునుంగన్ బరీక్షింప నుల్లంబులెవ్వారి వస్త్రంబులప్పింప భూజంబుపై నెక్కియున్నాఁడవా! యంబరంబుల్ గ్రహింపన్ డస్సి సోనాహకవ్వంగ దేయంచుఁ బ్రార్థించు గోపాంగనా శ్రీలతో మందహాసంబునన్ నర్మవాక్యంబులం బల్కుచున్నాఁడవా! పంకజాక్షా! సమంబులింపు గల్పింప ధరిత్రీంబుపై శైలరా

జంబునుఁ హస్తపద్మంబులన్దాల్చియున్నాఁడవా! మాతులుండైన కంసుజలంబూని పీచంబడంగించుచున్నాఁడవా! రుక్మిణీదేవిసందేశ మాలించి కాత్యాయనీమందిర ప్రాంతవృక్షంబులన్దాఁగియున్నాఁడవా! క్రీడి దాయాదులన్గెల్వ సారథ్యముం జేయుచున్నాఁడవా! బుద్ధరూపంబునఁ ధర్మమార్గబులన్విడి పాషండులై యున్నదైతేయులన్ న్యాయమార్గంబులఁ ద్రిప్ప యత్నించుచున్నాఁడవా! కల్కివై నీదు పాదారవిందంబు లన్గొల్వకే శూన్యసంశీలురై యున్న విప్రానిఁ శూద్రభూపాలురన్ వెండి సన్మార్గులంజేయుచున్నాఁడవా! కారణంబేమి నఁ బ్రోవనున్నాఁడవో దేవదేవా! ముకుందా! విచారాంధకారంబునన్ జ్ఞానశూన్యంబునం జేరితదన్గాక నీకుంబరాకేరియూ యార్తరక్షామణీ! ద్రౌపదీమానముఁ గుంభిజంభారిప్రాణంబులన్గావలేదా కుచేలార్తిఁ బోఁదోలలేదా పన్నగ్గ్రియుఃన్నం ప్రపంచంబునన్నీకు మాశేది నాగోష్ఠమాన్పఁ గదే నాథుఁ గూర్పఁ గదే సర్వభూతాత్మకా! దివ్యమూర్తి! దయాళూ! నమస్తే నమస్తే నమః.

(నిష్క్రమించును.)

తెర వ్రాలును.

ఇది పంచమాంకము.

శ్రీ

శ్రీరామార్పణమస్తు.

సంగీత జగన్మోహినీ నాటకము.

షష్ఠాంకము: ప్రథమరంగము.

[స్థలము: ఉద్యానవనము. గుణవతి శోకతప్తయై పాడుచుఁ బ్రవేశించును]

[illegible] రాగము: ఏక తాళము.

హా! జనకా! హా! జననీ! నన్ను విడనాడి, నీ దవ్వు దవ్వు జేసితివే ॥హా॥

కొమరితప్పుఁగాని మరితప్పు, మమత దొలంగనే, యమరులఁ గూడి

మనుచునుంగనే, మానుము మునుంటివే ॥హా॥

హా! నాయన నీమనవి నాయనముల వేరొకని గననేర నేర

ననుఁ గననిమ్ము నన్ను గననిమ్ము నన్ను గననిమ్ము ॥హా॥

తండ్రీ! తండ్రీ! నిన్నొకనిఁ బురుషశరీరము జనింపమిఁ గదా యొరుల

నపేక్షింపనయ్యె! అయ్యయో నిమ్మ. నావివాహానంతరంబైనఁ గొం

తకయానినపడి నిమ్మనిలని యంతముననరింపవలెనా! కట్టా! యా

ఱు నెలలగఁ బుట్టి సంగి రాజపుత్రీ! నీ యిచ్చవచ్చిన రాకొమరు నీవు

పెండ్లియాడుము. తెనిహోఁ బిమ్మట నిన్నీక్షత్రియకులజునకైన నిచ్చి

యుద్వాహంబు గావించి యాతని రాజ్యాభిషిక్తుఁ జేసెదన" ని వా
చ్చి యున్నాఁడే యీ మంత్రివరుఁడు నేనేమి సేతు! ఎల్లియొక్క
పతిసుతుని జంటఁ గెంటి నా కంఠమున కుత్త్రాడు ఎ యింతు
కాఁబోలు. అయ్యో!

చ॥ మనసున కెక్కినట్టి నవ♦మన్మథుని ప్రేముఁ బెండ్లియాడక
జనములు కోరి తెచ్చిన ద్వి♦జన్మునిని నే నరయించు టెట్లు

ఇసీ! నాకేది యొనర్చుటకు నుపాయాంతరము లేదయ్యె. నాను
లాలించువారైన లే రి

కా

వున జనకుఁ బిలువఁ దల♦పోయుచు నాతఁడు పోయి పో
కను జనులే తలంపఁగను♦గట్టడి కార్యమటంచుఁ దో చెడిఁ

అక్కటా! ఈనవీనలతాభవనంబుల సంచరించుట కిది కడసారి య
టచేఁ బ్రేమాతిశయంబున నే వృద్ధిపొందించి పిరలను గా యుదం
బెటిఁగింతు

సీ॥ పూలగుత్తులతోడఁ♦బోలుపు వహించిన
మల్లియా! నీపూలు♦గిల్లఁ బోను
బంగారమును బోలి♦రంగారు చేమంతి!
జడనింక నీనసల్ ♦ముడువఁ బోను

అయ్యో! తృణగూల్యశతపత్రికలారా! సౌందర్యమదాతిశయాల్లా
బున మునింగి మీకుఁ బరిపరివిధములఁ బరితాపము గలుగఁ జేసిన
నన్నాదరించు మీమేలిగొనము లత్యంతప్రశంస నియములు గదా

లేతాకులం బొల్చు♦చూతవృక్షములార!
సలిలంబులింక మీకుఁ♦జల్లఁ బోను

ఆహా! (అని [illegible] విడిచి కొంత [illegible])

[illegible] కాసారమా! నీదు

[illegible]లముల నింకఁ గ్రీడఁ గలుపఁ బోను

[అని [illegible] నిలుచును. జగన్మోహిని [illegible]ంచుచుఁ బ్రవేశించును.]

సీ. [illegible] నాకు నీ పుణ్యము[illegible] హా

[illegible]సంబు మోము గని సంతసించుటబ్బు

[illegible] నాకు నీ యింపైన గాత్రంబు

[illegible]గిటఁ జేర్చెడి కాలమబ్బు

[illegible] నాకు నీ మన్నియ చెక్కు[illegible]

[illegible]లు గొనియెడు మోదమబ్బు

[illegible] నాకు నీ ప్రేమపదంబులు

[illegible]చెడి పుణ్యమబ్బు

తే. గీ. [illegible] నిన్ను నా కన్నులారఁ

[illegible] భాగ్యంబు[illegible] నిన్ను నోఁచియున్న

[illegible] మనోహర! మానచోర!

[illegible]! [illegible]కీర్తి విభుఁడ!

[illegible]! [illegible] నవ్వారు కలయఁదిరిగి

[illegible] గ్రోలి గ్రోలి

[illegible] విశ్రాంతి జెంది

[illegible] చారువనమ!

[illegible] యుపచారములఁ జేయ. జనకా! నిన్ను గలయఁ

[illegible] జేరఁగీయుము హా! (అనిమూర్ఛనొందును)

జగ—ఇదియేమి? ఈసమీపమున నొక యార్తధ్వని వి చ్చెడిని. అది నా నెచ్చెలిది కాదుగదా! పోయి పరీక్షింతు.

(సమీపంబునకుబోవుచున్నది.)

గుణ—(లేచి) హా! తండ్రీ! కాలాతీతంబగుచున్నదా గా లు. ఇదుగో వచ్చుచుంటి. (అని సరస్సునకరుగును సమీపమున జగ—నిగాంచి తెలతెల్లంబోవును.)

జగ—ఔరా! యీకన్నెలమిన్న యెన్నడో కన్నదినమున న్నయట్లీపై వదనము తెలిపెడిని. ఈపట్టున మేదరూ యింపవ ప్రయత్నములేమియో యీపె నడిగి తెలిసికొనియెద. (అని సమీపము బోయి) అయ్యో! పురుషరూపంబుననున్న నే నిమునిజముగ జనక ప్రాణాట్లు నేమో? కానున్నను నావచనంబులకీ పుష్పగంధి ప్రత్యుత్తరంబిచ్చునా? కానిమ్మొకసారి నే నీపె దగ్గర సంభాషించెదను. (దగ్గర బోయి) మానినీతిలకమా!

గుణ—(భయసంభ్రమాశ్చర్యంబులొందుచుఁ గ్రేగంటఁ జూపులు ప్రసరించుచుఁ దనలో) ఆహాహా! యేమి యీశ్చర్యంగా నాకు కన్నులు చెదర దేదీప్యమానమై ప్రకాశించు నీపురుషుఁడెవ్వఁడో! సమా! కలఁత పడకుము. (అని చనఁబోవును)

జగ—చెలియా! నిలువుము. (అని తనలో) ఈముకొంతెనె ముఖంబున నొకవిధంబగు మార్పు జనించెనే? మునుపటివలె గాక

చ॥ మొగమనుచంద్రుఁడౌర! నగు•పున్నమ వెన్నెలకాయుచుండఁగా
దొగలనునేత్రముల్ విరువ•దొంగలపోలెను డాఁగియుండె య
నొగసగుఘ్రాణచంపకము•చూచుచుఁ జూపుల తేంట్లు నిండఁగా

నగ[illegible] [illegible] [illegible]వచ్చెడి దీనికి హేతువేమియో॥

(ప్రకాశముగా) [illegible]తామణీ! నీ వెవరవు? నీనామమేది? ఈపట్టణ[illegible]చిత్రము[illegible] [illegible] [illegible]యుం గడాసరించు. నాకీసమాచారము [illegible]సవిస్తారముగా [illegible] [illegible]. [illegible] నా [illegible] సుమీ?

సు:—([illegible]) అయ్యయ్యో! ముల్లుకులు [illegible]లు పలుకరాదు [illegible] (ప్రకాశముగా) పుణ్యపురుషా! నేనీ యూరి రాజు [illegible]. నా [illegible] [illegible]. నాపితృమరణానంతరమునుండియు [illegible] పట్టణము[illegible] [illegible].

[illegible]:—[illegible]! [illegible] [illegible] ఘాతల్లెను! నీ తండ్రికి పుత్రసంతానము[illegible]?

సు:—[illegible]! సూనులు సున్నయాటనే నాకు [illegible]

[illegible]:—[illegible]!

సు:— [illegible] [illegible] యు [illegible] మంత్రిసత్తముం[illegible] [illegible] [illegible]! [illegible]సలల [illegible]. నీయిచ్చవచ్చి [illegible] [illegible] [illegible]: [illegible] బిమ్మట నిన్నె[illegible] [illegible] [illegible] [illegible]యూరి నికిం బట్టము గట్టె[illegible]. [illegible] [illegible] ములు నే[illegible] [illegible]. నాకేమియుం [illegible] [illegible] ([illegible])

[illegible]:—[illegible]! ఏ[illegible]

సు:—[illegible]! [illegible]జులు! ఎందుకై యిటు[illegible]?

జగ:—[illegible] [illegible] [illegible] బాల్యమిత్రుం[illegible]

మానధనుండు వీడినను♦మాయముకానెటో నేను వానికై
కానలఁబట్టణంబులను♦గాంచుచునుంటిని గాని నేఁడికిఁ
గానఁగ రాఁడు నిక్క మెఱుఁ♦గన్ సఖుఁడుం జేసు నోటదేని

గుణ:—(తనలో) బళిరే! నాతండ్రికీర్తినిలుప నాకట్టి
పురుషుఁడు లభించె. కాలయాపన మేల? (ప్రకాశముగా) మహా

జగ:—(భయవిస్మయముల) తాము తాము నా

గుణ:—రమణా! నీవెన్నియన్నను సహింపఁ సియుంటను
నిశ్చయించితి

జగ:—(తనలో) కటకటా! పద్మనాభా! మూరలు నాకిది
కూర్చితివా!

ఉ॥ ఏమిటొ నర్పుదాన నిఁక♦నేనెయొ మార్గము చెప్పఁగొంటనుఁ
గామినికేను పూరుషుఁడఁ♦గాన నితెల్పనె—యట్లు తెల్ప నా
కేమివిపత్తుమూడునో—య♦టేటికి ధీరముసంబు సోఁడనో
భామిని! నన్ను వీడుమన—♦బాళిణములవాయునో బాధపెట్టు

అయ్యో! నాకెయ్యదియు స్ఫురించకుండె. నిమ్మళుఁ జూపి
తొలుతనీకిది తగదని ప్రార్థింతు. (ప్రకాశముగా) చండా
కష్టాంబుధి నోలలాడుచున్నట్టి కోడక కోరఁదగునా! ఒక్క ఉంత ల
చింపుము.

గుణ:—రాజా! దుఃఖతిమిరముఁ బోఁదోల సమర్థుఁ
నీవే యిట్లన్న నాగతి యేమగునో తలంపుము. అదియుఁగాక
తరిము కడముట్ట వినుము. నియమిత కాలంబు నేఁటితోఁ జెల్ల
టచేఁ మంత్రివరుఁ డొసఁగు వరుని జెట్టఁబట్టనిచ్ఛ జనింపమి
యుద్యానవనవసనిలయమునఁ బడి దివికేగఁ దలంచితి. ఇంత

ందరవిగ్రహము కంటం బడు విచారాంధకారి మెడఁబాసి మార
హంబు ...

హిందుస్థాని ... డి రాగము: ఏకతాళము.

అరయుమా • ... గుమా-నా చెలి • మారసుందరాకారా! ధీనా
మారు • ... • నా ... పరింపరి • బాలిక నేనోర్వఁగ లేరా
అరసినా నెలిలక • గా ... నమింపారఁ • జేరఁ దీసెదనుచుఁ • గోరియుం
టినేనిక ॥ఆ॥

...—తగవగు నే • తగిపగు నే తలఁపక • తరుణీరో! సఖ గోరన్
బాగు • బాగు • ... • నే గుత్తగాకుము శ్రీసుతుఁ ... కలకు
మగువ ... • ... ము నిన్ను గనిసన్ •.
అక ... • ... సుమానుకుంకన్ ॥త॥

గు ... —... సుసు ... రంగదా!

... రాగము: ఏకతాళము.

రాత • మా • సుకుమారా! • రార • మార
మారు • ... • బాలిక నే నోర్వఁ జాలఁ ద్వరఁ గలియఁగ ॥రా॥
...—... • ... నాది! ... • ... • మార
మారు • ... • బాలకవి ... లేక ... యఁగ ॥గో॥
...—మ్మగ ... • ... లు • పగను • నెగడ-నోర్చదే • మగువ • ...
గుల • వగలఁ • బగుల • ... గ ... ర్చదే॥ సుకుమార-రార మార ॥రా॥
గ—ముగుడ! ... • ... చుఁ • దగవుఁ దెల్పితి
నగదే • ... • ... • ... • బోగ ల నేటికి ॥నానినను గో॥

గు—సుగు ... స్తవగు నిన్ను వరించినందునకా నాకు
...

జగ:—శ్రీంవాణీ! కులశీలవయోరూపములు బాగుగ నాలో
చించి మరికోరవలయుఁగదా

గుణ:—రాజవరా! నీసౌందర్యమునకు సాటి నీవే గాని వేఱే
వులు తపమొనర్చినను నింకొకఁడిడు గాఁడు ఎయనుననా సిద్ధా
"ముంజేతి కంకణమున! కద్దమేటికి" నునట్లు గుణములకా సాధ
ఖుఁడు గాన్పింపమి ఘోరారణ్యములఁబడి పడి యిడుమాలొందు
తిప్పుడులు చాలవా! కులమున క్షత్రియుఁడవు.

హిందూస్థానీతోడి రాగము: ఏక తాళము.

మారసుందరా!♦కోరియుంటిరా♦నారినేఁచనుకు♦మేరగాదు రాజ।
మారునిశరముల♦బారికోర్వకె నేఁ♦గోరితిరా మాటలు♦దాఁజూపక

జగ:—ఏమనందును♦భామినినీవిట్లు♦కామమునను నా్యములు నట్లు
నిరుపేదనై సాదచారుఁడనగు నన్నుఁ గోరుట యిట్టిపాడియా యు
చింపుము.

గుణ:—గుణములు గాని ధనధాన్యములు గావు చేసి
గావలసినవి

హిందూస్థానీభైరవి రాగము: ఏక తాళము.

జాల♦మేలరా!♦తాళ♦జాల♦మేలరా! జాలి సేనా ॥తాళ-జాల

జగ-మేల♦మేలొకో♦బాల♦మేల♦మేలొకో♦బాలిమేలొకో ॥మే॥
గుణ-చూడనానొకో-బ్రేర!♦చూడనానొకో♦నేఁడిన చలిఁ♦గూడ
ని యొకి♦మీఁడి♦చేసుజగములందుఁ♦బాడియానొకో ॥బ్రేర-చూ
జగ-మొసమయ్యెఁగా-గాక♦మోసమయ్యెఁగా♦గాసిపెట్టనెంచె
దవు♦భాసురాంగి! తలఁపకుండ♦వీసమైనను ॥గాక-మో॥

గుణ:—సుగుణవర్యా! నెమ్మదిని బాగుగనాలోచించి చేసి
పని యేసుమీ?

జగ:—[illegible]యూనా! నేనట్లు తలంపను. తొలుత సౌందర్యము న వలచి యానలం బాశ్చాత్తాప పడువా రెందరు లేరు?

గుణ:—[illegible]రమణీ! నావిచారముం బాం[illegible]దొలఁగల నీవీకరిన తక్కగలచేం[illegible] [illegible]గులను దోసుగా నా యలరువిల్తుకోల్తలం [illegible]యుము[illegible]

[illegible] రాగము: రూపక తాళము

మానిని [illegible]నా!—[illegible]♦[illegible]రుని♦గ్లానిం దీర్పుమ ॥మా॥

కన్నులం♦[illegible]♦గాంచవలసిన భాగ్యము నీ

గా[illegible]♦[illegible]♦[illegible]చితి ॥మా॥

కాయము♦[illegible]♦ గా[illegible]గను మొనర్చ

కంతుని [illegible]♦[illegible]బుల♦[illegible]నుసర్పంగ నెంచితి ॥మా॥

జగ:—[illegible]! నా మనోదుఃఖమారయకే యన్నిట్టియుత్కృష్ట [illegible]. నీకోసము ప్రియుఁడు దొరకమిం బ్రాణ [illegible]త్యాగము [illegible] నీ [illegible] యుంటివయా నాప్రియుఁడు [illegible] నాకు [illegible]యోగదా? అయ్యా! నాకన్న [illegible] [illegible] ధ్యానవనంబుల సంచ [illegible]చుచుః [illegible]నారగించుచుం జీనిచీనాంబరంబులఁ గట్టి [illegible]. [illegible] ప్రియుఁడు దొరకఁడను చింతయే కాని [illegible] [illegible]బడఁడను నగలలేదు. మఱియు [illegible] [illegible] [illegible]ష్టంబుల నొందుచుంటిని.

గుణ:—[illegible]యములనే కదా నేనుడివితి. [illegible]రా! [illegible] [illegible]నిగ[illegible]ని (తనలో) ఈతఁడే [illegible] [illegible]మీఁది! (ఆలోచించి) నేనిసు

మంతకఠినముగ సంభాషింతునప్పటికైన నీనిపట్టు వీడకుంటివా (
కాశముగా)

హిందూస్థానీతోడి రాగము: రూపక తాళము

కరఁగకుండెనా? క్రూరా! నీ యెద
ఆరయుము♦వారిని నగ♦మార♦క్రూరు♦బారిఁ జేర్పక
అన్న! నీయెదక్రూరచిత్తా!♦యోన్న వజ్రమో లోహమొ కా
కున్న-చోఁ♦గన్నీరునించు♦నన్నుఁ జూచి జాలి గొనవు |
నీతులు నీటను గల్పినా♦ఖ్యాతి మంటఁబెట్టి కాల్చినా♦నాతిఁ
స్సురన్ననేరా!♦పాతకంబు కాదటరా! ||

జగ:—(తలపంకించుచు) మగువా! యిది నీకుఁ దగదు (ఆ
యాలోచించును)

గుణ:—కాతరతను♦ నాతి నీడెదే♦చేతఁగానివానివలె♦నూతలఁగ
సెదవేరా!♦ కైతవమును వీడవేరా ||

జగ:—(తనలో) కట్టా! నేనేమిసేయుదు

గుణ—వేయి యన్న నిన్నువిడుచుటసున్న. రమ్ముకౌఁగిలికి
(అని మీఁదకురుకును)

జగ:—(చేయి యడ్డుపెట్టి తప్పుకొనుచు)

ముఖారి రాగము: త్రిశ్రజాతి ఏక తాళము

తాళు♦తాళు♦బాలరో! యీ♦బాళి నీకు♦మేలా

గుణ:—చాలుఁ♦జాలు నీతులను♦జాలఁ♦బ్రేలఁ బోకుమింకఁ
దాళఁ♦జాల♦జాల♦మేల♦హా! గూర్పవేమిరా

సుకుమారశరీరా! నీమూర్ఖతనింకను వదలకుంటివా నిన్ను పట్టి బంధి
చియయినఁ జనెదను.

జగ — (లోలోన) అయ్యయ్యో! యీమె గట్టిపట్టుపట్టినదే! కానిమ్ము రాజాధిరాజునై రత్నపీఠిక నధివసించి యిరుమల కెడనైన నా జీవితేశుఁ గనుఁగొను నుపాయముల నొనర్తు. (ప్రకాశముగా) ఒప్పుల కుప్పా! నేఁ డివ్విధమ్ముగ నీమెలఁకు వొప్పుకొన్నచో నీకోరిక నెరవేర్తు. లేద నెన్నిట్టులనే నామీఁదని నమస్కారము గోరుదు.

సుర — (సంతోషమున పాదారవిందమ్ముల) ప్రియా! మీయాజ్ఞల కెల్ల బద్ధురాలను. నేనట్టి కృత్యమ్మును శిరసావహింతు. నాముద్దు చెల్లింపుము. (కౌఁగిలింపఁబోవును.)

జగ — ఆగుము సుందరీ! యింత వేగిరపాటేల? నావచనంబులన్నియు వినుము.

చ॥ వనరుహనేత్రిరో! వినుము ♦ వట్టితినొక్క వ్రతంబు నార్నెలల్
చనినయనంతరంబు నియు ♦ జక్కని నేగును దానిదీక్షతో
డను నొకనేర్పు నావిధిని ♦ సంబుగ లట్టిచరిత్రము నాస్త్రమి
కుత్రి నుతింపఁగఁ ♦ బ్రౌఢమొనర్ప మురారినంతలోఁ॥

ఉ॥ నీ మగనాలు ♦ నా మనము రాకున్న
... ♦ మంతె కాని
... తీర్థ్యము ♦ గోరిన ...
... ♦ తెల్పుచుంటి॥

ఇది నిజము సుమ్ము నమ్మనా వచనము.

సుర — (తనలో విచారించి) నిన్ను చెప్పిన చొప్పునసే వర్తింతు నని చేసుకొన్నదాన.

జగ — మంచిదొకమాట. ఈపట్టణము బయలున నొక సత్రము గట్టించి దానిలో నీ ... నానాదిక్కుల నేతెంచు చిత్తరువుల ని

ర్మింప నొక చిత్రకారకు నియోగించి దానిఁగని సుఃఖించువా రూపణ భూషణము లొసర్చువారిని, బట్టి నాకొప్పగించునట్లుఁ దరు భటుల నచ్చోట నిల్ప మీ ప్రెగ్గడతో నుగ్గడింపుము.

గుణ—ఈ రాష్ట్రమంతయుఁ బాలింప మీయధీనము కా డ వేరె వారి వీరిఁ గోరనేల? మీ యిష్టప్రకార మాచరింపుఁడు.

జగ—అట్లొనర్చిన ప్రత్యేకము నానచ్చెలికై చారులఁ నవసరముండదు. ప్రస్తుతము నె రాజ్యభారమునవహించుటయే నిన్నుఁ బరిగ్రహింపని సంగతియు నెల్లరకు నెఱిఁగింపుము.

గుణ—చిత్తమట్లనే యొనర్తు. తడవేల? యంతఃపురమున గుదమురండు.

జగ—చెలీ! మార్గమును జూపుము. నడువుము.

(ఇరువురు రుగుదురు. తెర పడును.)

షష్ఠాంకము: ద్వితీయరంగము.

[స్థలము: ఊరవెలుపలి సత్రము. ఇరువురు సేవకులు కూర్చుండియుందురు.]

మొ—ఏమిరా! మననూతనప్రభువు గుణవతీదేవిగారితో గోష్ఠినెననుండడేమి?

రెం—సరిలే. ఇష్టగోష్ఠినున్నంత మాత్రమున నె యాపె నోరథ మీడేరెనా యేమి? ఇంకను నువ్విఖ్యారించుచునేయుండె. దేమియో కాని యీతని చరితమెల్లరకు సంశయముగానే యుండె.

మొ—కారణమేమి?

రం—ఏమా [illegible] సవాసికీ పతిమేమి? యిందుపై నీసుందర గిరిగిహమేమి? [illegible] యేమి? ఇవి యన్నియుఁ జూడనీ—

మొ [illegible] మాత్రమున కేనా! ఈకాంచనాంగినిం [illegible]ంచినందాక [illegible] రాఁడనుకొని యూపన్ను గడ పన్నె నేమో?

[illegible]! [illegible]! నీవింకను బెడదారినే యుంటివిరా! [illegible] అడవులనోకలములు తీసి మను జడదారు[illegible] నను [illegible] దకిఁ గాక నొక్క కంట తీణమాత్ర మరసినఁ జా[illegible]ను [illegible] దసేవ సేయనిచ్చగింతురే? అటువంటిది [illegible]

మొ— [illegible] యయ్యెడిసి.

[illegible] : ధ [illegible]

[illegible] రాగము: రూపకతాళము.

[illegible]

[illegible] ॥నేరీ॥

[illegible] నేరీ [illegible]

[illegible] దుఃఖాంబుధి ॥నేరీ॥

[illegible] నినునమ్మి

[illegible] లోనైతి ॥నేరీ॥

[illegible]

[illegible] జేసితి ॥నేరీ॥

H! [illegible] దెచ్చితివి? నమ్మించి నమ్మించి నా [illegible] బాగుగా బుద్ధిజెప్పితివి మరలశిరమైన నెత్తకుండఁ [illegible]సితివి. [illegible] ను నుడి నమ్మకునా [illegible]

ము భుజించునాకు గంజిసైతములేకుండఁ జేసితివి. ఇంతవంతఁ
నను కాంతా! నాస్వాంతము నీచెంతనుండనేపంతము నహింంచి
అయ్యయ్యో! యీతఁడుద్బాధ కెట్లోర్తును. ఇదిగో నిదియొక సతి
వలె నున్నది. దీనిఁ జొచ్చి యెవ్వరినైన నడిగి నాయాఁకలిఁ జ
ర్చెద.

రెం:—వీఁడెవఁడో భిక్షుకుఁడు వలెనున్నాఁడు.

ధన:—(లోనికరుగుచు ద్వారమునయున్న జగన్మోహినీ :
మనుగని) ఆహాహా! యేమినాభాగ్యము! ఇదుగో నాకబ్బెను :
బోఁకవతిపునర్దర్శనము (అని కౌఁగిలించి రాతిబొమ్మఁగా నెఁ
"హా" యని మూర్ఛమునుఁగును)

మొ:—ఓహోహో! ఇతఁడీప్రతిమఁగని తెలివిదప్ప గరి
తని సమీాపింతము.

ధన:—(లేచి) హా! జగన్మోహినీ! దంతిగమనా! ఇదియే
నిర్భాగ్యుఁడనైనను నిపాదసేవకై కొనయూపిరెనున్న నాకా ప్రా
ము లేకుండఁ జేసితివా!

రెం:—ఏమోయీా! యెవరవునీవు?

ధన—(వినకయే) నన్ను గూడనీతోఁ గలుపుకొమ్ము.

మొ—ఒరే! వీనికి వెఱ్ఱిపట్టినట్టున్నది. మహరాజునాజ్ఞప్ర
రము వీనిఁగొనిపోవుదము (చెరియొకరెక్క పట్టుకొని తీసికొనిపోదు.

(బల్లిగాఁడు పాడుచుఁ బ్రవేశించును)

హిందూస్థానీతోడిరాగము—ఏకతాళము.

అమ్మ! యెంతపని సేశావె లమ్మిడీ-దొంగలమ్మిడీ-వోసిలమ్మి
యెఱ్ఱిలమ్మిడీ-నీవెంతపనిసేశావె లమ్మిడి

[illegible] లమ్మిడి-నీ-[illegible] దాటవలమ్మిడీ-నీవింతవ
[illegible] పదిగా-నీ-[illegible]మన్నా-వోల్లంతా సితగ్గొట్టార్
[illegible] ॥యెం॥
[illegible]-ముం[illegible]-తొ[illegible]-నీవు-దొర్కపో-దొ
[illegible]-లమ్మి[illegible] ॥అమ్మ॥

[illegible]! [illegible]గినోయియ్యా నలే జగనోయియ్యా (అని [illegible]) [illegible]! [illegible] [illegible]వ్నానే! శల్లాగనువ్వునా కె క్కడి [illegible]! [illegible] తగ[illegible] తిండిసింద్ [illegible]కుండా యెన్నాల్ల నుండి [illegible] [illegible]గా తిరుగుదామంటే యేతొత్తు [illegible] అనాడొంకల్నాట్నుంచి పుట్ట ల్నా[illegible] నానోల్లంతా కొట్టుకుపోయిం దే. [illegible]నే (సా[illegible]మును గని) యిదిగో యి య్యా[illegible] [illegible] పోవాలిగాని యిప్ప [illegible]. ([illegible] ప్రతిమఁగని) ఆఁ-ఆఁ-యిద్గో అమ్మ! [illegible]. అమ్మ! సిన్నదోసెయ్య! యిక్కడు న్నవగ[illegible] [illegible] యిప్పుడెక్కడికెల్తావ్. నేకను [illegible] [illegible] నిన్ను బుట్టలోపెట్టామనే [illegible].

[illegible]ప్రవేశము—బంటో్రతులు

[illegible]—[illegible] కొట్టులో [illegible]

[illegible]—[illegible]. [illegible] మనల మఱియొక్కడికక్కడ సిద్ధమయ్యె.

[illegible].

[illegible]—([illegible]) [illegible]! త్వరంగా రమ్మ (అని దొంగను స [illegible],

బల్లి—(వారలఁ జూడకయే) ఇక్డో లంజ! చీఫ్పో! చంపే తన్నా యేంయింకా నాదగ్గిర వస్తాయనుకున్నావే నీ యేసాలు (అ తన్ని భయమున గుండెలు కొట్టుకొనుచు) అయ్యో! యిదేంయి దేంయిటి! రాయిలాగుందే (అని పట్టుకొని చూచి) అయ్యబాబ నేనింకేంయి సెయ్యను! నాపెల్లం, రాయగా పోయిందా? దేవ (యేడ్చును)

రెం—ఓరిది మరియు నాశ్చర్యముగా నున్నదే. ఓరీ! సవ డవు! రమ్ము రమ్ము మా రాజుగారి యాజ్ఞయైనది.

బల్లి—అయ్యోబాబో! నే దొంగన్గాను నేనిక్కడ దామనొచ్చాను. సన్నొదిలెయ్యండి నా తప్పు నేపో తా

రెం—ఓరీ నిన్ను విడుచుటకు వీలులేదు

బల్లి—అయ్యో బాబో! నేనేం సెయ్యండి సన్నొందుకు—

మొ—ఓరే నోర్ముతెరమ్ము (బల్లి—బాబోయి బాబో యని యేడ్చుచుండఁగనె బలవంతిముగ లాగుకొని పోదురు)

[రాజకుమారుల రాక.]

హిందూస్తానీతోడిరాగము—ఏకతాళము.

మొ—మమ్మెంతమాయ జేసితివే♦మదమాతంగయానా!

కమ్మవిల్తుశ♦రమ్ములమము♦గాసిపెట్టనెంచితే ॥

ఎమ్మెలాడీ!♦ఎమ్మెయి మే♦మిమ్మహి జీవింతుమా ॥

రెం—దేశదేశముల నతి♦క్లేశమునఁ జక్క మే

మాశతోడ-సంచరింప♦నాయెనో యలనాగరో! ॥

ఈశరీరం♦బీశ! నేని♦దే శరుండనై వీడెదఁ ॥

మొ—హా! జగన్మోహినీ! జగన్మోహిని! నీ సంగతి మాయ

నే! నీవు [illegible] నా యంగీల దొంగిలితివే నే నెట్లు పురము
[illegible] గుంటనున్న వృద్ధజననీ జనకులు స్వర్గ
[illegible] యున్నారో [illegible] యుండిరో.

[illegible]! ఎంతకాలమో [illegible] బడి కనుగాయలు భక్షిం
[illegible] [illegible]. నీజాడ [illegible] కింత
[illegible] [illegible] యుఉంగము.

ము.— [illegible]! [illegible] రాజసత్రమువలెఁ జూడ కష్ట
ని. [illegible] పొందుదము గమ్ము.

[illegible]! [illegible] ము. (నడతురు. ప్రవేశము
[illegible])

[illegible]

[illegible] యీ [illegible] కారణము కలదని
[illegible] వచ్చువాడి నారయుము ఎవరో
[illegible] కేమి కారణమో

[illegible] (న్మ [illegible]) సోదరా! సోదరా! ఇటు
[illegible] జగన్మోహని (అని మూపుచున్నాఁడు)
[illegible] మన జగన్మోహిని నిజమేనా?
(అని [illegible])! యీనాటి నిఁకఁ బోనియ్యఁ
[illegible]

[illegible]!
[illegible]! మెచ్చుఁగ వచ్చు నిన్ను
[illegible]! [illegible] న్యాయశీలవాలనే

నే

బంతివైతు. దాసిఁ గొనివచ్చినవానినిఁ గూడు దాసనం
చెంతయు బల్కి—

మొ— మేమువలకేగఁగ నావలువల్ హరించి
చెంతకుఁ బొత్తి వచ్చితివె చేడరో!

రం— చీ యిడ యేటిధర్మసే

మొ—తమ్ముఁడా! యీ వగలాడిఁ జూడు మేమియు దానివలెనే యున్నది. మాయలాడీ! యెంత సంగనాచివె!

ఉ॥ కన్నుల నీరు నించుచు ముఖంబున వెల్లఁదనంబు తోఁప
చిన్నెలవన్నెలాడి తన చేలము పట్టుక జోతి సేయుచున్
మిన్నక రెప్ప వాల్పక యమిన్ననుఁ జూపునిగిడ్చిఁ జూచువ

రం—అన్నరో! మోసపుచ్చుటకు నాత్మఁదలంచడే నేమియుం
ఈ మెప్పు లీ మాయోపాయంబులిఁకఁ బనికి రావని నిటు
కాఁబోలు. కలహము మాని సఖ్యమున మన మిరువురము వి
మాడనెంచితిమని యనుకొనలేదు. మన్త్రికాశిని! చాలునిఁక రవ

మొ॥ నే—(వెలుఁగున నదియంతయు నాలించి) అయ్యా!
రు తేజంబున నాజగద్వ్యంధపునీసడించుచు నిలంపాలుబోలు
బాడకట్టుచుంటిరే బుద్ధిమంతులరు మీకీ చిత్రిపత్రిమఁ గని వ
లాడఁ జొచ్చితిరేమి?

రం—ఏమి? యిది ప్రతిమయా?

మొ-అచేతనమైనబొమ్మయా? జీవయుతంబగురాజీవాక్షి గా

రి॥ నే—అయ్యలారా! మేము వేరుగఁ జెప్పనేల పరికించు
ప్రాణంబులున్న పడఁతి కాదు.

(రాజపుత్రులు "హా" యని ప్రమాకనురు.)

[illegible] —అయ్యయ్యో! యిది కడు వింతగా నున్నది!

[illegible] —మీరు మూర్ఛ మునిఁగి యున్నారే కాని చనుట యెట్లు?

[[illegible]! [illegible] కాంగి!" యని మూర్ఛ తేరుదురు]

[illegible]! మీరాట్లు తల్లడిల్లు టుచితము గాదు. ఈ [illegible] యుఁడు.

[illegible] —భటులారా! మేమేల యచ్చోటకు రావల [illegible]! [illegible]! [illegible] పాటుప్పతిల్లనే!

[illegible] —[illegible]! ఈ పుత్త్రికంగని తత్తరపడు వారిం [illegible] మూర్ఛ

[illegible] —[illegible] నేఁగుదము నడువుఁడు

[illegible] —[illegible] (అని రాకొమరులతో నేఁగు [illegible])

[[illegible] —[illegible] జయంతుఁడు]

[illegible] బేహాగ్ రాగము—రూపకతాళము

హా! [illegible]! హా! జగన్మోహినీ! యేఁ జాడఁ గల్గుదునా [illegible] నాయకన్ [illegible] జేసితివే యో జలజా [illegible]

||హా||

[illegible] విధి! నను వేఁచావఁగఁ [illegible]

||హా!||

[illegible] యగుచుండ

[illegible] దిరుగుచుండఁ

[illegible] మొందుచునుండఁ

[illegible] గెలువగలనే!

నిలుచుటకైన శక్తిలేదు. హా! యన్ను మిన్న! నిన్నీజన్మము
చుట లేక నున్న!

తే॥ గీ॥ అకట! మృగతృష్ణవారికై యరుగురీతి
నాకమునకు నిచ్చెన నైచి ప్రాకురీతి
నిలను గను వస్తువులు గాంచఁ దలఁచురీతి
తిరుగ నిను జూడఁ దలఁచెడి నీకు నాతి!

హా! జీవితేశ్వరీ! నాప్రాణము లేక నిలుచునట్లు కాన్పింపవు సె
(అని కూలఁ బడి లేచి) చందనగంధీ! ఏ భవమున నయిన సరే
దిక్కు నే నొరులఁ బాణిగ్రహణ మొనర్ప. ఇయ్యవి యే నాక
పలుకులు శ్రద్ధానుబద్ధవై యాలింపుము. అకటా! జీవనములు వ
మీ బొందిని బోవిడకున్నవి. మిట్టమధ్యాహ్నమగుటచేఁ జిత్రభా
తేజోవంతుఁడై హారరూపున కిరణపరంపరలఁ బఱపుచుండె. ఇ
డనుండఁ జాల. ఈసత్రిశాలఁ జొరఁబాఱినైన నా యలసటఁ
కొందు. (పోవుచుఁ ద్వారమునఁ బ్రతిమఁ గాంచి) హా! జగన్మో
జగన్మోహినీ! పోనున్న ప్రాణములు నిలుప నేఁటికిఁ గనులఁ బడితి
హా! (అని కౌఁగిలించి ఱాయిఁగా నెఱిఁగి) ఇది యేమి? లా
సీమా! చటాత్రియువైతివా! (అని మూర్ఛపడి లేచి) కలకంఠీ!
కును దనివితీర శ్రోత్రప్రియములై సుధారసంబు గ్రోల్కు నీప
లాలింప నోమనా! ఉడురాజవదనా! ముద్దులుమూటగట్టు నీ
విధుఁడు చంద్రికల వెదచల్లమాని వెలవెల బాఱఁ జొచ్చెనా! చ
నేత్రా! దివిదిక్కుమొగమై నీయిందిందిరేక్షణల నిమిషత్వము వ
చెనా! భాసురాంగీ! అన్నిటికన్న నెక్కుడగు నీచెక్కులిబింబోష్ఠవ
కళదగ్గి మోటువారి యుండెనా! హా! గంధగజేంద్రయానా! మక

యి నొక్కసారి నిన్నక్కునఁ జేర్చి నీచెక్కిలిబింబోష్ఠములు మిక్కి
ముద్దాడి నినుగలయఁ జనుదెంచువాఁడ. హా! (యని మరల మై
రచిలేచి) నేనాప్రతిమను నిక్కముగఁ గనుగొంటినా! నమ్మఁ జాల
న్మఁ జాల మరల ... చెద (అని పరీక్షించి బొమ్మఁగా నెఱిగి)
దు కేమందును!

[భటుల ప్రవేశము.]

రం—అయ్యయ్యో! అన్నె మెఱుఁగక వాడివత్తులై యున్న
గా మన్ను ... ని కొమరులను జెఱసాల నిడిరే

మొ—అది యటులుండనీ. అటు చూచి నవ్వుము (అని
సంతుని సమీపింతురు)

సం—కం॥ ఏమునికో ... నక

గామిని! నిన్నిట్లు ప్రతిమఁగా మార్చెనొకో!
... నియందుఁ దప్పదమేమి? నిగుణగణములు నేఁ గని విని
...

ఏముం ... నక
... తెలియఁ జేయ నిర్మించెనొకో!

...

॥ నీచంద్రాస్యము నీదు నీలకచముల్ నీమోవి నీతావి యా
నీచాంపేయసునాసమాయలకలా నీనేత్రముల్ శ్రోత్రముల్
నీచాతుర్యపువాక్కులా సొగసులా నిపిక్కలా పొక్కితే
నాచంద్రాస్యమురద్వంగాఁగలనెయయ్యయ్యో! జగన్మోహినీ!

(... నిలుచును)

రం—ఆహా! యిది యేమాశ్చర్యముగానుండె. ఈయనను

నడిపించుకొని పోదమురమ్ము. అయ్యా! యీ చిత్రప్రతిమఁగొ
దపమువారిని మాసమ్ముఖమ్మునకుఁ గొనిరండని మాజనవల్లభుని

జయం—కింకరులారా! నన్నేల యవ్వోటికిం గొంపోవ
వైళమ దయాళులగై యియ్యెడనే యంత మొనరింపుఁడు.

మొ—హరి హరీ! స్వామీ! మేమంత కఠినులము ?
మాదేవరవారి యానతి మా కనుల్లంఘ్యమేగదా?

జయం—జీవచ్ఛవమువోలి యున్న నన్నేమి చేసినను
డు. మీరెట్లు నడిపిన నట్లు నడిచెద

రెం—మహాప్రసాద మీ తెరవునరండు (అని ముగ్గురరుగు

(ప్రవేశము—సుబ్బావధాని వెంకావధాని.)

సుబ్బా—ఉస్ రామయ్యా! కాళ్ళుకడుబొబ్బలెక్కె. గ
యము గైన నిడనీవు

వెం—సుబ్బావధానీ! మన ప్రయత్నములన్నియు నిష్ఫల

సుబ్బా—అమ్మో! మన రాజ్యమిఁక నేకూరుచేతఁ
నో కదా? మనకు జయంతజగన్మోహినులలో నొక్క రగుప
బాగగును.

వెం—ఓరీ మాటలకేమి చీఁకటిపడి మిన్ను మన్నుఁ గా
కుండె. ఈ రాత్రి యీసత్రమున నిదురించి యుదయమున
ణముఁ గలయఁ దిరుగుదము.

సుబ్బా—ఇఁక మన మొనరింప వలసిన దంతయే (
లోనికరుగుదురు)

[ప్రవేశము—భటులు]

రెం—ఓరీ! కనుగొంటివా! యీ యాటునెలల నుండి

సుఖించిన సుఖమంతయు నేఁడగపడుచుండె. అబ్బా! యిసుకపాతర వలె నొకని వెంట నొకఁడరుదెంచెడిని

మొ—అవునురా! సుఖించి సుఖించి కష్టపడుటకన్న కష్టపడి కష్టపడి సుఖించుట మంచిదనువారు బుద్ధిహీనులా? దాని కేమి మన ము కొనిచనినవారి నెల్లరం గారాగారమునసునుంచి యీకడవానిఁ గౌర వింపనేమి కారణము?

రెం—నే మొదటనుండియు మొత్తుకొనుచునే యుంటి దీని కేదియో హేతువున్నదని హేతువులేనిది తీతువు కూయునా? చీఁకటి యైనది. మనము మన గృహముల కేగుదమునడు. ఇఁక మీరు కావలి యుండ నవసరములేదని దేవర సెలవైనదిగదా.

[అని నిష్క్రమింతురు. తెర వ్రాలును]

షష్ఠాంకము—తృతీయరంగము.

(స్థలము—రాజాంతఃపురము జగన్మోహిని జయంతుఁడు చేరి యొకసింహాసనమున నుందురు. మంత్రి పీఠమున నుండును. వైశ్యుఁడు, దొంగ, రాజపుత్రులు, సేవకుఁడు నొక మూల నిలిచియుందురు)

జగ—(తనలో) మానమా!

ఉ॥ వల్లభుఁడండ హీనదశ♦ వర్తిలనెట్టులు గాంతునంచు వే
తల్లడమొందుచుం బురుష♦ధైర్యము వీడకు కార్యహాని సం
ధిల్లును—

ఆహా! యింకను గార్యహానియా? యీధీరసాహసపురుషాకారము వ హింపఁ గారణ మీ నా మనోహరు నీక్షింపనే కదా? అట్టి యెడ

నోర్పు వహింపనేలయని యందువేమో నేఁ దెల్పెదవినుమిన్ని న
డఁ బాసి యుంటివి కాన

నీ దువర్తన సుధీమణులెల్లరు మెచ్చు నట్లుగా
వెల్లడి చేసి యావెనుక వీని మనంబెఱుఁగన్ బరీక్షమా

(ప్రకాశము) అమాత్యశేఖరా! ఆ పుణ్యజీవు బోనెక్క మ
యొసఁగుము.

మంత్రి—దేవరా! రప్పింతు. సేవకా! యావైశ్యునిటు
కొనిరమ్ము.

సేవ—ప్రభునాజ్ఞ (ధనపాలునితో) అయ్యా! యా బోన
నికి నడువుఁడు.

ధన—హా! యీశ్వరా!

ఉ॥ చెప్పఁగరాని యాపదలు చెంది కృశించి కృశించి యెట్టులో
యప్పులవార లేడువఁగ నర్ధనిశన్ గనుగప్పి వచ్చినన్
ముప్పులు తప్పవయ్యె కట! ముప్పులకేమి జనాళిలోనికే
నిప్పగిదిన్ విచారణకు నీడువఁగాఁ బడినాఁడ నక్కటా!

ఛీ! యివి యన్నియుఁ గామమూలముననేకదా! (బోనిలోని
నిలుచును)

జగ—వైశ్యప్రముఖా! నీవా సాలభంజికసి గని యేడువ

ధన—(తనలో) అకటా! నాగుట్టంతయు నీ పరదేశియు
బయల్పుచ్చవలసివచ్చె. (ప్రకాశముగా) వసుమతీపతీ! మున
నాఁడా సింహాసనమునధిష్ఠించిన (అని జయంతుఁ జూపి) ధరాధ్య
గికురించి మర్మముల నెఱిఁగి యాతని యుంగరముఁ జేబట్టి యా
సతీమణిని నాయవరోధమునకుఁ దెప్పించితి. పిమ్మట నేనా

మార—(అని యూఱకుండును)

జగ—యథార్థమునంతయు వెల్లడింపుము వెల్లడింపుము.

ధన—మారసుఖము దీర్ప కాళ్ళవేళ్ళఁ బడి బ్రతిమాలిన నంగీకరింపక—

జగ—అంగీకార సూచనఁ జూపించ లేదా?

ధన—అయ్యో! యెంతమాత్రమును గనుపర్చదయ్యె.

జయం—హా! జగన్మోహినీ! (యని నిట్టూర్పు విడిచి మొగము వ్రేలవైచును.)

జగ—(తనలో) హా! నాథా! నేనెంతకఠినురాలను. (ప్రకాశముగా) తరువాత.

ధన—నాకొక్క నెలలవ్రతముండె. దానిఁ దీర్చి పిదప నీకోర్కిఁ దీర్చెదననియె.

జగ—ఏమి వ్రతమనియెనా? మంత్రీ! యిది నాచరిత్రవలె నున్నదే! సరియే యట్లు వ్రతమనినంతమాత్రమున నసాహాయమై యెంటరిగఁ సీయింటఁ జిక్కిన యావాల్గంటి నంటకయే యుంటివా?

ధన—రామ! రామ! (అని చెవులు మూసికొని) మహాప్రభూ! సమీపించిన నేమిశపించునో యని వెఱపంది పిమ్మటనైన సఫలీకృతమనోరథుఁడనౌదుఁ గదాయని సౌధముననాపె వీడి చని గడియలు లెక్కించుచు నుంటి. అంత నాయారుమాసముల కిఁక రెండు దినములు గడువుండ వ్రతసమాప్తికై.

ఉ॥ హేమపదార్థముఁ ప్రజల•కీవిగనీవలెనన్న రొక్కముల్
భూములనిండ్ల నాలిమెడ•పుస్తెను గూడ వ్యయంబొనర్చి యా
తామరసాక్షి కోరినవి•థమ్మునఁ గూర్చితి నెంచకుండఁగా
నామది నాపెయున్ వ్రతము•నర్చి యొనర్చెను నన్ను నిర్ధనున్

దివసద్వయంబేగె ననంతరము నేనా ధర్మహార్మ్యమున కేగ.

చం॥ చిలుక చనంగ మున్నుగల ♦ చెన్ను గతించిన గూడువోలె
గలువలులేక శోభ చెడి ♦ కానఁగవచ్చు సరస్సు మాడ్కి వె
న్నెలపతి లేమిఁ జీఁకటిని ♦ నిండినలోకమురీతి మేడ హా!
చెలువము తగ్గియుండెఁ ప్రభు ♦ శేఖర! నాదగు కన్నుదోయికిన్

అంత నా యంతరంగంబెరియ నొక్కపెట్టున నేలఁగూలి బుణబా
కోర్వక యద్ధరాత్రిననుఁభార్యను గొనబుతనయులను జనపదముపా
చేసి యీ లీలనరుదేర నిప్రితిమ నాకన్నులఁ బడియె. నేనేడ్చి
ఇంతకు మించి నేనేమియునేర.

మంత్రి—ఇంతకన్న నీఁక నేమి కావలయు!

జగ—సరే నీవటుతొలఁగుము. సేవకా! దొంగవాని బొ
క్కింపుము.

సేవ—జగత్ప్రభువునాజ్ఞ (దొంగతో) ఓరీ బోనులోనికి పొమ

(బల్లిగాఁడు బోనెక్కి వణఁకుచు నిలుచును)

జగ—ఓరీ యసురస్వరూపుఁడవగు నీవా దివ్యసుందర వి
హముఁ గని యేడ్వనేల?

బల్లి—(తనలో) అయ్యబాబో! నేనేంయి సెప్పను (ప్రకా
ముగా) అదేమోగాని మారాజా! దాన్ని సూస్తే నాకేడ్పొచ్చింద.

జగ—చోరా! నిక్కమువక్కాణింపవేని కఠినదండన మొ
రించెదను జుమీ! వేగము నీచరితము వినఁ బరపుము

(బల్లిగాఁడు మాట్లాడక కూరుకుండును)

సేవ—ప్రభువువారి ప్రశ్నలకు సమాధానమిమ్ము. లే
చూడు నిన్నేమిచేసెదనో.

బల్లి—(చేతులు పిసికికొనుచుఁ దనలో) అయ్యో నాయ్నా నాకీఁడెక్కడ దాపరించాడ్రో యెంపులోఁడులాగ (ప్రకాశముగా) మాప్రిబో! మనవి సేస్తా నేనొకనాడుండి ఆ కోంవటోడిం—కాదండి ఆ కోంవటింటికండి కన్నానికెల్లానండి ఎత్తే అక్కడండి నాకోనిచ్చి స్తగిలిందండి కాలికి. మరిగత్తే దాన్నెక్కానండి యెక్కితే పైనుంచండి మంచిబాగుందండి ఒకత్తొచ్చి పాడేశా నడందండి. నేనాపలంగా దాన్కొకడివిలోకి మాప్పూర్దగ్గిరికి తీస్కెల్లానండి.

జయం—హా! ప్రియసీ! నేననుకొని వీని వెంబడించి యాప దలపాలైతివా!

బల్లి—(తనలో) అయ్యబాబో! యీఁడేమంత్తున్నాఁడెవఁడు యీఁడు దాని మొగుఁడేంటి నన్ను సంపేత్తాడ్రా దేంవుఁడా!

(అని లోలోన నేడ్చును)

జగ—రాజబిడౌజా! శాంతింపుఁడు శాంతింపుఁడు. (తనలో) అకటా! సమీపముననుండియు నాసారసాక్షు విచారమునశింప సపర్య లొనర్పక సహింపవలసివచ్చె మనమా! ముహూర్తకాలము తాళిమి వహింపుము. [(ప్రకాశముగా) పిమ్మట ?

బల్లి—అయ్యా! ఆపైనండి

జంజూటిరాగము—ఏకతాళము.

నీ-కాల్లకు మొక్కుతాను♦కల్లుతెచ్చి యిత్తాను♦పల్లుతెచ్చి యిస్తాను♦పిల్లాడమన్నానండి

(అని వికృతముగాఁబాడ మొదలిడును)

జగ—ఛీ! మూర్ఖా! నీ యాటపాటలు కట్టిపెట్టి సంగతి నెఱిఁగింపుము.

సేవ—ఓరి విధవా! సరిగాఁ జెప్పరా?

బల్లి—లేదండి లేదండి బాబూ! సరీగ్గానే సెప్తానండి సరీగ్గానే సెప్తానండి.

మంత్రి—జాగుసేయక తెల్పుము.

బల్లి—(తనలో) అబ్బబ్బా! నాకీల్లంతా యెక్కడ దొరికాస్త్రా! (ప్రకాశముగా) బాబూ! యెంత్తైన సెప్పానండి ల-(అని నోరు నొక్కుకొని) లచ్చ పెట్టందేనండి.

జగ—ఏమిరా? యొప్పుకొననే లేదా?

బల్లి—ఊఁ-హూఁ అబ్బే లేందేండి మతేంత బిఱ్ఱ బిగిసిందండి.

జగ—ఓరీ! కథ వింతగా నున్నది. నీ చెంతను గాంతార మున నేకాంతమునఁ జిక్కిన కాంతను నీవు విడతువా? అసత్యము లాడుచుంటివి.

బల్లి—ఇదిగోనండి మాపరబో! నేనెటువంటోడినైనా సరేనండి సమయంవొచ్చిందంటే అబద్దాలుమాత్రిం ఆడనండి. నాసత్తెప్ప మానకంగా సెప్తానమ్మండి. అంటే యీలాటి కసీరీలెక్క మంచి పెద్దపెద్దోళ్లే అబద్దాలాడ్తారు యీఁడుసరీగ్గా సెప్తాడా అనుకున్నారేమో ఆలాగ్గాదండి సెప్పినా మావంటోళ్లే నిజంసెప్తారండి మీ పాదాల్నాచ్చండి.

జగ—ఓరీ! యది యటులుండనిమ్ము నీవా పడతినేల విడిచితివి? ఇంతలో విరాగుఁడవైతివా?

బల్లి— ఏంటండి బాబూ!

మంత్రి—ఇంతలోననే నీబుద్ధి మరలెనా యనుచున్నారు.

బల్లి—సిత్తం సిత్తం బుద్ది తిరిగిందా అంటారాండి. అయ్యా

ాయొన్ని మంచితెల్సినోరు గొప్పారే యెన్నొసికుల్పడి పాట్లుపడి
ాటుచాట్ని య్యన్నీ సేత్తారండి అటువంటిది యాయంటి దుస్సహోతు
ాక్కత్తే దొర్కితే వూరుకుంటారాండి.

జగ—ఓరీ! నీప్రలాపములు చాలించి పిమ్మట నేమి జరిగెనో
ల్పుము.

జయం——హా! కనకాంగీ! జగన్మోహినీ! యెన్ని యిడుమల
ాలైతివే!

బల్లి——ఏలాగై తేనండి సరే నిన్ను పెల్లాడ్తాన్మరి-ఆఁ-కాదు
ాదండి నీకన్నల్దమ్ములెందరంటే అయిదుగురన్నానండి. అన్తే నీ
ఇంటికొత్తే ఆల్లంతా నాకోసం దెబ్బలాడి నిన్ను సంపేత్తారేమో
ఇంటి కెల్లి పెల్లికొడుకేసం బాగా యేస్కని నగలెట్టుకొని నీచుట్టల్ని
స్కూరా మనంవిక్కడ పెల్లాడ్తామని తన పేర్సెప్పి నన్ను తోలేసిం
ండి. తర్వాత నేనూ నాఓట్లూ అంతా యెల్లాంవండి. యెత్తే పెల్లి
ాతుగ్దేదండి అవతలికి నడిసిందండి. ఆల్లంతా యిక్కడి కొట్టి నే
మమ్మలెత్తావ్ లంజేకొడ్కా అని నన్ను సావఁదన్నారండి. ఇప్పటికీ
ఆదెబ్బలు గేవంక వత్తే యేడ్పొత్తదండి (యేడ్చును)

జగ——(నవ్వుచు) సరే యనంతరము?

బల్లి——తర్వాత నేనెదుక్కుంటొచ్చానండి యిక్కడ కన్పి
చ్చిందండి. నేనేడుత్తున్నానండి ఆల్లట్టుకొన్నారండి. మీాకుదండం
బాబూ నన్నొదిలెయ్యండి.

జయం——నన్ను తాంగీ! మంచియుక్తిఁ బన్నితివి.

జగ——సరే నీవిఁక నావలికిఁ బొమ్ము. సేవకా రాసూనుల
నిటు రమ్మనుము.

సేవ——దేవా! చిత్తము. అయ్యలారా! యాలోని కేగుఁడు

[రాజపుత్రులు బోనులోని కరుగుచు]

మో—చ॥ కలయిక లేనిచోఁ గలుగు◆కష్టములివ్వియె ముద్దుతమ్ముఁడా!
రెం— కలయిక యున్నచోఁ బొలుత◆ కాంతను వీడుట దుస్సహంపు పెల్
సిలుగులు సంభవించుట వి◆శేషముగా నిటు రచ్చ లెక్కుటల్
గలుగునె యగ్రజా! దిగినఁ◆గాదొకొ లోఁతు నెఱుంగ నౌనిలన్

మో——అనుజా! నీపలుకు నిక్కము మమ్మాటకే నిక్కము.

రెం——సరే యిప్పుడీ సభాస్థలిని సత్యము వెల్లడింపక తప్పవ నడువుము.

మో——పద్మాసనుఁడు ఫాలభాగమున మూఁడుబంతులఁ దీర్చి వ్రాయఁ దప్పింప నెవరితరము! (ఇరువురు బోనులోని కరుగుదురు)

జగ——నృపపుత్రులారా? మీరాపత్తిమఁ గని విచారమగ్నలరుగాఁ గతంబేమి? మీచరితమెల్ల విశదీకరింపుఁడు.

మో——చీ! మాతాపితలనామసౌశీలంబులును జెప్పఁ బుట్టిన పాతకులము. (ప్రకాశముగా) రాజచంద్రమా! ఒక్కనాఁడు

శా॥ సంతోషాతిశయంబు వెల్లివిరియన్◆శౌర్యంబు స్వాంతంబునం
దెంతో యుట్టిపడంగ నాయుధములెం◆తేఁ దాల్చి తేజీలపై
గాంతారంబున కేగి క్రూరమృగవ◆ర్గంబు న్వధింపంగ; నా
చెంతన్ మఱ్ఱికిఁ గట్టివేసితిమి తే◆జీలన్ విహారార్థమై॥

రెం——అనంతరము కొంత దవ్వేగి యో ప్రభువరా!

ఉ॥ ముందుగ వేడ్కతోడ వట◆భూజపు దట్టపు నీడయందునన్
గందుక క్రీడలం దగిలి◆కాలము పుచ్చఁగ నూహసేయఁగా
నందున నేకతంబున సు◆రాంగనలన్ హసియించునట్టి యా
మందగజేంద్రయానజిగి◆మైమెఱుపుల్లననవ్యాన తతిన్॥

పడఁపడి యాశ్చర్యాంబుధి నోలలాడు మమ్మానారీరత్నంబు సమీపిం
చి తన ప్రాణనాయకు వార్తలడుగ

చ॥ వనరుహనేత్ర! నీవిభుఁడె ♦ వండతఁడేమికతంబునన్ నినున్
వనముల వీడి కష్టములఁ ♦ బొల్పడఁ జేసెనెఱుంగఁ బల్కుమ
న్న నతనిరూపశీలపుర ♦ నామము లాదిగఁ దెల్పి యాతఁ డిం
దునఁ గననైన నాదు ఘన ♦ దుఃఖము వాపఁగఁజూపరేయనన్॥

కోరికలీరికలెత్తు మే మాతని బలుతెఁరగులఁ దూలనాడ సహింప
నోపక తనమార్గంబు పట్ట సమకట్టుచుండె.

మొ—ఇఁక నిట్టులైనఁ బ్రయోజనమేమని నాయంతరంగముఁ
బయల్పెట్టితి.

జయం—హా! రాకాశశాంకవదనా! ఈరాహుకేతుగ్రహ
ముల పాల్బడితివా!

మొ—అంతనాపె తననాథునామంబు దలంచుచు మూల
చ్ఛేదమొందిన లతామతల్లికంబోలి నేల గుభాలునఁ గూలననుం
బెడ్లియాడుమని యీ నాసోదరుఁడు పలుకఁ గంటగించి కలహంబు
నకుఁ గాలు దువ్వితి. ఆతఁడును వెనుదీయక సమరంబునకు సన్న
ద్ధుండయ్యె. ఇట్లు

చ॥ ఇరువురమొండొరున్ గదిసి ♦ యీర్ష్యమనంబులనాక్రమింపఁగా
నఱుకుకొనందలంచునెడ ♦ నాతి ఘనార్తిమునింగి యేడ్చుచున్
సరగునమమ్ముఁడాసి "నను ♦ జంపుఁడుమీరలుచావనేల" యం
చఱిముఱిఁ బల్కనాఁపి కల ♦ హంబు వితాకుననుంటిమంతటన్

"మీకేలనున్న చెండిట్లింపు. నేదానివిసర నాదినెవ్వరు గొనివచ్చిన

వారిని వరింతు”నన నాకట్టుపుట్టంబులందుఁ బెట్టి మేమిరువురము బ
తివెంటఁ బోతిమి.

రెం—ఉ॥ ఏమిమహాత్వమోయెఱుఁగ◆మింతని తెల్పఁగజాలమయ్యెడన్
భూమివరేణ్య! యా యబల◆పుచ్చినకందుక మంతకంతకున్
భూమిని నిల్వకే యెగిరి◆పోయెను దుప్పలు చెట్లు దాఁటుచున్
మేమును వెంబడించితిమి◆మిక్కుటమైన జవంబుతో నుతన్
మాదురవస్థలా నలువచిలువలకేనియు వివరింపఁదరము కాదు. కట్ట
ఎట్టకేలకా చెంతు చేకొని వచ్చునరికి.

ఉ॥ ఆ వికచాంబుజానన యెు◆యూరి మిటారి కనంగనేది హా!
యేవి మదగ్రజాంబరములు

మొ— ◆ఎంతటి మోసము చేసెనోర యు
చావనినంతయున్ వెదకి◆యాజడి కోర్వఁగలేక మేము వా
పోవుచు నెల్లెడం దిరిగి◆పుత్తళికం గనుగొంటిమింతునన్
ఆ బొమ్మంగని మమ్మింత దుస్థితికిం గొనివచ్చితివా యని తలపోఁ
చుంటిమి.

జగ—మంత్రివరా! వీరి పల్కులు విశ్వసనీయులా!

మంత్రి—ధీవరా! సత్యము వెల్లడించిరనియే యనుకొనెద.

జగ—(జయంతునితో) రాజవరా! ఆపడఁతినడవడి విచార
యమే కదా? ఏలయన వీరు సౌందర్యాభినవమోహన నవవయస్కు
కాని వికృతాకారులు కారు. ఏమి? తిరస్కారాభిప్రాయము వీరిం
డఁ జూపునాయని శంకపుట్టెడిని.

జయం—గుణమణీ! ఏకతంబునను నీసుధారసాంచిత వా
రాపాతంబునఁ దరంగములవలె తరలి తరలి పొరలి పొరలి యంతః

గంబు వెలువడు దుఃఖంబింత యుపశమించి యొక్కింత పలుకాడ నవకాశంబు వొడమె. ఆహా!

ఉ॥ నాసుకృతంపు కల్పకము♦ నావరజీవము నానిధానమా
నాసుగుణంపుమొహలత♦ నాసతి నాగరువంపులేమయా
వాసియు వన్నెయుందఱుఁగ♦ వర్తిలుటల్ రవి రాజు సప్తవా
రాసులు క్రిందు మీఁదయిన♦రాష్ట్రములన్నియు నేటమున్గినన్

జగ—(తనలో) అయ్యో! నాపతి యెంతదృఢ చిత్తానురాగుఁడై పరితపించుచుండె. (ప్రకాశముగా) నరనాథా! మీవిచారము నకుఁ గల కారణముఁగరుణాయత్త చిత్తులరై యీసబాస్థలి వెల్లడింతురా? ఆ మగువ మీకేమగు.

జయం—హా! నాదౌర్భాగ్యమా! నేనేమని వినిపింతు (ప్రకాశముగా) శతపత్రనేత్రా! యీ పవిత్రచరిత్రి నాకళత్రమే!

జగ—ఆపె మీవల్లభయా! ఇచ్చమై మీరామెను మగుడ గ్రహింతురా?

జయ—(ఆత్రమున లేచి) ఏమి? వెండి గ్రహింతురా యని యా? ఇంతకన్ననా? ఓ సౌందర్యరాశీ!

ఉ॥ చూపుము వేగ నాముగుద♦ సోయగ మీదుమక్రితంపుదృష్టికిన్
బాపుము నామనోవ్యథను♦ బాలశశాంకుని బోలు ఫాలముం
జూపి కృపానిధీ! కరుణఁ♦జూపుము నామెడఁ బ్రాణదాతవీ
వే పెఱవారలాపులిఁక♦నెవ్వరు నాకిల నీవె నెచ్చెలీ!

ఇంకను జాగేల? యీమాటేల? నీయంతరంగంబేల జాలి వహింపదు? నన్ను నీకరుణాకటాక్షవీక్షణంబులఁ బరమమితుగ్రా నేల చూడకుంటివి? నాకాదివ్యసుందర విగ్రహమును గనఁబరపుము.

జగ—భూపవతంసమా! నీవు పడినదురవస్థలనెఱుఁగ నడిగితిఁ గాక వేరుతలంపునఁగాదు. నాతప్పుక్షమించి నన్నుమన్నింపఁ బ్రార్థింతు

జయం— అయ్యయ్యో! జగన్మోహినీ! జగన్మోహినీ!

శా॥ బాలా కౌఁగిటఁ దన్వి సత్వరము నా ప్రాణంబు రక్షింతువో
ఆలాపంబున మారబాణముల సంతప్తంతంబు నొందింతువో
ఆలోకింపుము నీదెభారము క్షీణంబై నంగటా నిల్వనే
లోలాక్షీ! యుడురాజతేజముఖి! కోలోవ్వదే జగన్మోహినీ!
హా! (యని వివశుఁడగును.)

జగ—(తొందరమై) అయ్యయ్యో! యింకేమని యోర్తును! దుర్భరము! దుర్భరము! మంత్రీ! యేనొక్క నిముసమటు వోదు. (అని లోనకరిగి స్వరూపమునఁదత్తరిలుచుఁ బరుగిడివచ్చి పతిపైఁబడి)

శా॥ హా! నా మోహనరూప! హా! రమణ! హా! హా! నామనోనాయకా!
హా! నాభాగ్యమ! హా! గుణాకరప్రియా! హా! మానసంరక్షకా!
హా! నానిక్కపుదైవమా! వసుధనా హా! ప్రాలిశో యేపైకై
యా నాతిఁ గఠినాత్మురాలిఁ గనలె మ్మాకంట నొక్కింతె హా!
(సభవారెల్లరు నివ్వెఱపోదురు. ధనపాలుఁడు, రాజపుత్రులు "ఆహా! ముఖముఁగనియు మాటధ్వని వినియు గుర్తింపనేరమైతిమి" యందురు)

బల్లి—(తనలో) అమ్మ! అమ్మ! అదే యిదిరో! నాయన్న!

జయం—(లేచి జగన్మోహినిం జూచి) ఇది యేమది యేమినా—

జగ—తే॥ గీ॥ జీవితేశ! బహిఃప్రాణమా! వగను మి
గులఁ బరితపించి కడగండ్లఁ గుందఁ జేసి
న కలుషమతి జగన్మోహిని కరుణాత్మ!
మ్రొక్కుచున్నది పదపద్మములకుఁ బ్రోవు॥
(చరణముల వ్రాలును.)

జయం — హా! సతీమణీ! యెన్నాళ్ళకుఁ జూడఁ గల్గితిని.

(అని లేవనెత్తి కౌఁగిలించి ముద్దిడి యానందబాష్పములు విడుచుచు)

ఉ॥ మారపిశాచమూవహింప • మంకుశతనంబు నింట నైశ్యముం
క్రూరమృగోరగావళుల • కుం సదనంబయి యొప్పు కానలోం
జేరుఁడు రాజపుత్త్రికలును • శోకము హెచ్చుడు వెక్కులాడఁగా
నారయనట్టి ఘోరకలు • సాత్ముఁడ మందుఁడ మందగామినీ!

ఉ॥ నీదరివిల్చి నాఁడు విడి • నీదువిచారఘనాళిచేత సం
ఛాదితమై కనుంగొనెడు • సజ్జనదృష్టుల కెక్కుడైన యా
హ్లాదమొసంగు కాంతిగము • లన్బెడఁ బాసిన మోమునోము శా
తోదరి! చూచువాఁడనెటు • లో యికనెట్టులు పల్కరింతునో॥

జగ — ప్రాణేశా! యిట్లనఁ జెల్లునా! పెక్కులిక్కట్లనొందినను మగుడ మిమ్ముఁ జూడఁ గల్గు భాగ్యమబ్బెనంతియే చాలును పలుపలుకులేల? మంత్రివరా! మా గుణవతీదేవి నిటురావర్తమానమంపుము.

మంత్రి — సేవకా! ఇట జరిగినవిచిత్రమెల్ల నెఱిఁగించి మన రాణీమణిని సభకుఁ దోడ్తెమ్ము. (సేవకుఁడు "చిత్తము" అని చనును.)

జగ — ప్రాణప్రియా! నామనవి నొక్కటి నంగీకరింపుము. పురుషాకారంబున నేసి యూరి యుద్యానవనంబు జొర నీపట్టణరాజేంద్రు పుత్త్రికలలామ నన్ను "నన్ను బరిణయమాడుము" ని నిర్బంధించె. నేనట్టులె నీమనోరథము నాఱునెలల కీడేర్తునని మాఱువల్కి రాజ్యపరిపాలనాధురీణనైతి. కావున నాసత్యము గాపాడ నారమణిని మీరు చేరఁ దీయవలయును.

జయ — కోమలాంగీ! నీమాట జవదాఁట కాని యా మెమ్మో

జగ—నాథా! యీతరుణి మనంబెఱుఁగకుండ వర్తింతువ

గుణ—(వింత పడుచుఁ బ్రవేశించి)

ఉ॥ మానసములారునిండె ననుమన్నన నేలెడినంచు నెంచు పే
రాసఁ శింపఁ జేసి జనులక్కజమొంది విలాసు చందఁగా
భాసురగాత్రియయ్యెనఁట పల్కులు నమ్మఁగవచ్చునే యెటుల్
భాసురగాత్రియయ్యెడిని బట్టిన మేలెను రాజమౌళి హా!

(అని జయంతుని విలోకించి) అయ్యో! నూతనసుందరాకారుఁ డొకఁడో యుండెనే (అని సిగ్గుచేఁ జాటునకేఁగుచున్నది.)

జగ—(గుణవతికడకేగి) చెల్లెలా! నానమాని నేనుపుడ సీవీనులఁ బోనిమ్ము. నాసంగతి యంతయు సేవకమూలమున నీవరకె వినియుందువు. నీ నా మనస్తాపములఁ జల్లార్ప సమర్థుఁడగు ప్రియుఁడును బ్రాణసఖుఁడును నితఁడే. నాయఁడనుండ నాత్మఁ ద తువేని వీనిఁ బరిణయమాడుము మనమిరువుర మక్కసెల్లెండ్రః మెలఁగుచు వీనికుపచారము లొనర్చుచుందము.

గుణ—(తలవంచి బొటనవ్రేలు నేల వ్రాయును.)

జగ—సోదరీ! ప్రత్యుత్తరమిమ్ము నీకనుకూలమా కాదా?

గుణ—(మెల్లన) నేను నీకు స్వాధీననైతి నీయిచ్చవచ్చినట్లొనర్పుము.

జగ—అట్లయిన నాసత్యవచోభంగము కాకుండ నీకోరిక నెరవేర్తు నిటురమ్ము. (చేఁ బట్టికొనివచ్చి జయంతుని హస్తన నాపె హస్తమిడి) ప్రాణేశా! నన్నువోలె నాయనుఁగు సోదరిం బాలింపఁబడుగాతమని నాప్రార్థన.

మంత్రి—మహాత్మ పురుషోత్తమా! మీవలన నేఁడు మాగా

రమయు రాజపుత్రిలలామయు సనాథలైరి. మాకెంత సంతసము!

జగ—మనోహరా! భవదీయపట్టమహిషికి ద్రోహచింతన
మొనర్పఁ గూర్పనెంచిన ముష్కరులు మీకు శిక్షాపాత్రులు.

జయం—దేవీ! కామపీడితులై నీయెడ హానిచేయ నెంచినను
గొండొకవిధమున నీకన్యాజీవుని బాధనుండి తప్పించిన యీదోరుం
డను బదులెఱుఁగకుండఁ బురుషాకారమునఁ బాటువడ వస్త్రసహాయ
భూతులైన యీ రాక్షసులును నీకు మేలె యొనర్చిరి. వీరలకు మ
నోవేదనలోనఁ గూర్చి గృధ్రకాకోలములు జ్ఞోరని కీకారణ్యభూములఁ
దిరుగాడించిన శాస్తియే చాలు. ఇఁక నీ వస్త్రమునేమి చేయవలయు
నో నాకుఁ బోఁపమిఁ గష్టసమితిఁ బొకూర్చిన నీకే విడఁబడయ్యె.

ధః—హా! యీశ్వరా! “వినాశకాలే విపరీతబుద్ధిః” యనునట్లు

మ॥ ధనధాన్యంబులు సేవకావళియు సౌధంబుల్ నశించెంగదా
జనులన్ బంధువులన్ సతీసుతుల లజ్జన్ వీడఁబయ్యెంగదా
ఘనులౌ సజ్జనులీసడింప సభలోఁ గాన్పింపనయ్యెంగదా
చెనటిన్మూర్ఖుఁడ నాదియొక్క బ్రిదుకే ఛీ! చచ్చుటే మేలగున్।

కటకటా! ఇఁ తింతనరాని వంతలమునుంగఁజేసి, కీర్తిసమయించి, జనా
పవాదంబునకు లోఁబరచి, రౌరవాదినరకకూపంబులం బడఁద్రోక్షి
క్షుద్రజన్మాం బొడఁగూర్చు పరసతీసంగమంబునకన్న నెందైన నుతి
ప్రాణంబులు వోనాడు టుచితము పరసుఖము.

జగ—ప్రియవల్లభా! ధనధాన్యాదులు గోల్పుచ్చి పరభాగ్యో
పజీవిగాఁ జేసిన దండనమే వీనికిఁ జాలునని నాతలంపు. మఱియ
వానిచెంత నున్నవారినెల్లరం బోవిడిచి వీని నొక్కని దండించుటేల
భగవత్ప్రీతముగ వీనిని విడిచి పెట్టుదము. మీయూహయేమి?

జయ—తే॥ గీ॥ దుస్సహంపుకష్టంబులం • దోసిపుచ్చి
యున్నఖిలులు చేఁజిక్కిన • నుగ్రదండ
న మొనరింపకే విడుతురు • నగవుతోడ
మదవతుల హృదయములెంత • మృదువులౌర!
నెచ్చెలీ! నీయిష్టమెట్లో యట్లె యొనరింపుము.

జగ—ఓవైశ్యచోరరాసూనులారా! యింకనైన బుద్ధి గలి యుండుండు. సేవకా! యక్కడను ౨ యుంగిల నీరాచబిడ్డకిచ్చి యం పుము.

సేవ—అయ్యా! అట్లనే. (దొంగ, రాసూనులు, సేవకుఁడు నిష్క్రమింతురు.)

ధన—(పోవుచు)

మ॥ ధనముంగోరక మానముందొలఁగకే • ధాత్రిం బ్రవర్తిలు చ
క్కనినాతిన్ జెనకన్ దలంచియిటులి • క్కట్లన్ గనున్ జెందతి.
ఓవేశ్యాప్రియులారా! విటపురుషులారా!
ధనకాంక్షన్ దమమానముం దొలఁగి కై • వండిచ్చెముం గోతులం
బనిగాఁ గూడెదు మీ యవస్థలనికన్ • బాటింప శక్యంబొకో॥
అయ్యా! నేనింతియు జెప్పుటయే కాని,

ఉ॥ నాయమృతంపువాక్యములు • నాటునెలంజలయిండ్ల నెంతయున్
బోయుడు మష్ప్రివర్తనల • రోగములన్ బడిపోక ధర్మమున్
బాయక ధర్మపత్నులను • బాముల ముంపక యుండుఁడన్న హా!
హేయము మిక్కుటక్కులకు • నిందునె నేఁడుగ్రహించియుండిసన్

హిందూస్థానీ ముఖారిరాగము—ఏకతాళము.

ఇఁకఁజాలుఁ జాలుఁ జాలుఁ జాలుఁ దెలిసెను జాలు

పరనారిం గోరువాడు పడెడిపాట్లిక ||జాలు||

సతతము దురితముల మతి గలిగి తమిని

సతి పతులతి వెతలను మునుగంగ బనిచి ||చాలు||

(అని పాడుచు నిష్క్రమించును.)

సేవ—(ప్రవేశించి) భూపాలచంద్రమా! పాంచాలదేశపు వారులంట యిరువురు లోనికి రాం దమ సెలవు నపేక్షించి యున్నారు.

జయం—ఏమి! పాంచాలమునుండియా? సేవకా? వారినతి త్వరితముగ లోనికిం దోడ్కొని రమ్ము. (సేవకుండు పోవును.)

జగ—ప్రాణనాయకా! మన పాంచాలమునుండియా అహా! ఇంటికో నాదక్షిణనేత్రము చలించుచుండె.

[ప్రవేశము—సుబ్బావధాని, వెంకావధాని.]

జయం-భూమీసురలారా! వందనములు మీ యెల్లరకు క్షేమంబే.

బ్రాహ్మణులు—ఆం! మేమి యేమి మాభాగ్యము! మా జగంతజగన్మోహినులే! దీర్ఘాయురస్తు. (అని దేహము గగుర్పొడువ) అహా! సతీపతులారా! యెన్నాళ్ళకీ పాపినేత్రంబుల మిమ్ము జూడం గంటిమి!

జగ—ద్విజన్ములారా! నమస్కారములు నాజనకులకు క్షేమంబే?

సుబ్బా—దీర్ఘసుమంగలీభవ! తల్లీ! జగన్మోహినీ! (అని దుఃఖమున)

ఉ|| ఏమి వచింతుమమ్మ! పలుకేదియుం జెప్పంగ నోరురాదు హా!

జగ—(మెలుంగురాల్పడ) అయ్యయ్యో! మీ రేల తల్లడిల్లెదరు!

ఓ మహాశయులారా! మనమోర్పు వహింపక యుండెం దెల్పరే

సుబ్బా—ఛీ! యీపాడునోటతో నేనేమని వచింతును.

(అని యూరకుండును.)

జయం—ఊఱకుంటి రేల! ఓ బ్రాహ్మణోత్తములారా! మామకస్వాంతరంగునకు మంగళమే వచియింపుఁడయ్య!

వెం—(తనలో) ఎట్టెటో యీవార్త వీరి చెవినిడవలె. (ప్రకాశముగా) ఓ జయంత మహారాజా! ఓజగన్మోహినీ! యేమి తెల్పుమందురు.

యీ

భూమిని, నిన్నుఁ, బుత్రికను, భూజనుల్ మము—వీడె—

జగ— హా! పితా! (అని నేలఁగూలి మూర్ఛవోవును)

గుణ—అక్కా! శాంతిల్లుము శాంతిల్లుము.

(అని చేతులఁ బొదవును.)

జయం—(నిర్ఘాతపడి) శ్రీహరీ! మామగారు స్వర్గస్థులైరా! హా! శ్వశురా!

వెం—ధారుణీవరా! మామగారొక్కరేకారు మిము పుట్టిన దాది ప్రేమంబునఁ బెంచిన సుబుద్ధియునాతనితోడఁ జనె.

జయం—అయ్యో! మంత్రిసత్తముండునరిగెనా! హా! గుణాకరులారా!

ఉ॥ కోపము చూపఁబోరు గుణకోవిదులార్యులు మెచ్చనెప్పుడున్
బాపముచెంతఁబోరు కరువంబెదనుంచరు కార్యహాని, చూ
పోపమి,మాయ,మర్మము, కుయుక్తులెఱుంగరు మిమ్ముఁవీడి మే
మేపగిదిన్ జరించి భరియింతుము దుఃఖదవానలంబు హా!

వెం—సారసశోవిశాలాక్షా! యూఱడిల్లుఁ డూరడిల్లుఁడు.

జగ—(మూర్ఛ తేరి)

చ॥ నను విడనాడవెన్నఁడును నాయన నేఁడెటులేగియుంటివో

తనయ యటంచుఁ బిల్చెదవు♦తండ్రి ! యిఁకెట్టులు పిల్వఁగుంటివో
యనయము సౌఖ్యపెట్టితివి♦యయ్య! యదెట్టులు దుఃఖపెట్టెదో
యనుఁగుకొమార్తెనిట్ల జన♦కా! దివిసౌఖ్యములందుచుంగటా!

సీ॥ అమ్మ! రమ్మంచు న♦య్యాదరమ్మునఁ జీరి
పంచభక్ష్యములిడు♦వారలెవరు?
కూఁతురా! యంచు నన్♦గోమరారఁగా బిల్చి
కోరుకోర్కులఁ దీర్చు♦వారలెవరు?
కన్నతల్లీ! యంచు♦నన్ను డగ్గరఁ జేర్చి
పరఁగనీతులు చెప్పు♦వారలెవరు?
చిన్నిబిడ్డా! యంచు♦శిరము మూర్కొని పాట
పాడుమని యడుగు♦వారలెవరు?

తే॥ గీ॥ కష్టములు వేయి పడుచు నన్♦గనులఁ గాంచి
వానినెల్లను మఱచి నా♦ప్రావు సుఖము
భాగ్యము సమస్తమీవె యన్♦వారలెవరు?
తండ్రి! నీవునన్ వీడిన♦ధరణి నింక॥

సీ॥ నను గటా! తొలిబిడ్డ♦చనిపోవనించుక
యెంచక ప్రేమించి♦పెంచెనెవరు
సౌఖ్యంబుతోడఁగూర్చు♦సతి చావనించుక
యెంచక ప్రేమించి♦పెంచెనెవరు
సవతితల్లి యదేమి♦సల్పునో నన్నని
మాఱుపెండిలి యాడ♦మానెనెవరు
తల్లికొఱత రవం♦తయు నాకు లేకుండ
మించుప్రేమంబునఁ♦బెంచెనెవరు

తే॥ గీ॥ చింతయావంత నాచెంతఁ జేరకుండఁ
గాంచి యతులితప్రేమ నఱ్ఱఁబెంచె నెవ్వ
రట్టి నాకూర్మితండ్రి గుణాకరుఁడు మ
రల కనులఁ జూడనెందైనఁ గలుగు వాఁడె॥

గుణ—అక్కా! జననీజనకులకై మన మిరువుర మొక్క నోమె నోఁచితిమి. విచారించినఁ గార్యమేమి! సర్వము నీవె యంచు నింకనీ సారసాక్షుచారుపాదారవిందములకు సపర్యలొనర్చుచుందము.

సుబ్బా—ఔనమ్మా జగన్మోహినీ! హరిపురమునకరిగిన జనకునకై నీవహోరాత్రములడలి బడలిన రవంతయుఁ గార్యములేదు.

వెం—భూపతిలకా! మీరావంతనంతయు నంతెమొందించి మూఁడుమాసములనుండియు ననాథమై యున్న మీపాంచాలమును, మీమామగారిఁ బాఱఁద్రోలి యక్రమముగా నాక్రమించి తమ్ముఁ గష్టమ్ముల ముంపనోర్వక జనులెల్లరా జనవిభుని జముని నిలయనమున కనిపి మారాజును మాకనుగ్రహముననిడరే యనుచు నడుగుచు వచ్చిన సింధుప్రజలఁ గరుణించి సింధుదేశమును, మిమ్మె పట్టమ్ముఁ గట్టుకొమ్మని ప్రార్థించెను నీ నేపాళప్రజలవాక్యానుసారముగ నీ నేపాళమ్మును బ్రజానురంజనముగ నేల మీకనకసింహాసనారూఢులౌటకు మిమ్ము వేగిరింపవలసివచ్చె. లెండు. "శుభస్యశీఘ్రమ్మ"ని వేగిరము కదలి రండు.

మంత్రి—మండలేశ్వరా! ఈమహనీయులతలంపట్లు పట్టాభిషిక్తులరు గండు. మాకనులపండువిండు. మీదుఃఖమున మఱవుండు

సీ॥ చంద్రమతీహరిశ్చంద్రులు సిలుగులు

షష్ఠాంకము.

భూపుత్రి రాముఁడు ♦ మునుగరే వనల్లను
గైక పంపగ ఘోర ♦ కాననముల
నలదమయంతులు ♦ నలుగులు పడలేదె
కలివన్నుగడల చేఁ ♦ గాననముల
ధర్మరాజాదులు ♦ ద్రౌపది భర్తరా
ష్ట్రిలు పంపఁబడలేదె ♦ శోక మడవి
తే॥ గీ॥ మఱియుఁ బగఁగొని చిత్రాంగి ♦ సురుచి పంప
నంగదలఁ బాలుపడరె సా ♦ రంగధరుఁడు
ధ్రువుఁడు కానల నీవెకా ♦ దు నరనాథ!
మున్ను నిను బోలియున్న వా ♦ రున్నవారు॥

జగన్మోహినీ! అర్థిజనకల్పవల్లీ! నీవును విచారింపఁ బనిలేఁ

సీ॥ చందనగంధిరో! ♦ చందనమరుగఁ దీ
యక తావి నల్గడ ♦ లలము కొనునె
నారీశిరోరత్నమా! ♦ రత్నముల్ సానఁ
బట్టక యున్నచోఁ ♦ బ్రజ్వరిలునె
కనకగాత్రి! గభీర ♦ ఖనుల దిగకయె పూ
జితపుసువర్ణము ♦ జిక్కునొక్కొ
లావణ్యవతి! దుఃఖ ♦ లవణోదధి ♦ మునుంగ
కేకీర్తిముక్తలు ♦ జేకురునె య
తే॥ గీ॥ నుచుఁ దలంచియే ధాత నీ ♦ నుదుట వ్రాసె
సిలుగులను బహుమని నిను ♦ కలువకంటి!
యంతియే కాని యీ కాని ♦ వంతలిట్టి
తులువతనమునఁ గాదని ♦ దలఁతు మదిని॥

మఱియు నో యువతీరత్నములారా!

మ॥ మునుముల్లోకములందు ధర్మము ముదంబొప్పన్నిల్పి పాలించి శ్రీ
రిన జేయుండయినట్టి విష్ణువును వర్ధిష్ణున్ దగన్మోహనాం
వున రాజిల్లెడు వీనిఁ జేరి సతమా భూశ్రీమహాదేవి కీ
ర్తిని నీ భూపతిపాదపద్మములు భక్తిన్ ముక్తికై కొల్వరే॥

మానవాధీశా! మానవతీమణులారా! ఇంక మీకుఁ గావలసిన దే

జయం—విశారదా!

సీ॥ భూపాలవరులింక భూమిని వసటను
బడి చింతిలక యుండు వారుగాత!

గుణ— కలకాలమెల్లరుఁ దలిదండ్రులను గల్గి
వంతలేకయె యుండు వారుగాత!

జగ— తెరవలుత్కర్ష పాతివ్రత్యమును గల్గి
భూరిసౌఖ్యములొందు వారుగాత!

జయం— క్ష్మాపాలురెల్ల రాష్ట్రములను గల్గి సొం
పారఁగాఁ బ్రజనేలు వారుగాత!

గుణ— తే॥ గీ॥ ఈతిబాధలకెడమయి యుండు నింపు
పైరుపంటలతో ధర వరలు గాత!

జగ— సత్యశౌచాది సద్గుణ సమితితోడఁ
బ్రజలు వసుధఁ బ్రవర్ధిల్లు వారుగాత!

అందఱు, బ్రాహ్మణులు—తథాస్తు. (అని దీవింతురు.)

శ్రీ కృష్ణా ప్రెస్, రాజమండ్రి.